Published from Eluru PRGI NO:APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు అందుబాటులో ఉండాలి

ఏలూరు ELURU | సంపుటి:01 | సంచిక:244 | శుక్రవారం | సెప్టెంబరు 19, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vol.No.01 | Issue No.244 | Friday | 19,September 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



## నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక టూర్ ప్యాకేజీ


**ఏపీటీడీసీభక్తుల సౌకర్యార్థం శీఘ్ర దర్శన టిక్కెట్లు, మినీ వాహనాల కోసం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాం నారాయణరెడ్డి కి ఏపీటీడీసీ చైర్మన్ డా. నూకసాని బాలాజీ విజ్ఞప్తి**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ విజయవాడలో జరగబోయే శ్రీ కనకదుర్గమ్మ దసరా నవరాత్రుల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా ఏపీటీడీసీ చైర్మన్ డా. నూకసాని బాలాజీ గురువారం సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసి ప్రత్యేక టూర్ ప్యాకేజీ గురించి వివరించారు.

☞2వ పేజీలో

# వన్ నేషన్.. వన్ విజన్ ఇదే నినాదం



**❖ జీఎస్టీ-2.0 సంస్కరణల ఫలాలు ప్రతి ఒక్కరికీ దక్కేలా చేస్తాం ❖ విస్తృత ప్రచారానికి కెబినెట్ సబ్ కమిటీ వేస్తాం ❖ జీఎస్టీ సంస్కరణలతో ఏపీ చేపడుతున్న పథకాలకు లబ్ధి ❖ కొన్ని రాజకీయ పార్టీలకు ఈ సంస్కరణలు అర్థం కావు... సహకరించవు ❖ తొలి రోజు సభలో జీఎస్టీ సంస్కరణలపై ముఖ్యమంత్రి ప్రసంగం ❖ జీఎస్టీ-2.0 సంస్కరణలను స్వాగతిస్తూ తీర్మానించిన తొలి రాష్ట్రంగా ఏపీ ❖ సంస్కరణలతో దేశాభివృద్ధికి కృషి చేస్తున్నారంటూ ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలకు శాసన సభ అభినందనలు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రపంచంలో దేశం నెంబర్-1 కావాలి... దేశంలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉండాలి.. దీనికి తాజాగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ-2.0 సంస్కరణలు ఊతమిస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గురువారం అసెంబ్లీ సమావేశాల తొలి రోజు సభలో జీఎస్టీ సంస్కరణలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఏయే వస్తువులకు ఎంత మేర ధరలు తగ్గుతాయనే అంశాన్ని ముఖ్యమంత్రి సభలో వివరించారు. జీఎస్టీ-2.0 సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ మేరకు జీఎస్టీ సంస్కరణలను స్వాగతిస్తూ, ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను అభినందిస్తూ ఏపీ శాసన సభలో ముఖ్యమంత్రి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. దేశంలోనే తొలిసారి జీఎస్టీ-2.0 సంస్కరణలను స్వాగతిస్తూ తీర్మానం చేసిన రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ"గతంలో సీఎస్టీ, వ్యాట్ లాంటి సంక్లిష్టమైన పన్నుల వ్యవస్థ ఉండేది. 17 రకాల పన్నులు, 13 రకాల సెస్సులు, సర్చార్జిలు ఉండేవి. డబ్బు కావాలంటే సర్ ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వాలు విధించేవి. ఒక ఉత్పత్తికి అనుబంధ ఉత్పత్తులు వచ్చినా పన్నులు వేసే పరిస్థితి ఉండేది. అలాంటి వాటికి చెక్ పెడుతూ జీఎస్టీని 2017లో ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చింది. వాజ్ పేయి హయాంలోనే జీఎస్టీ తీసుకురావాలని ప్రయత్నించినా కుదరలేదు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు పట్టించుకోలేదు. కానీ మోదీ తొలిసారి ప్రధాని కాగానే జీఎస్టీ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇప్పుడు 140 కోట్ల మంది ప్రజలకు ప్రయోజనం కలిగేలా జీఎస్టీ విధానాన్ని మరింత సరళతరం చేస్తూ రెండు స్లాబులతోనే కేంద్ర ప్రభుత్వం సంస్కరణలు తీసుకువచ్చింది. ప్రభుత్వానికి ఆదాయం వస్తే అభివృద్ధి సంక్షేమం జరుగుతుంది. రెండో తరం జీఎస్టీ అమలు దేశ ఆర్థికాభివృద్ధికి ఇది కీలక మలుపు కాబోతోంది.

☞2వ పేజీలో



## రాష్ట్రానికి 13,050 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిన కేంద్రం

**- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రానికి 13,050 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయిస్తూ గురువారం కేంద్రం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నెల 20వ తేదీకి గంగవరం పోర్ట్ కు యూరియా రాష్ట్రానికి చేరుతుందని అన్నారు. ఈ కేటాయింపుతో రైతులకు మరింత వెసులుబాటు లభిస్తుందని , రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, రాష్ట్రంలో ఇప్పటికే సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు.

☞2వ పేజీలో

## ఆర్థిక, భాషాపరమైన ఇబ్బందులతో కోర్టులకు దూరమౌతున్న పేదలు



న్యూఢిల్లీ : ఆర్థిక, భాషాపరమైన ఇబ్బందులు పేదలు కోర్టులు, చట్టాలపై అవగాహన పొందేందుకు అడ్డంకులుగా ఉన్నాయని భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బి.ఆర్.గవారు పేర్కొన్నారు. బుధవారం న్యూఢిల్లీలో జరిగిన లీగల్ అండ్ జస్టిస్ ఎడ్యుకేషన్ @ 2047 ఎడ్యుకేషన్: యాన్ అజెండా ఫర్ 100 ఇయర్స్ ఆఫ్ ఇండిపెండెన్స్ 'పై మొదటి ప్రొఫెసర్ ఎస్.ఆర్. మాధవ మీనన్ స్మారక ఉపన్యాసంలో సిజెఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ ప్రసంగించారు. అణగారిన మరియు బలహీన వర్గాల ప్రజలకు కోర్టులు, చట్టాలపై అవగాహన పొందడంలో భౌగోళిక, ఆర్థిక మరియు భాషాపరమైన ఇబ్బందులు భయంకరమైన అడ్డంకులుగా మారాయని అన్నారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో, సమీప కోర్టు లేదా లీగల్ డిపార్ట్మెంట్ వారికి భౌతికంగా అందుబాటులో లేవని, గ్రామీణ మరియు మారుమూల ప్రాంతాల్లో నివసించే వారికి న్యాయం పొందడంలో అంతరాలు ఎదురవుతున్నాయని అన్నారు.భాషాపరమైన బహిష్కరణ కూడా పరాయీకరణను శాశ్వతం చేసింది. చట్టాలపై అవగాహన మరియు ప్రకియలు ప్రజలల్లోని చాలా వర్గాలకు తెలియని భాషల్లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. చట్టం నిజంగా సాధికారతకు ఒక సాధనంగా ఉండాలంటే, ఈ అడ్డంకులను తొలగించడం చాలా అవసరం అని బి.ఆర్.గవాయ్ పేర్కొన్నారు. ప్రాతీయ భాషల్లో బోధనను ప్రోత్సహించడానికి, న్యాయ సహాయానిన బలోపేతం చేయడానికి మరియు మొదటితరం అభ్యాసకులకు మార్గాలను సృష్టించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి న్యాయ విద్యను పున:రూపకల్పన చేసి విస్తరించాల్సి వుందని ఆయన పునరుద్ఘాటించారు.

## చంద్రబాబు ప్రభుత్వం అన్నింటా విఫలం

**❖ విద్య, వైద్యం, వ్యవసాయం సహా అన్ని రంగాల్లో తిరోగమనం ❖ ప్రజలకు కనీసంగా చేయాల్సినవి చేయడం లేదు ❖ ప్రభుత్వం అన్నది ఉందా? లేదా? అన్న సందేహం ప్రజలకు కలుగుతోంది ❖ లా అండ్ ఆర్డర్ పరిస్థితి మరింత దారుణం ❖ ప్రభుత్వాన్ని నిలదీయడానికి సరిపడా అస్త్రాలు ❖ కానీ ప్రజల గొంతు వినాలన్న ఆలోచన అధికార పక్షానికి లేదు ❖ వైయస్ఆర్సీపీని ప్రధాన ప్రతిక్షంగా గుర్తించడానికి ముందుకు రావడం లేదు ❖ ఒక ఎమ్మెల్యేకు ఇచ్చే సమయం ఇస్తామం టున్నారు ❖ అలాంటి పరిస్థితుల్లో ప్రజల తరఫున బలంగా గొంతు వినిపించలేం ❖ ప్రజా సమస్యలపై లోతుగా మాట్లాడేందుకు అవకాశం ఉండదు ❖ అందుకే మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నాం. నిలదీస్తున్నాం ❖ వైయస్ జగన్**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-



వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాల య ంలో పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల తో మాజీ ముఖ్య మంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయ స్ జగన్మోహన్రెడ్డి భేటీ అయ్యారు. శాసన సభ, మండలి సమావేశాల సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో తొలిసారి ప్రభుత్వంపై ఇంత తక్కువ వ్యవధిలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో దారుణంగా విఫలమైందని తెలిపారు. అసలు రాష్ట్రంలోప్రభుత్వం ఉందా? అన్న సందేహం ప్రజలకు కలుగుతోందన్నారు. శాసనసభలో తాము మాట్లాడేలా తగిన సమయం కేటాయిం చడం ఇష్టం లేకనే, వైయస్ఆర్సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదని వైయస్ జగన్ స్పష్టం చేశారు. మొత్తం సభ్యులతో కలిపి, కేవలం ఒక ఎమ్మెల్యేకు మాత్రమే ఇచ్చే అతి తక్కువ సమయంలో ప్రజా సమస్యలు ఎలా ప్రస్తావిస్తామని ఆయన ప్రశ్నించారు. అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్న ఆయన, ప్రభుత్వాన్ని ప్రశ్నిం చేం దుకు, నిలదీసేం దుకు అవసరమైన పూర్తి మెటీరియల్ సిద్ధంగా ఉందని, కానీ మాట్లాడేం దుకు తగిన సమయం ఇవ్వడం లేదు కాబట్టే.. సభకు హాజరు కావడం లేదని తేల్చి చెప్పారు.

పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో వైయస్ జగన్ ఇంకా ఏం మాట్లాడారంటే..:

విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు నిర్వీర్యం:

రాష్ట్రంలో కీలకమైన విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తం ఏడు త్రైమాసికాలు పెండింగ్. ప్రతి క్వార్టర్కు రూ.700 కోట్లు. గత ఏడాది ఎన్నికల ముందు.. 2024 జనవరి–మార్చి మొదలు ఈ ఏడాది సెప్టెంబరు వరకు చూస్తే.. మొత్తం ఏడు క్వార్టర్లు.. అంటే దాదాపు రూ.4900 కోట్లు బకాయి. అయితే ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.900 కోట్లు మాత్రమే. అంటే ఇంకా దాదాపు లా రూ.4 వేల కోట్లు బకాయి. వసతి దీవెన గత ఏడాది రెండు దఫాలు. ఈ ఏడాది మరో దఫా పెండింగ్. అలా మొత్తం రూ.4200 కోట్లు బకాయి. వసతి దీవెన కింద మరో రూ.2,200 కోట్లు బకాయి పడ్డారు. అలా ఈ రెండు పథకాలకే రూ.6,200 కోట్లు బకాయి పడ్డారు. కాలేజీలు కూడా చేతులెత్తేసే పరిస్థితులు వచ్చాయి. స్కూళ్లలో నాడు–నేడు పనులన్నీ గాలికి ఎగిరిపోయాయి. గోరుముద్ద నాశనం అయ్యింది.

☞2వ పేజీలో

# ఆరోగ్యశ్రీకి అనారోగ్యం

**❖ పాత అప్పులు తీర్చడానికి కూడాచాలని ఆరోగ్యశ్రీ బడ్జెట్ ❖ పేషెంట్లకు కష్టం ❖ హాస్పిటల్స్ కు చెడ్డపేరు ప్రభుత్వాలకు తమాషా**

**ముత్యాల పవన్ కుమార్, ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి**

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్న ఆరోగ్యశ్రీ పథకానికి జబ్బు చేసింది. ప్రాణాలు కాపాడాల్సిన ఈ సంజీవని, ఇప్పుడు ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నీరసించిపోయింది. తెలుగు రాష్ట్రాల్లో ఏటా ఇదే కథ. నెట్వర్క్ ఆసుపత్రులు సమ్మెకు దిగుతున్నాయి. ప్రభుత్వాలు బకాయిలు చెల్లించడం లేదు. ఈ రెండు వ్యవస్థల నడుమ నిరుపేద రోగి నలిగిపోతున్నాడు. అత్యవసర వైద్యం కోసం ఒక ఆసుపత్రి నుంచి మరో ఆసుపత్రికి తిరుగుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటున్నాడు.

వేల కోట్ల బకాయిలు

సమస్య మూలం ఒక్కటే, డబ్బు. ప్రభుత్వాలు ఆసుపత్రులకు సకాలంలో బిల్లులు చెల్లించడం లేదు. తెలంగాణలో ఈ బకాయిలు సుమారు ₹1,400 కోట్లకు చేరాయి. ఆంధ్రప్రదేశ్లో పరిస్థితి మరింత తీవ్రం. అక్కడ బకాయిలు ఏకంగా ₹3,000 కోట్లు దాటాయని ఆసుపత్రుల సంఘాలు చెబుతున్నాయి. ఇంత భారీ మొత్తంలో బిల్లులు ఆగిపోతే ఆసుపత్రులు నడవడం కష్టం. వైద్యులకు జీతాలు, మందుల సరఫరాదారులకు చెల్లింపులు అన్నీ ఆగిపోతాయి. అందుకే, తమ మనుగడ కోసం ఆసుపత్రులు సమ్మెబాట పడుతున్నాయి. సేవలు ఆపేస్తామని హెచ్చరిస్తే తప్ప ప్రభుత్వాల్లో చలనం రావడం లేదు.

సంక్షేమం లబ్ధిదారులకు వెంటనే, ఆసుపత్రులకెందుకు ఆలస్యం?

ఇక్కడే ఒక కీలక ప్రశ్న తలెత్తుతుంది. నేరుగా లబ్దిదారుల అకౌంట్లలోకి జమయ్యే పథకాలకు ప్రభుత్వాలు ఒక్క బటన్ నొక్కితే వేల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నాయి. అక్కడ జాప్యం ఉండదు. మరి ఆరోగ్యశ్రీ విషయంలోనే ఈ నిర్లక్ష్యం ఎందుకు? కారణం, రెండు వ్యవస్థల మధ్య ఉన్న తేడా. సంక్షేమం లోని లబ్ధిదారులకు నేరుగా డబ్బు పంపడం రాజకీయంగా తక్షణ ప్రయోజనం చేకూరుస్తుంది. ఓటు బ్యాంకుపై దాని ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది.కానీ, ఆరోగ్యశ్రీ చెల్లింపుల ప్రక్రియ సంక్లిష్టమైనది.

☞2వ పేజీలో






## ప్రతి పర్వదినం మతసామరస్యానికి ప్రతీక

**- ఐక్యతా భావంతో దసరా ఉత్సవాలను విజయవంతం చేద్దాం- శాంతి, సౌభ్రాతృత్వంతో జిల్లాను ఆదర్శవంతంగా నిలబెడదాం- శాంతి కమిటీ (పీస్ కమిటీ) సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు**

ప్రజాభూమి ప్రతినిధి,ఎన్టీఆర్ జిల్లా

పర్వదినాలు మతసామరస్యానికి ప్రతీకలని.. ఐక్యత, సోదరభావంతో దసరా ఉత్సవాలను విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన శాంతి కమిటీ (పీస్ కమిటీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా శాంతి, సౌభ్రాతృత్వంతో ప్రతి పండగనూ జరుపుకుంటున్నామని.. ఇదే స్ఫూర్తితో దసరా ఉత్సవాల విజయవంతానికి చేయీచేయీ కలుపుదామని, జిల్లాను ఆదర్శవంతంగా నిలబెడదామని పేర్కొన్నారు. సోదరభావం, ఐక్యత సుస్థిర ప్రగతికి సోపానాలని.. ఈసారి దసరా ఉత్సవాలకు 15 లక్షల మందికి పైగా భక్తులు వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చేందుకు అవకాశముందని.. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ భక్తులకు విజయవాడ పర్యటన మధురానుభూతులను మిగిల్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతి కమిటీ స్ఫూర్తికి అనుగుణంగా ముందడుగు వేద్దామన్నారు.

☞2వ పేజీలో

# ప్రజాభూమి

శుక్రవారం ,సెప్టెంబరు 19, 2025




# సంపాదకీయం

## ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిన వేళ భారత్ కు ఎంత మేలు?



అక్కడెక్కడో అమెరికా. అల్లంత దూరాన ఉన్న ఒక దేశంలో.. మన భారతదేశంలోని రిజర్వు బ్యాంకు మాదిరి.. అమెరికాలోని ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లను 25 బేసిక్ పాయింట్ల మేర వడ్డీ కోత విధిస్తూ తన తాజా నిర్ణయాన్ని ప్రకటిం చింది. ఈ నిర్ణయంతో యూఎస్ లో ప్రస్తుతం వడ్డీరేట్లు 4 నుంచి 4.25 శాతానికి చేరుకున్నాయి. వడ్డీ రేట్ల కోత విషయంలో ఇదే తొలిసారి ఈ ఏడాది ఆరంభమైన తర్వాత. 2024 డిసెంబరు తర్వాత దాదాపు పది నెలలకు వడ్డీ రేట్ల కోత నిర్ణయాన్ని ఫెడ్ రిజర్వు ప్రకటిం చింది. అంతేకాదు.. రానున్న నాలుగు నెలల వ్యవధిలో మరో రెండుసార్లు పావు శాతం చొప్పున వడ్డీరేట్ల కోత ఉండే వీలుందన్న సంకేతాలు వచ్చాయి. మరి.. ఈ నిర్ణయంతో భారత ఆర్థిక వ్యవస్థకు కలిగే మేలంతా? మనకు లాభం జరుగుతందా? అంటే ఇక్కడో పాతకాలం నాటి సామెతను చెప్పాలి. చైనాలోని కమ్యునిస్టులకు జలుబు చేస్తే.. ఇండియాలో ఉన్న కామ్రేడ్స్ కు తుమ్ములు వచ్చేవని. సరిగ్గా ఇప్పుడు అలాంటి పరిస్థితే అమెరికా కారణంగా భారత్ కు. అదేమంటే.. అలానే ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలన్నీ కూడా ఒక దానితో ఒకటి అనుసంధానమై ఉండటం తెలిసిందే. అందునా అగ్రరాజ్య మైన అమెరికా తీసుకునే ఆర్థిక పరమైన నిర్ణయాలు ప్రపంచ దేశాల్ని.. అదే విధంగా అమెరికా మీద చాలా ఎక్కువగా ఆధారపడే భారత్ మీదా ప్రభావం పక్కాగా ఉంటుంది. మరి.. ఫెడ్ వడ్డీ రేట్ల కోత భారత్ కు ఏ మాత్రం సానుకూలంగా ఉంటుందన్న విషయంలోకి వెళితే.. ఆసక్తికర అంశాలు కనిపిస్తాయి. ఫెడ్ వడ్డీ రేట్లలో కోత పెట్టటంతో.. మన దేశానికి వచ్చే విదేశీ పెట్టుబడుల జోరు పెరుగుతుంది. దీంతో స్టాక్ మార్కెట్ ఉత్సాహంతో ఉరకలెత్తే వీలుంది. అంతేకాదు.. డాలర్ బలహీనపడి రూపాయి మీద ఒత్తిడి తగ్గుతుంది. దిగుమతుల వ్యయం తగ్గి భారత కరెంట్ అకౌంట్ డెఫిసిట్ పై ఒత్తిడి తగ్గు తుంది. భారత స్టాక్ మార్కెట్.. ఈక్విటీ మార్కెట్ లోకి డబ్బు వస్తుంది. దీంతో సానుకూల వాతా వరణానికి అవకాశం ఉంటుంది. డాలర్ బలహీనతతో భారత ఎగుమతులు పోటీ పరంగా మరింతగా బలపడతాయి. ఇప్పుడు పెట్టిన కోత తక్కువే అయినా. రానున్న రెండు నెలల్లో మరింత కోత ఖాయ మన్న సంకేతాల నేపథ్యంలో ఇక్కడ పెట్టే పెట్టుబడుల జోరు మరింత పెరుగుతుంది. దీంతో స్టాక్ మార్కెట్ సూచీలు ర్యాలీ చేసే వీలుంది. బ్యాంకింగ్.. ఫైనాన్షి యల్ సర్వీసులు.. ఇన్ ఫ్రా.. రియ ల్ ఎస్టేట్ రంగాలు లాభపడే వీలుంది. ఐటీ ఫార్మా కంపెనీలు సైతం లాభపడతాయి. మొత్తంగా చూస్తే ఫెడరల్ రిజర్వు వడ్డీ రేట్లు కోత.. భారత్ కు మేలు కలుగు తుందని చెప్పాలి. ట్రంప్ సుంకాల వేళ.. ఇది కలిసి వచ్చే అంశంగా చెప్పాలి.తాజాగా తగ్గిన 25 బేసిక్ పాయింట్ల తో భారత ఆర్థిక వ్యవ స్థకు కలిగే లాభాన్ని ఒక అంచనా వేస్తే..మరింత బాగా అర్థమవుతుం ది. నిజానికి 25 బేసిస్ పాయింట్లు తగ్గితే దీన్ని ఆర్థిక రంగ బాషలో సిగ్నల్ కట్ గా పరిగణిస్తారు. ఇది చిన్నదే అయినప్పటికి మార్కెట్ సెంటి మెంట్ ను బలపడేలా చేస్తుందని చెప్పాలి.తాజా వడ్డీ కోతతో చిన్న.. మధ్య స్థాయి ఇన్వె స్టర్లు భారత్ వైపు చూసే వీలుంది. రూపాయి యాభై పైసల నుంచి రూపాయి వరకు లాభపడే వీలుం ది. డాలర్ బలహీనతతో నెల వ్యవ ధిలో 2 నుంచి 5 బిలియన్ డాలర్ల వరకు భారత్ లో పెట్టుబడులు పె ట్టేం దుకు అవకాశం ఉందని చెబు తున్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్లు రాబ డులు బాగున్న భారత మార్కెట్ లో డబ్బులు పెట్టేందుకు ఆసక్తి చూపు తారు. ఐటీ సర్వీసుల డిమాండ్ కూడా మెరుగుపడే వీలుంది. సెన్సె క్స్ కూడా 1.5 శాతం నుంచి 3 శాతం వరకు షార్ట్ టర్మ్ ర్యాలీకి వీలుంది. ఇన్ని లాభాలు ఉన్నా యని చెబుతు న్నారు. మరెలాంటి ప్రతికూలతలు ఉండవా? అన్న సందేహం కలగొ చ్చు. ఆ అంశా ల్లోకి వెళితే..స్వల్ప కాలిక విదేశీ పెట్టుబడులు భారీగా వచ్చి.. మళ్లీ వెళ్లిపోతే దాని ప్రభా వం స్టాక్ మార్కెట్ మీదా ఉంటా యి. డాలరు బలహీనమై రూపా యి ఎక్కువగా బలపడితే ఎగుమతి దారుల లాభాలు తగ్గే వీలుంది. క్రూడ్ ఆయిల్.. బంగారం లాంటి వస్తువుల ధరలు పెరిగే వీలుంది. అంతా బాగానే ఉన్నా.. అక్కడ ఏదైనా కరెక్షన్ వచ్చినప్పుడు మాత్రం ఆ ప్రభావం మన మీదా.. మన మార్కెట్ మీదా ఉంటుందన్నది మర్చిపోకూడదు. ఇప్పటికైతే అంతా బాగానే ఉన్నా.. అదేమీ శాశ్వితం కాదన్న విషయా న్నిమాత్రం మర్చిపోకూడదు.

# వన్ నేషన్.. వన్ విజన్ ఇదే నినాదం

మొదటిపేజీ తరువాయి

సంపద సృష్టించ లేని వారికి సంక్షేమం గురించి మాట్లాడే అధికారం లేదు. కేంద్రం తీసుకువచ్చిన ఈ సంస్కరణలతో ముందుగానే దీపావళి, దసరా పండుగల బోనస్ ఇచ్చారు. 99 శాతం మేర వస్తువులన్నీ 5 శాతం పన్ను పరిధిలోకే వచ్చాయి. పేద-మధ్య తరగతి సహా అందరికీ లబ్ది కలుగుతుంది."అని చంద్రబాబు చెప్పారు.వన్ నేషన్-వన్ ట్యాక్స్ విధానంతో ఎంతో అభివృద్ధి"వన్ నేషన్ - వన్ ట్యాక్స్ అనే విధానం సక్రమంగా అమలు కావటం వల్ల ప్రయోజనం చేకూరు తోం ది. జీఎస్టీ వల్ల పన్ను చెల్లింపుదారుల సంఖ్య 1.51 కోట్లకు పెరిగింది. అలాగే జీఎస్టీ వసూళ్లు రూ. 22 లక్షల కోట్లకు పెరిగాయి. ఇక ప్రస్తుతం కేంద్రం చేపట్టిన జీఎస్టీ-2.0 సంస్కరణల వల్ల డబుల్ డిజిట్ గ్రోత్ సాధించే దేశంగా భారత్ అవతరిస్తుంది. దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని జీఎస్టీ సంస్కరణలు తెచ్చారు. దీని ద్వారా వచ్చిన ప్రయోజనా లను ప్రజలందరికీ చేరువ చేసే బాధ్యత అందరం తీసుకోవాలి. జీఎస్టీ సంస్కరణలతో ప్రాథమికంగా కొద్ది ఇబ్బందులు వచ్చినా... దేశ విశాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని జీఎస్టీ విధానాన్ని స్వాగతిస్తున్నాం. దీర్ఘకాల సంస్కరణలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలి." అని ముఖ్యమంత్రి వివరించారు.సంస్కరణలతో లబ్ది చేకూరిదిలా..."నిత్యావసర వస్తువులు, సబ్బులు, టూత్ పేస్టు, షాంపూలు, నెయ్యి లాంటి వస్తువులన్నీ 5 శాతానికి వచ్చాయి. ఏసీలు, ఫ్రిడ్జ్ ల ధరలు కూడా గణనీయంగా తగ్గుతాయి. జీవిత బీమా, ఆరోగ్య బీమాలకు కూడా జీఎస్టీ సున్నా శాతానికి వెళ్లింది. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.750 కోట్ల వరకూ ఏపీకి ఆదా అవుతుంది. అగ్రిటెక్ యంత్రాలకు కూడా గణనీయంగా పన్ను తగ్గింది. రైతులకు ప్రయోజనం కలుగుతుంది. ఇళ్ల నిర్మాణానికి వినియోగించే వస్తువుల ధరలు కూడా 5 శాతం శ్లాబ్ లోకి వచ్చాయి. నిర్మాణ రంగం పుంజుకుంటుంది.సాధారణ ప్రజలు కూడా వినియోగించుకు నేలా ఎలక్ట్రానిక్స్ వస్తువులపై జీఎస్టీ తగ్గింది. అగ్రిటెక్, వ్యవసాయ పరికరాలపై కూడా పన్ను తగ్గింది. తక్కువ వ్యయంతో రైతులు ఉత్పత్తి సాధించగలుగుతారు. ఫార్మా సహా వివిధ రంగాలకు ఊతం ఇచ్చేలా ఈ సంస్కరణలు ఉన్నాయి. ఎంఎస్ఎంఈలకూ ప్రత్యేకంగా ఈ నిర్ణయం లబ్ది కలిగి స్తుంది. టాక్స్ రీఫండ్ ల ద్వారా ఆర్థిక ఉపశమనం కలుగు తుంది. లాజిస్టిక్స్ వ్యయం కూడా తగ్గి ధరలు మరింత దిగివచ్చే అవకాశం ఉంటుంది. ఏపీలో వన్ ఫ్యామిలీ- వన్ ఎంట్రప్రెన్యూర్ విధానానికి కూడా ఈ సంస్కరణలు ఎంతో ఉపయోగపడతాయి." అని సీఎం వివరించారు.ప్రతి ఒక్కరికీ సంస్కరణల ఫలాలు దక్కాలి"రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఈ జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలు దక్కాలి. చిట్టచివరి వ్యక్తికి ఈ అంశాలు తెలియాలి. పేదలు, మధ్యతరగతి సామా న్యులకు లబ్ది కలిగేలా తీసుకున్న సంస్కరణలు ఇవి. పౌరులం దరికీ ఈ జీఎస్టీ 2.0 సంస్కరణల ఫలాలు దక్కాలి. వినియోగ దారులు- వ్యాపారులకూ ఈ సంస్కరణల వల్ల లాభమే. సెప్టెంబరు 22 దసరా నుంచి జీఎస్టీ 2.0 సంస్కరణలు అమ ల్లోకి వస్తున్నాయి. దీనిపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున ప్రచారం చేపడతాం. దసరా నుంచి దీపావళీ వరకు ఈ ప్రచారం నిర్వహిస్తాం. దీని కోసం మంత్రివర్గ ఉప సంఘం వేస్తాం. ఈ సంస్కరణలతో రెండంకెల వృద్ధి రేటు సాధించగల ఏకైక దేశంగా భారత్ నిలుస్తుంది. ఈ సంస్కరణల వల్ల నాలుగింతల మేర వస్తు వినియోగం కూడా పెరుగుతుంది. కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్ ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకుంటున్నాయి. రూ.2 లక్షల కోట్ల మేర దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ఉపశమనం కలుగుతోంది. ఆ మేర వ్యవస్థలో ఆర్థిక లావాదేవీలు కూడా పెరుగుతాయి. సంక్లిష్టమైన పరిస్థితులు ఉండవు. మొత్తంగా ఆర్థిక వ్యవస్థకు చోదకశక్తిగా జీఎస్టీ 2.0 రిఫార్మ్స్ మారుతాయి." అని చంద్రబాబు చెప్పారు.మంచి నాయకత్వంతోనే అభివృద్ధి"2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా... 2038 నాటికి రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. ప్రధానిగా మోదీ సరైన నేత సరైన సమయంలో సరైన చోట ఉన్నారు. మంచి నాయకత్వం ఉంటే రాష్ట్రం, దేశం బాగుపడతాయి. పవన్ కల్యాణ్ తో కలిసి మంచి నాయకత్వాన్ని రాష్ట్రానికి అందిస్తున్నాం. దేశాన్ని నెంబర్ 1 గా చూడాలన్నది నా ఆకాంక్ష, అందులోనూ తెలుగు జాతిని అగ్రస్థానంలో చూడాలన్నదే నా లక్ష్యం. ఈ ఏడాది 12 శాతం వృద్ధి రేటు సాధించటమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గత ఐదేళ్ల విధ్వంసం వల్ల తీవ్రంగా నష్టపోయాం. జీఎస్డీపీలో రూ. 6 లక్షల కోట్లు కోల్పోయాం. తద్వారా రూ.70 వేల కోట్ల వరకూ ఆదాయం కూడా పోయింది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఇబ్బంది లేకుండా పాలసీలు తీసుకువచ్చి దీర్ఘకాలిక ప్రణాళికలు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన చేస్తున్నాం. జీఎస్టీ సంస్కరణలతో ఆహార ఉత్పత్తుల, నిత్యావసరాల ధరలు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు తగ్గాయి. మందుల ధరలు తగ్గుతాయి. బీమాకు జీఎస్టీ లేకపోవటం వల్ల యూనివర్సల్ హెల్త్ పాలసీలో ప్రజా ధనం ఆదా అవుతుంది. అగ్రిటెక్, వ్యవసాయ రంగాల్లో జీఎస్టీ తగ్గటం వల్ల ఉత్పత్తి గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది." అని ముఖ్యమంత్రి చెప్పారు.కొన్ని పార్టీలకు అర్థం కావు... సహకరించవు"చరిత్రలో జరిగే మంచి అంశాల్ని కొన్ని రాజకీయ పార్టీలు అర్థం చేసుకోలేవు, సహక రించవు కూడా. ప్రతిపక్ష హోదా అడుగుతున్న పార్టీది అదే పరిస్థితి. ఈ సంస్కరణల్ని స్వాగతించలేని పరిస్థితుల్లో ఆ పార్టీ ఉంది. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజాస్వామ్యంలో బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజల పక్షాన పనిచేయాలి. ప్రజల ప్రయోజనాల కోసం రాజకీయ పార్టీలు సహకరిం చాలి. ప్రజా సమస్యల్ని గుర్తించి భవిష్యత్తులో ప్రజలు ఎలా ఉండాలన్న దానిపై పాలసీలు రూపొందించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలది. ఈ తరహా సంస్కరణల్ని కనీసం స్వాగతించాలి. లేదా అర్థం చేసుకోవడానికైనా ప్రయత్నిం చాలి. ఈ రెండూ కొందరు చేయలేకపోవటం బాధాకరం. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు ఎక్కువ సమయం అసెంబ్లీలో గడపాలి. మంత్రులు, అధికారులు బాధ్యతగా శాసనసభలో ఉండాలి. అసెంబ్లీ 175 మంది ఎమ్మెల్యేల కోసం మాత్రమే కాదు... 5 కోట్ల మంది ప్రజల కోసం. వారి భవిష్యత్ కోసం అసెంబ్లీ ఏర్పాటైంది. అసెంబ్లీ అనే దేవాలయంలో ప్రజాహితం కోసం చేసే నిర్ణయాలు జరుగుతాయి. ప్రజల జీవితాల్లో మార్పుల కోసం మనం అంతా కూర్చుని చర్చించాలి. దేశాన్ని, భవిష్యత్ తరాన్ని ముందుకు నడిపించగలిగిన సంస్కరణ ఇది." అని చంద్రబాబు అన్నారు.ప్రజలకు మేలు జరుగుతుందనేదే సీఎం ఆలోచన: పయ్యావులఇక అసెంబ్లీలో మరో తీర్మానాన్ని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపె ట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబును అభినందిస్తూ ప్రవేశపె ట్టిన ఈ తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. జీఎస్టీ రెండో తరం సంస్కరణలకు మద్దతు తెలిపిన ముఖ్యమంత్రిని సభ అభినందించింది. జీఎస్టీ సంస్కరణలతో రాష్ట్ర ఆదాయం కొంత మేర తగ్గుతున్నా... విశాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చంద్రబాబే తొలిసారిగా ఈ సంస్కరణలను ఆమోదించారని పయ్యావుల తెలిపారు. రాష్ట్రానికి ఆదాయం తగ్గినా, ప్రజలకు లబ్ది చేకూరుతుందనేదే ముఖ్యమంత్రి ఆలోచన అని చెప్పారు. రూ. 8 వేల కోట్లు నష్టం వస్తుందని ఆర్థిక శాఖ అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్తే... ప్రజలకు రూ. 8 వేలు కోట్ల లబ్ది చేకూరుతుంది కదా అని సీఎం అన్నారని పయ్యావుల గుర్తు చేసుకున్నారు. ప్రజల సంక్షేమాన్ని, ఆర్థిక సుస్థిరతను దృష్టిలో పెట్టుకుని సంస్కరణ లను సీఎం మద్దతు తెలిపారన్నారు. జీఎస్టీ సంస్కరణలకు చంద్రబాబు మద్దతిచ్చారని తెలియగానే... జీఎస్టీ సంస్కరణ లపై అందరిలోనూ ఓ పాజిటివ్ ధృక్కోణం ఏర్పడిందని పయ్యావుల వివరించారు.

## నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక టూర్ ప్యాకేజీ

మొదటిపేజీ తరువాయి

అనంతరం వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో ఏపీటీడీసీ చైర్మన్ బాలాజీ మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు హైదరాబాదు – విజయవాడ ప్రత్యేక ప్యాకేజీ టూర్ ను కార్పొరేషన్ నిర్వహించనుంది. ఇందులో అమ్మవారి శీఘ్ర దర్శనం తో పాటు పర్యాటకులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించబడతాయి.ఈ సందర్భంలో, రూ.500 విలువ గల 60 శీఘ్ర దర్శన టిక్కెట్లు మంజూరు చేయాలని, అలాగే 12 సీటర్ల మినీ వాహనాలను గిరిపాదం నుండి ఆలయ ప్రాంగణం వరకు నడిపేందుకు అనుమతి ఇవ్వాలని ఎండోమెంట్స్ శాఖకు విజ్ఞప్తి చేసారు. భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు ఆధ్యాత్మిక అనుభవం కలిగించే యాత్రా సేవలను అందించేందుకు కట్టుబడి ఉందని ఏపీటీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మంత్రికి విన్నవించారు.

## రాష్ట్రానికి 13,050 మెట్రిక్ టన్నుల

మొదటిపేజీ తరువాయి

రైతుల భవిష్యత్తు కోసం కూటమి దృఢంగా నిలబడి ఉందని, ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రతి రైతు అవసరాలను, సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సమగ్ర దృష్టితో ముందుకొస్తుందని, రైతుల ఆదాయాన్ని పెంచడం, పంటలకు సరైన మార్కెటిం గ్ను అందించడం కూటమి లక్ష్యమని తెలిపారు. సీఎం చొరవతోనే ఇతర రాష్ట్రాల కన్నా అధిక మొత్తంలో రాష్ట్రానికి యూరియాను కేంద్రం కేటాయిస్తుందని మంత్రి అచ్చెన్న తెలిపారు.

## ప్రతి పర్వదినం మతసామరస్యానికి ప్రతీక

మొదటిపేజీ తరువాయి

శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తిచేసే వారిపై పటిష్ట నిఘా ఉంటుందని.. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిభావంతో ప్రతి పండగనూ, ఉత్సవాలను జరుపుకుంటామని.. ఇలాంటి వాతావరణానికి ఇబ్బంది కలిగించాలని ప్రయత్నించే వారిపై డేగ కన్ను ఉంటుందని పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రత, పార్కింగ్ సదుపాయాలు, సీసీటీవీలు, డ్రోన్లతో నిఘా.. ఇలా ప్రతివిషయంలోనూ ప్రత్యేక జాగ్రత్తలతో చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.విజయవాడ శాంతికి ప్రతీక:విజయవాడ శాంతియుత వాతావరణానికి ప్రతీక అని.. దసరా ఉత్సవాలను విజయవంతం చేయడంలో కీలక భాగస్వాములమవుతామని వివిధ మతాల పెద్దలు పేర్కొన్నారు. తమనుంచి పూర్తి సహాయసహకారాలు ఉంటాయన్నారు. బుడమేరు వరదల సమయంలో ఐక్యతా భావంతో బాధితులకు అండగా నిలిచామని.. ఇలాంటి స్ఫూర్తితోనే ముమ్ముందుకూడా అడుగులు వేస్తామన్నారు. సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీసీపీ కేజీవీ సరిత, ఎండోమెంట్ ఏసీ ఎన్.షణ్ముగం, డీఎండబ్ల్యూ అబ్దుల్ రబ్బానీ, వివిధ మతాల పెద్దలు తదితరులు హాజరయ్యారు.

## ఆరోగ్యశ్రీకి అనారోగ్యం

మొదటిపేజీ తరువాయి

ఆసుపత్రులు అందించిన సేవలను, బిల్లులను అధికారులు పరిశీలించి, ఆమోదించాలి. ఇది ప్రజలకు నేరుగా కనిపించని పరిపాలనా వ్యవహారం. సేవలు ఆగిపోయినప్పుడు మాత్రమే సమస్య తీవ్రత బయటపడుతుంది. అందుకే, రాజకీయంగా ఎక్కువ మైలేజీ ఇచ్చే ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలకు ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఆరోగ్యశ్రీ వంటి వ్యవస్థాగత చెల్లింపులను పక్కన పెడుతున్నాయి.

**హామీలకే పరిమితమైన బడ్జెట్లు..**ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీ పరిధిని పెంచుతున్నట్లు గొప్పగా ప్రకటిస్తాయి. చికిత్సల సంఖ్యను, బీమా మొత్తాన్ని పెంచుతాయి. తెలంగాణలో ఆరోగ్యశ్రీ పరిమితిని ₹10 లక్షలకు పెంచారు. ఆంధ్రప్రదేశ్‌లో చికిత్సల సంఖ్యను మూడు వేలకు పైగా పెంచారు. ఈ ప్రకటనలు ప్రజల నుంచి చప్పట్లు కొట్టిస్తాయి. కానీ, పెంచిన పరిధికి అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించరు. తెలంగాణలో ₹10 లక్షల హామీ ఇచ్చినా, బడ్జెట్‌లో కేటాయించింది ₹1,143 కోట్లు మాత్రమే. ఆ సమయానికే ఉన్న బకాయిలు ₹1,200 కోట్లు. అలాగే ఆంధ్రప్రదేశ్లో గతంలో ఉండే 25 లక్షల లబ్ధిని ఐదు లక్షల చేశారు. దాంతో నెట్వర్క్ ఆసుపత్రులకు సుమారుగా 3 వేల కోట్లు ప్రభుత్వ బకాయి ఉంది. అంటే, కొత్త బడ్జెట్ పాత అప్పులు తీర్చడానికి కూడా సరిపోదు. ఇది పథకాన్ని వ్యవస్థాగతంగా నీరుగార్చడమే.

**ప్రజల దృష్టిలో వైద్యులు దోషులు..**ఈ మొత్తం సంక్షోభంలో తీవ్రంగా నష్టపోతున్నది వైద్యులు, ఆసుపత్రుల ప్రతిష్ట. ఆరోగ్యశ్రీ కార్డుతో వచ్చిన రోగిని "సేవలు నిలిపివేశాం" అని చెప్పేది ఆసుపత్రి సిబ్బంది. దీంతో ప్రజల ఆగ్రహం ప్రభుత్వంపై కాకుండా, వైద్యులపైకి మళ్లుతుంది. డబ్బు కోసం వైద్యులు పేదల ప్రాణాలతో ఆడుకుంటున్నారనే అపోహ ప్రజలలో బలపడుతుంది. ప్రభుత్వాలు బకాయిల వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించవు. తమ ఆర్థిక వైఫల్యం నుంచి దృష్టి మళ్లించడానికి ఈ మౌనం ప్రభుత్వాలకు సహాయపడుతుంది. ఇది పాలకుల వ్యూహమో, అసమర్థతో కానీ, ఫలితం మాత్రం వైద్య వృత్తిపై ప్రజలకు అపనమ్మకం కలగడమే.ఆరోగ్యశ్రీ ఒక ఆశయం. దానిని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. కేవలం సమ్మె చేసినప్పుడు స్పందించి, తాత్కాలికంగా నిధులు విడుదల చేయడం పరిష్కారం కాదు. పథకానికి వాస్తవిక బడ్జెట్ కేటాయించి, చెల్లింపుల ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా మార్చినప్పుడే ఆరోగ్యశ్రీ ఆశయం నెరవేరుతుంది. లేకపోతే, ఇది పేదల ఆరోగ్యంతో ఆడుకునే ఓ రాజకీయ చదరంగంగానే మిగిలిపోతుంది. *ఏ ప్రభుత్వమైనా లిక్కర్ అమ్మకాలమీదే ప్రధానంగా ఆధారపడుతోంది. ప్రజారోగ్యానికి హానిచేసే లిక్కర్ మీద వచ్చిన ఆదాయంలో కొంతైనా ప్రజారోగ్యాన్ని సంరక్షించే ఆరోగ్యశ్రీ కోసం కేటాయిస్తే ఈ సమస్య వుండదు. ప్రభుత్వాలకు ఇది తెలియని విషయం కాదు. అయినా ప్రజల్ని ఓటర్లుగా మాత్రమే చూస్తున్న రాజకీయపార్టీలు అధికారంలో వున్నపుడు తమ ముద్ర లబ్దిదాలుల్లో గాఢంగా పడటానికి సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు.

## చంద్రబాబు ప్రభుత్వం అన్నింటా విఫలం

మొదటిపేజీ తరువాయి

ట్యాబులిచ్చే కార్యక్రమం ఆగిపో యింది. సీబీఎస్ఈని రద్దు చేశారు. సబ్జెక్టు టీచర్ల కాన్సెప్ట్ గాలికి ఎగిరిపోయింది. స్కూళ్ల లో మినరల్ వాటర్ ప్లాంట్లు పని చేయకపోవడం కూడా ఆగిపోయింది. ఇంకా పిల్లలకు ఇచ్చే చిక్కీలు కూడా ఆపేశారు. ఇక వైద్య రంగం పరిస్థితి చూస్తే మరింత ఘోరంగా ఉంది. నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీని ఆపేశారు. ఆరోగ్య శ్రీకి రూ.3500 కోట్లకు పైగా బకాయి పడ్డారు. దీంతో పథకంలో వైద్యం చేయలేమని ఆస్పత్రుల్లో బోర్డులు పెట్టేస్తున్నారు. ఇంకా ఆరోగ్య ఆసరా కింద రూ.600 కోట్ల బకాయి పడ్డారు.

ఇవీ మెడికల్ కాలేజీల ప్రయోజనాలు:మన ప్రభుత్వంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల పనులు మొదలుపెట్టి, ఏడు కాలేజీలు పూర్తి చేశాం. ఒక మెడికల్ కాలేజీ అనేది కేవలం కాలేజీ మాత్రమే కాదు. దాంతో టీచింగ్ హాస్పిటల్ ఉంటుంది. మంచి వైద్య సేవలందుతాయి. అది ప్రభుత్వ బాధ్యత. ఒకవేళ ప్రభుత్వం స్కూళ్లు, ఆస్పత్రులు, బస్సులు నడపకపోతే.. ఆయా రంగాల్లో ప్రై వేటు దోపిడిని అరికట్టగలుగుతారా? అందుకే ఎక్కడైనా, వాటిని ప్రభుత్వం తప్పనిసరిగా నిర్వహిస్తుంది. మనం ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ పనులు మొదలుపెట్టాం. దాని వల్ల అక్కడ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్య సేవలందుతాయి. ఒక మెడికల్ కాలేజీ ఉంటే, సీనియర్ వైద్యులు, స్పెషలిస్టులు, నర్సులు అందరూ అందుబాటులోకి వస్తారు. వైద్య సేవలందిస్తారు. అలా ప్రజలకు మంచి వైద్యం అందడమే కాకుండా, మన పిల్లలకు.. ముఖ్యంగా నిరుపేద పిల్లలకు మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయి.

వ్యవసాయ రంగం పరిస్థితి దారుణం: రైతులకు యూరియా కూడా సప్లై చేయని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. మొత్తం బ్లాక్ మార్కెట్‌ను నడిపిస్తున్నారు. ఇంకా ఏ పంటకూ గిట్టుబాటు ధర ఇవ్వడం లేదు. ఏ పంటకు ఎంత ధర ఇవ్వాలన్న దానిపై నాడు మనం ప్రతి గ్రామంలోనూ పోస్టర్ ఇచ్చే వాళ్లం. సీఎం యాప్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి రైతులకు తోడుగా నిలబడే వాళ్లం. మార్కెట్ జోక్యంతో మంచి ధరలకు పంటలు కొన్నాం. అందుకు రూ.7800 కోట్లు ఖర్చు చేశాం. కానీ ఈ ప్రభుత్వంలో ఏమీ లేవు. ఉచిత పంటల బీమాను కూడా రద్దు చేశారు. అన్నదాతా సుఖీభవ కింద రెండేళ్లకు రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.5 వేలు మాత్రమే ఇచ్చారు. వ్యవసాయం చేయడానికి రైతులు భయపడుతున్నారు. ఇలా అన్ని రంగాల్లోనూ పూర్తిగా తిరోగమనమే.

ఎక్కడికక్కడ దోపిడి. నీకింత.. నాకింత: శాంతి భద్రతల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వ్యవస్థల్లో ఇంత లంచాలు ఎప్పుడూ చూడలేదు. ఎక్కడికక్కడ సిండికేట్లుగా మారి వసూళ్లు చేస్తున్నారు. పెదబాబుకు ఇంత, చిన బాబుకు ఇంత అని పంచుతున్నారు. లిక్కర్‌ను ఎమ్మార్పీ కన్నా ఎక్కువకు అమ్ముతు న్నారు. అక్రమంగా పర్మిట్ రూమ్‌లు నడుపుతున్నారు. ఉచిత ఇసుక అన్నారు. అది లేదు. ఇంకా క్వార్ట్జ్, సిలికా.. దేన్నీ వది లి పెట్టడం లేదు. చివరకు ఫ్లైయాష్ కూడా అమ్మేసుకుంటున్నారు.

అన్నింటా విఫలమైనా నిస్సిగ్గుగా సూపర్‌హిట్!:

అన్నింటా దారుణంగా విఫలమైనా, ఎన్నికల హామీలు నిలబెట్టుకోకపోయినా, ఇటీవల సూపర్‌సిక్స్.. సూపర్‌హిట్ పేరుతో కార్యక్రమం చేశారు. ఆ సభ సందర్భంగా ఇచ్చిన అడ్వర్టైజ మెంట్, ఎన్నికల నాటి యాడ్‌తో చూస్తే పూర్తిగా మారిపోయింది.18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500, నిరుద్యోగ భృతి నెలకు రూ.3 వేలు. 50 ఏళ్లు నిండిన వారందరికీ పెన్షన్ రూ.4 వేలు లేవు. పథకాలు కూడా మారిపోయాయి. ఇదీ ఈ ప్రభుత్వ నిర్వాకం. మెడికల్ కాలేజీలు అన్నవి తరతరాల ఆస్తి. అలాంటి కాలేజీలను ప్రైవేటు పరం చేస్తున్నాడు. పైగా అందులో ఫీజులు దారుణంగా ఏకంగా రూ.57 లక్షలకు పెంచేస్తున్నాడు. ఆ కాలేజీలు తన అత్తగారి సొత్తు అన్నట్టుగా అమ్మేస్తున్నాడు. అవి ప్రభుత్వ రంగంలో ఉంటేనే పేదలకు ఉచితంగా వైద్యం అందుతుంది.అందుకే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై పోరాటం చేయాలి. ప్రజలకు అత్యంత నష్టం కలిగిస్తున్న ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు అన్నిరకాల మార్గాలను అన్వేషించాలి. చంద్రబాబు తన వాళ్లకు కట్టబెట్టడానికి ఏమైనా చేస్తాడు. పేద ప్రజల ఆరోగ్య భద్రతకు తూట్లు పొడిస్తే సహించేది లేదు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణ 3

శుక్రవారం , 19 సెప్టెంబర్, 2025

## బద్వేల్ నియోజకవర్గం అభివృద్ధి రితిష్ రెడ్డి తోనే సాధ్యం : సాధనకారి రంతూ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ సాధనకారి రంతుకి టీడీపీ నాయకులు కొత్తపల్లి స్వామిరంగారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా సాధనకారి రంతూ మాట్లాడుతూ బీజవేముల వీరారెడ్డి సేవరూక్పధన్ని అలవార్చుకున్న కొనిరెడ్డి విజయమ్మ, రితీష్ కుమార్ రెడ్డి నాయకత్వంలో బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. రితిష్ రెడ్డీ నాయకత్వంలో పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భరగా కాంట్రాక్టర్ శ్రీరాములు, వైద్యులు సుభాష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతుల పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



ప్రజాభూమి ముద్దనూరు

మండల పరిధిలోని శెట్టివారిపల్లెలో రైతులు డీలర్లు అమ్మిన నాసిరకం మొక్కజొన్న విత్తనాలను కొనుగోలు చేసి ఆశించిన మేరకు దిగుబడి రాకపోవడంతో ఈ విషయాన్ని వ్యవసాయ అధికారులుకు తెలియజేశారు. స్పందించిన జిల్లా, వ్యవసాయ శాస్త్రవేత్తలు,డివిజన్, మండల, వ్యవసాయ అధికారులు గురువారం పంటను పరిశీలించారు. వివరాలలోకి వెళితే గ్రామంలో 28 మంది రైతులు సుమారు 70 నుండి 80 ఎకరాల్లో మై సీడ్స్ కంపెనీకి చెందిన సాహెూ 007 రకం మొక్కజొన్న విత్తనాలను తాడిపత్రి లో ఉన్న శ్రీ మధు సాయి ట్రేడర్స్ దుకాణంలో కొనుగోలు చేసి విత్తనం సాగు చేశామని రైతులు తెలిపారు.సకాలంలో సాగు చేసిన మొక్కజొన్న పంట సరిగా కంకి తీయక నాసి రకం కంకులు వచ్చి ,నాణ్యమైన విత్తనాలు రాక పూర్తిగా దిగుబడులు తగ్గిపోయి, పెట్టిన పెట్టుబడులు రాకుండా పూర్తిగా నష్టపోయామని రైతులు ,శాస్త్రవేత్తలకు, వ్యవసాయ అధికారులకు తెలిపారు.శాస్త్రవేత్తలు రైతు యస్.వెంకట పతి సాగు చేసిన మొక్కజొన్న పంటను పరిశీలించి,కంకుల్లో గింజలను ,నాణ్యతను పరిశీలించారు.తదుపరి రైతులతో సాగు చేసిన వివరాలను,విత్తనం సాగు,ఎరువుల వాడకం,మొదలగు విషయాలను అడిగి తెలుసుకున్నారు.త్వరలోనే తగిన నివేదికలు అందిస్తామని రైతులకు తెలిపారు.సంబంధించిన కంపెనీ పైన,డీలర్ పైన తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని రైతులు కోరారుఈ కార్యక్రమంలో డాట్ సెంటర్ కోఆర్డినేటర్ కృష్ణప్రియ ,జెనెటిక్ ప్లాంట్ బ్రీడింగ్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీవల్లి, ప్లాంట్ పెథాలజీ శాస్త్రవేత్త డాక్టర్ యాస్మిన్, ఏడిఏ రామ్మోహన్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి గ్రామ విహెచ్ఏ శిరీష, రామ సుధ మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు పరమేశ్వర రెడ్డి,ఉల్లి.రమణయ్య,కిరణ్, యస్.వెంకటపతి చంద్ర శేఖర్, తదితర రైతులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరిలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం



ప్రజాభూమి, వేంపల్లె

"స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా స్థానిక వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వేంపల్లి శ్రీ లో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో పరిసరాలను పరిశుభ్రం చేసి గుంతలు లేని మొక్కలు నాటడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర తెలియచేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆవరణములోని వ్యర్థాలను, కంప చెట్లను తొలగించి గుంతలు తవ్వి మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ సి.మల్లేశ్వరమ్మ, సిహెచ్. దేవి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కొత్తపేట లో సకాలంలో స్పందిన వైద్యులు, ఇంజెక్షన్ తో కొత్తపేట లో నిలిచిన ఒక ప్రాణం

### ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా లభించే గుండెపోటు ఇంజెక్షన్.



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట - గుండెపోటుకు గురైన వ్యక్తిని స్థానిక సిహెచ్సి ఆసుపత్రికి తరలించడం తో సకాలంలో వైద్యులు ఇంజెక్షన్ ఇచ్చి ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడిన సంఘటన గురువారం కొత్తపేట లో చోటు చేసుకుంది. కొత్తపేట మండలంలోని వానపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు తాతారావు (86) గుండెపోటు తో సిహెచ్సి ఆసుపత్రికి రాగా డాక్టర్లు వంశీ, వీరబాబు సకాలంలో స్పందించి, ప్రభుత్వం అందుబాటులో ఉంచిన (టేనెక్టప్లేజ్) అనే ఇంజెక్షన్ ఇవ్వడం వల్ల ఆయన 90% వరకు కోలుకుని ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. అత్యవసర పరిస్థితుల్లో ఖరీదైన ఇంజక్షన్ చికిత్సకు ప్రత్యామ్నాయం. ఈ సందర్భంగా ?కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఇంజెక్షన్ యొక్క ధర సుమారు ?50,000 నుండి ?60,000 వరకు కోలుకుని అయినప్పటికీ, ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ఇంజెక్షన్ను ప్రతి సిహెచ్సి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) లో రెండు ఇంజెక్షన్స్ ఎల్లప్పుడు ప్రభుత్వం ఉచితంగా అందుబాటులో ఉంచుతోందని.? గుండెపోటు వచ్చినప్పుడు ప్రతి నిమిషం చాలా ముఖ్యమైనది, ఖరీదైన ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లే బదులు, దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే తక్షణ చికిత్స లభిస్తుందన్నారు. ప్రాణాలు నిలబెట్టిన డాక్టర్ లను కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు. స్థానికులు అభినందించారు.

## బాలయ్య చొరవతో పురం సమగ్ర అభివృద్ధి

- -ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే బాలయ్య లక్ష్యం
- -పట్టుగూళ్ల మార్కెట్ కు రూ.8 కోట్లు మంజూరు
- -విలేకరుల సమావేశంలో టిడిపి కోఆర్డినేటర్ పావులూరి శ్రీనివాసరావు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని విరివిగా పురం సమగ్రాభివృద్ధికి నిధులు తీసుకువస్తున్నారని టిడిపి కోఆర్డినేటర్ పావులూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మున్సిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్ తో కలిసి శ్రీనివాసరావు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివిధ అభివృద్ధి పనుల పైన వివరించారు. హిందూపురం నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ముందుకెళుతున్నట్లు తెలిపారు. హిందూపురం పట్టణ సమగ్రాభివృద్ధి కోసం ఇప్పటికే రూ. 92.50 నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం నుంచి జీఓ విడుదల కావడం జరిగిందన్నారు. పట్టణంలోని పట్టుగూళ్ల మార్కెట్ శిథిలావస్థకు చేరిందని, దీంతో రైతులతో పాటు రీలర్లు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని బాలకృష్ణ గమనించి ప్రత్యేక చొరవ తీసుకొని అన్ని సౌకర్యాలతో పట్టుగూళ్ల మార్కెట్ నిర్మాణం కోసం రూ. 8 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం నుంచి జీఓ ను విడుదల చేయించారన్నారు. ఈ నిధులతో రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా పట్టుగూళ్లమార్కెట్ ను నిర్మాణం చేస్తామన్నారు. వీటితో పాటు పురపాలక సంఘంలో ప్రతి ఇంటికి ప్రతిరోజు నీళ్లు అందించాలని సంకల్పంతో నూతన పైప్ లైన్ నిర్మాణం కోసం రూ.126 కోట్ల నిధులు కావాలని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నిధులు త్వరలో మంజూరవుతాయన్నారు. రానున్న మూడేళ్లలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని బాలకృష్ణ ఎక్కడ ఉన్నా శ్రమిస్తున్నట్లు వివరించారు. త్వరలో పట్టణంలో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులను ప్రారంభిస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, నాయకులు అమీన్ తదితరులు పాల్గొన్నారు.

**సన్మానించిన రీలర్లు....**

పట్టణంలో శిథిలావస్థకు చేరుకున్న పట్టుగూళ్ల మార్కెట్ స్థానంలో నూతన మార్కెట్ నిర్మాణం కోసం రూ. 8 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో పట్టు రీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, టిడిపి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తదితరులను రీలర్లు ఘనంగా సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్తఫా, సత్తార్ పాల్గొన్నారు.

## హిందూపురంలో కార్డెన్ సెర్చ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం వివిధ ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా సిఐ రాజగోపాల్ నాయుడు మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీ మహేష్ పర్యవేక్షణలో వివిధ ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు గొడవల, దొర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించామన్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకారం అందిస్తే నేరాలను అదుపు చేస్తామన్నారు. ముఖ్యంగా గంజాయి విక్రయాలు, అక్రమ మద్యం, జూదం తదితర అసాంఘిక కార్యక్రమాలు జరిగితే ప్రజలు పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త మృతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని ప్రభాత్ మెడికల్ స్టోర్ యజమాని శ్రీనివాసమూర్తి (73) బెంగళూరులో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. గత నాలుగు నెలల క్రితం పట్టణంలో ఐదు లాంతర్ల సర్కిల్ వద్ద శ్రీనివాసమూర్తి ద్విచక్ర వాహనంపై వెళుతూ ఉండగా ఆవు ద్విచక్ర వాహనంపై దాడి చేసింది. ఈ దాడిలో శ్రీనివాసమూర్తి తీవ్ర గాయాల పాలై నాలుగు నెలల నుంచి చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృత్యువాత పడ్డారు. ఆ సమయంలో ఈ సంఘటన తీవ్ర సంచలనం అయినప్పటికీ ఇప్పటివరకు పురపాలక సంఘ అధికారులు రోడ్లపై వస్తున్న ఆవులను నియంత్రించలేక పోతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ద్విచక్ర వాహనాలలో వెళుతున్న వారిపై ఆవులు దాడులు చేస్తున్నప్పటికీ పురపాలక సంఘ అధికారులు పట్టించుకోకపోవడంతో ఇలాంటి సంఘటనలు సంభవిస్తున్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై ఆవులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అందరికీ న్యాయం, న్యాయ సహాయం యొక్క దృష్టికోణం" పై సృజనాత్మకత పోటీలు

### డి ఎల్ ఎస్ ఎ ఆధ్వర్యసో ఫోటోలు, పెయింటింగ్స్, స్కెచ్‌లు, షార్ట్ వీడియోల పోటీలకి దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

జాతీయ న్యాయ సేవా ప్రాధికార సంస్థ ( ఎన్ ఎల్ ఎ ఎస్ ఎ) ఆధ్వర్యంలో "జస్టిస్ ఫర్ ఆల్ త్రో ది లెన్స్ ఆఫ్ లీగల్ ఎయిడ్ అనే ఏకీకృత అంశంతో జాతీయ ఫోటోగ్రఫీ %ంపు ఆర్ట్ పోటీలు ప్రారంభించబడిందని, పోటీల్లో పాల్గొన దలచిన వారు అక్టోబర్ 1 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.న్యాయ సహాయం సేవల పరిధి, ప్రభావాన్ని సృజనాత్మకంగా ప్రజల ముందుకు తీసుకువెళ్లడం ఈ కార్యక్రమం , పోటీల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఈ ఆర్ట్ పోటీలు పోటీలు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొనడానికి ఆసక్తి ఉన్న ప్రజలు, ఆయా రంగాల్లో ప్రతిభ కలిగిన వారు ఫోటోలు, పెయింటింగ్స్, స్కెచ్‌లు, షార్ట్ వీడియో (గరిష్టంగా ఒక నిమిషం నిడివి) సమర్పించవచ్చని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు అక్టోబర్ 1, 2025లోపు తమ దరఖాస్తులతో సృజనాత్మక కృతులను జతచేసి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం, జిల్లా కోర్టు, రాజమహేంద్రవరం వారికి అంద జేయవలసిందిగా కోరారు.జిల్లా న్యాయ సేవా సంస్థ ( డి ఎల్ ఎస్ ఏ ) ద్వారా అందిన ప్రతులను స్క్రీనింగ్ చేసి, రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ( ఎస్ ఎల్ ఎస్ ఏ )కి పంపనున్నారు. అక్టోబర్ 6 వ తేదీన రాష్ట్ర స్థాయి లో ఎంపికైన ఉత్తమ కృతులను జాతీయ స్థాయికి పంపి ప్రదర్శనలో ప్రదర్శన చేయనున్నట్లు గంధం సునీత తెలిపారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా న్యాయ సహాయం మారుమూల ప్రాంతాల ప్రజల జీవితాల్లో తెచ్చిన మార్పులను ఈ ఆర్ట్ %ంపు ఫోటోగ్రఫీ పోటీల ద్వారా వెలుగులోకి తీసుకురావాలని, కావున ప్రతి ఒక్కరూ ఈ పోటీల్లో చురుకుగా పాల్గొని న్యాయ సహాయం ప్రాముఖ్యతను ప్రజల్లో విస్తృతంగా చాటాలని ఆమె పిలుపునిచ్చారు. ఇందుకు ఇదొక చక్కటి అవకాశం అని గంధం సునీత తెలిపారు.

## మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం దురదృష్టం

### వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం.రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు ఏర్పాటును పి.పి.పి పేరుతో ప్రైవేట్ వారికి అప్పగించి,కూటమి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం బాధ్యతారాహిత్యమైన చర్య అని వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలియ చేశారు..ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన గా ఈ నెల 19 న వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో, నిరంతరం ఒక పేద ప్రజల కోసం శ్రమిస్తున్న మార్కాపురం ఇంచార్జ్ అన్న రాంబాబు ఆధ్వర్యంలో చలో మెడికల్ కళాశాల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు..ఈ కార్యక్రమంలోనాయకులు,కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ మెడికల్ కళాశాలలపై చేస్తున్న అనాలోచిత, అసమంజస నిర్ణయాన్నితీవ్రంగా వ్యతిరేకించారు.. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం,వైద్య విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వమే బాధ్యతగా తీసుకొని మెడికల్కాలేజీలఏర్పాటు,నిర్మాణం చేపట్టగా ఈ కూటమి ప్రభుత్వం సామాన్య ప్రజల శ్రేయస్సును తుంగలో తొక్కి వ్యాపార ధోరణిలో ఆలోచిస్తుందని విమర్శించారు.ఉచిత వైద్యం అందించాలనే ధ్రుడసంకల్పంతో ఏర్పాటుచేసిన మెడికల్కాలేజీలను ప్రవేటీకరించాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు..ఈ కార్యక్రమం లో ముస్లిం మైనారిటీలు, యువజన విభాగం నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనికార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సయ్యద్ గౌస్ మోహియుద్దిన్ కోరారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారినీ దర్శించుకున్న రజక విద్యా సేవా సంక్షేమ సంఘం

### ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్

ప్రజాభూమి మార్కాపురం



కృష్ణాజిల్లా మోపిదేవిమండలంలోసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం లో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ప్రత్యేకంగా దర్శించుకోనీ , ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది .శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్నవారిలో అధ్యక్షులు దేవలూటి శంకర్ , ప్రధాన కార్యదర్శి మోపిదేవి శ్రీనివాస్ తో కలిసి స్వామి వారినీ దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు శంకర్, మోపిదేవి శ్రీనివాస్, వేణు తదితరులు కూడా పాల్గొన్నారు.స్వామి వారి ఆశీస్సులు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలపై ఎప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారని ఆయన ఒక ప్రకటన లో తెలిపారు.

## మున్సిపల్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలి

### ఏపి ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు కె. ఎర్రయ్య డిమాండ్.

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం..పట్టణ మున్సిపల్ పరిధిలోనాలుగుఉన్నతపాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ల పోస్టులు భర్తీ కాక విద్యార్థుల బోధనకు దూరం అవుతున్నారని, కావున ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కె. ఎర్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఉన్నత పాఠశాలలో ఒక్కొక్క పాఠశాలలో 250 పైన ఉన్న విద్యార్థులు తెలుగు, హిందీ ఇంగ్లీష్ భాషలను బోధించటానికి ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల మాదిరి ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాన్ని కల్పించాలని, మున్సిపల్ పాఠశాలలో సుందరయ్య కాలనీ, రాజ్యలక్ష్మి నగర్ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలని, విద్యార్థులు రేకుల షెడ్డులో ధమనియంగా విద్యను నేర్చుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారుఈ విషయాలన్నీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు కె.ఎర్రయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ శాఖ బాధ్యులు ఎం విజయ శేఖర్, జొన్నలగడ్డ రాంబాబు, ముద్దా వెంకటేశ్వర్లు, పి రమేష్, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత మహిళకు ఆర్థిక సహాయం చేసిన బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పి.వి

### ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన పి.వి కృష్ణారావు

ప్రజాభూమి మార్కాపురం



ఇటీవల తర్లుపాడు మండలం కలుజువలపాడు లో మహిళకు జరిగిన అన్యాయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు అన్నారు.శాడిస్ట్ భర్త చేతిలో దెబ్బలు తిని ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు చికిత్స పొందుతున్న మహిళను బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు తన బృందంతో కలిసి పరామర్శించారు. ఆమె యొక్క స్థితిగతులను తెలుసుకొని ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ మహిళను తాళ్లతో కట్టేసి చిత్రహింస పెట్టడం హేయమైన చర్యని అన్నారు. భరించవలసిన భర్త బాధిస్తూ కుటుంబ బాగోగులు చూసుకోవడం మానేసి ఇలా హింసించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. చట్టం తన పని తను చేసుకుంటూ శాడిస్ట్ భర్తకు తగిన శిక్ష వేస్తుందని తెలిపారు. మీ కుటుంబానికి ఎటువంటి అవసరం ఉన్న నన్ను సంప్రదించవచ్చని, భారతీయ జనతా పార్టీ తరఫున తగిన న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు శేషిరెడ్డి,నాగరాజు కొండలు, చెన్నయ్య రాజు యాదవ్ సుజాత తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం , 19 సెప్టెంబర్, 2025

## తూర్పు యడవల్లి హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక




ప్రజాభూమి, కామవరపుకోట

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూర్పు ఎడవెల్లి చెందిన విద్యార్థులు నలుగురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు డ్రిల్ మాస్టర్ జి రవి చెప్పారు. అండర్ 16 విభాగంలో హై జంప్ లో జె రోహిత్ ప్రథమ స్థానం, ఎం జై సూర్య తృతీయ స్థానం, అండర్ 18 బాలురు విభాగంలో హాయ్ జంపులు కె జస్వంత్ ప్రథమ స్థానం, కె తిలక్ కిషోర్ తృతి స్థానాలు పొందారు అని చెప్పారు. పి నందు బాబు షాట్ పుట్టు, జావిలిన్ త్రో లో ద్వితీయ స్థానాలు సాధించారని చెప్పారు ఈనెల 15 ఏలూరులో అల్లూరి సీతారామరాజు స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి ఆటలు పోటీలలో ఆయా స్థానాల ఆక్రమించారని చెప్పారు. ఈనెల 27, 28,29లలో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు. గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## సొసైటీ సుబ్బారావుకు రోడ్డు ప్రమాదంలో గాయాలు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



దర్భ గూడెం సొసైటీలో అటెండర్ గా పనిచేస్తున్న సుబ్బారావు జంగారెడ్డిగూడెం రోడ్డు మార్గంలో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ఢీకొని తీవ్ర గాయాలు అయ్యాయి. జంగారెడ్డిగూడెం మండలం లోని జొన్నవారిగూడెం సమీపంలో జాతీయ రహదారిపై స్కూటీ నీ,ద్వి చక్ర వాహనం ఢీ కొట్టడం వ్యక్తి కి గాయాలు అయ్యాయి. స్థానికులు హుటాగొట్టిన 108 కు సమాచారం అందించగా జంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.క్షతగాత్రుడు దర్భగూడెం సొసైటీ లో అటెండర్ గా పని చేస్తున్న సుబ్బారావు ఆఫీస్ పని పైన జంగారెడ్డి గూడెం వెళ్తూ ఉండగా ప్రమాదం జరిగినట్లు తెలిసింది.క్షతగాత్రునికి జంగారెడ్డి గూడెం ఆసుపత్రిలో చికిత్స అందిస్తూ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

## వాకర్స్ క్లబ్ ఆర్థిక సహకారం తో పాలకొల్లు రాత పుస్తకాల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిది, పాలకొల్లు



వీరవాసరం మండలంలోని రాయకుదురు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ లో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ చదువుతున్న 28 మంది బాలికలకు 7 వేల రూపాయల విలువైన రాత పుస్తకాలను వాకర్స్ క్లబ్, పాలకొల్లు తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు క్లబ్ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కానుకొలను శ్రీనివాస్ అధ్యక్షత వహించి గత మూడు సంవత్సరాలుగా వాకర్స్ క్లబ్ పాలకొల్లు తరపున ఇంటర్మీడియట్ బాలికలకు అందిస్తున్న ప్రోత్సాహకాలకుగాను క్లబ్ అధ్యక్షుడు మరియు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, డైరెక్టర్ జంపన నాగేంద్ర ప్రసాద్ ఉపాధ్యాయులు వాసా నాగ కుమార్, సాకా వరప్రసాద్, ప్రదీప్ , అరుణ తదితరులు పాల్గొన్నారు .

## ఆర్డీటీ సంస్థకు ప్రభుత్వాలు అన్ని విధాలా సహకరించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఆర్డీటీ సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా సహకారం అందించాలని రాజకీయ ఐక్య పార్టీల నాయకులు కోరారు. ముఖ్యంగా ఎఫ్సీఆర్ఎ(ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులరైజేషన్ యాక్ట్) లైసెన్సును తక్షణమే పునరుద్దరించాలని ప్రజా సంఘాల, రాజకీయ పార్టీల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆర్డీటీను కాపాడుకునేందుకు ఈ నెల 22న ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలకు వేదిక ఆధ్వర్యంలో పట్టణంలో శాంతి ర్యాలీని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ర్యాలీలో ఆర్టీటీ సేవలు పొందిన ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కులమతాలకు అతీతంగా పేదల సమస్యలు తమ సమస్యలుగా భావించి ఆర్డీటీ సేవలందించిందని, ముఖ్యంగా పేదలకు విద్య, వైద్యం, వ్యవసాయం రంగం, మహిళా సాధికారత, సొంతి ఇళ్లు ఇలా అనేక రంగాల్లో సేవలందించిందని చెప్పారు. ఆర్డీటీకి ఎఫ్సీఆర్ఎ లైసెన్సు రద్దుతో ఎంతో మంది పేదలకు విద్య, వైద్యం సేవలు నిలిచిపోతాయని చెప్పారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదలకు దాదాపుగా 95 వేల ఇల్లు నిర్మించి ఇచ్చిందన్నారు. ఆర్డీటీ 1700 పైబడి ఆర్డీటీ పాఠశాలలను నిర్మించి విద్యను పేదలకు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. అలాగే అనేక సేవా కార్యక్రమాలను చేపట్టిందని చెప్పారు. పేద ప్రజల యొక్క బాగోగులు చూస్తున్న సంస్థను కష్టాల్లోకి నెట్టేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్య అని, ఇప్పటికైనా పేదలకు ఆర్డీటీ అందిస్తున్న సేవలను గుర్తించి ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులరైజేషన్ యాక్ట్ లైసెన్స్ పునరుద్దరించాలని కోరారు. సమావేశంలో ఐక్యవేదిక అధ్యక్షులు శ్యామ్ కిరణ్, యూటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, బీఎస్పీ పార్టీ శ్రీరాములు. ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్, జైభారత్ భీమ్ రావు పార్టీ నాయకులు నాగరాజు, సమాజ్ వాది పార్టీ తౌసిఫ్, హరికుమార్, నారాయణ, కలీం. హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.




## ఖరీఫ్ లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

**ఈ-పంట, ఈ-కెవైసి నమోదు నూరుశాతం పూర్తి చేయాలి**

**ఖరీఫ్ ధాన్యం సేకరణపై ముందస్తు ప్రణాళికపై అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి దిశా నిర్దేశం**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి





రానున్న ఖరీఫ్ లో ఏలూరు జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పటిష్టమైన ప్రణాళికలతో ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం రానున్న ఖరీఫ్ లో ధాన్యం సేకరణపై ముందస్తు ప్రణాళికపై నిర్వహించిన సమావేశంలో అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ లో లక్షా 91 వేల 534 ఎకరాలలో ఖరీఫ్ సాగవుతుండగా, 5 లక్షల 74 వేల 552 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా ఉందని, దానిలో 4 లక్షల మెట్రిక్ టన్ను. ఖరీఫ్ లో ధాన్యంను తేమ శాతం ను అనుసరించి క్వింటాలుకు కామన్ రకమును రూ 2369 మరియు గ్రేడ్ ఏ రకమును రూ. 2389 ల చొప్పున ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 265 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ధాన్యం నాణ్యత, పరిమాణం, తేమశాతంలో ఎలాంటి తేడా లేకుండా సజావుగు ఉండాలాగా పక్కా ప్రణాళిక అమలు చేయాలన్నారు.కంప్యూటర్లు గోనెసంచులు, వేయింగ్ మిషన్లు, తేమశాతం కొలిచే పరికరాలు కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాట్లను తహసీల్దార్ తనిఖీ చేయాలన్నారు. ధాన్యం సేకరణ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా రైస్ మిల్లులకు తరలించాలని, ధాన్యం సేకరణలో రైతులు, మిల్లర్లు, రవాణా పరమైన ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. గోనెసంచుల సరఫరాలో ఎటువంటి సమస్యలు లేకుండా నాణ్యమైన గోనెసంచుల రైతులకు అందించాలన్నారు.సమావేశంలో పాల్గొన్న రైస్ మిల్లర్స్ అసోషియేషన్ సభ్యులు, ట్రాన్స్ పోర్టర్లు, తదితరులు ధాన్యం సేకరణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కు చెప్పారు.సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, డిఎస్ఓ అబ్రహం,జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజరు శివరామమూర్తి,జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్ కె. హబీబ్ బాషా, ఉప రవాణా కమీషనరు షేక్ కరీం , డిసిఓ శ్రీనివాస్, డిసిఎంఎస్ బిఎం కృష్ణ మోహన్, ఎఫ్ సి ఐ డిఎం కె. పి . రెడ్డి, రైస్ మిల్లర్ల అసోషియేషన్ ప్రతినిధులు, ట్రాన్స్ పోర్ట్ అసోషియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికారులు అందరూ ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

**శాసన సభ్యులు రోషన్ కుమార్**

ప్రజా భూమి, కామవరపుకోట



కామవరపుకోట మండలం లో స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ హాజరయ్యారు మాట్లాడారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు అధికారులు మాట్లాడుతూ వారు చేస్తున్న పనులపై రిపోర్ట్ ఆరా తీశారు . ఆ తర్వాత శాసనసభ్యులు వారు ఇకనుంచి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులందరూ కూడా పూర్తి రిపోర్ట్ తో రావాలని ఆదేశించారు. కామవరపుకోట మండలంలో 110 టన్నులు యూరియా ఉందని అన్నారు. కొరత కూడా ఎక్కడ లేదని రైతులకు సరిపడినంత లభిస్తుందని తెలియజేశారు. ఏలూరు టు జంగారెడ్డిగూడెం రోడ్లు పరిస్థితి మెరుగుపడాలని త్వరలోనే రోడ్లన్నీ కూడా పూర్తి చేయించే బాధ్యత తీసుకుంటానని ఈ విషయం లొ చాలా భాద పడుతున్నాను అని తెలియజేసారు. కార్యక్రమం ముగింపు లొ 26 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 18 లక్షల 6 వేల రూపాయలు,చెక్కుల రూపంలో అందించారుఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు విజయలక్ష్మి అశోక శ్రీనివాసరావు, జడ్పిటిసి కడిమి రమేష్, రామవరపుకోట పంచాయతీ సర్పంచ్, ఎంపీడీవో కే సరళ కుమారి మండల వివిధ శాఖల అధికారులు, మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిడిల్ ఈస్ట్ వరల్డ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన శ్రీ తులసి సహస్ర

**51 నిమిషాల్లో 700 భగవద్గీత శ్లోకాలు తో వరల్డ్ రికార్డ్**

**మిడిల్ ఈస్ట్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన ఏలూరు బాలిక**

ఏలూరు ప్రజా భూమి ప్రతినిధి





అనితర సాధ్యమైన700 భగవద్గీత శ్లోకాలను కేవలం 51 నిమిషాలలో చెప్పి మిడిల్ ఈస్ట్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ అవార్డును ఏలూరు కు చెందిన మాచవరం శ్రీ తులసి సహస్ర సాధించారు. నాలుగు రోజుల క్రితం హైదరాబాదులో జరిగిన మిడిల్ ఈస్ట్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యూకే వారి వేడుకలలో ఏలూరు కి చెందిన మాచవరం శ్రీ తులసి సహస్రకు అవార్డును ఆ సంస్థ ప్రతినిధులు అందజేశారు. 12 సంవత్సరాల వయసులో సర్ సి .ఆర్ .రెడ్డి .పబ్లిక్ స్కూల్, ఏలూరు నందు8వ తరగతి చదువుతూ అనేక సభలలో భగవద్గీత శ్లోకాలు పఠిస్తూ ఎన్నో అభినందనలు, ఆశీర్వాదాలను అందుకొని ప్రపంచ రికార్డ్ స్థాయి అవార్డును అందుకోవటం పట్ల తులసి సహస్ర తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తులసి సహస్ర మాట్లాడుతూ ఇంత ఘనత సాధించడానికి తన గురువులు, తన తల్లిదండ్రులు మాచవరం సతీష్ కుమార్ శ్రీలక్ష్మి ల ప్రోత్సాహం కారణమని అన్నారు. చిన్నతనం నుంచి ఆధ్యాత్మిక శ్లోకాలు పద్యాలు, ఇష్టమని చిన్నతనంలోనే బాల వికాస్ ఆన్లైన్ క్లాసుల లో నారదోపనిషత్ ,గణపతి అధర్వో పనిషత్ నేర్చు కున్నట్లు తెలిపారు. ఏడవ తరగతి నుంచి భగవద్గీత నేర్చుకున్నానని తొలుత కొంత ఇబ్బంది అనిపించిన ఆ తర్వాత నుంచి ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో భగవద్గీత నేర్చుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తన మామయ్య 53 నిమిషాల్లో భగవద్గీత శ్లోకాలు చదివిన ప్రపంచ రికార్డు ఉందని దానిని అధిగమించేలా కృషి చేయాలని సూచించడంతో ఆ లక్ష్యంతో ప్రయత్నాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తాను చదువుకునే పాఠశాలలో ఉపాధ్యాయిని వేదాంతం విష్ణు ప్రియ టీచర్ ప్రోత్సాహంతో భగవద్గీతను పూర్తిగా నేర్చుకున్నట్లు తెలిపారు. తమ ఉపాధ్యాయిని విష్ణు ప్రియ హిందీ సంస్కృతం క్లాసులు చెబుతారని భగవద్గీత ప్రవచనాలు పలు ఆలయాలలోనూ చానల్స్ లోనుచెబుతారని వారు అందించిన ప్రోత్సాహంతోనే భగవద్గీతలోని శ్లోకాలను కంఠతా చేసినట్లు వివరించారు.పాఠశాలలో 700 శ్లోకాలు నేర్చుకునే వారికి ఉపాధ్యాయుని వేదాంతం విష్ణు ప్రియ శ్లోకాలను నేర్పుతారని తన కోసం ప్రత్యేకంగా కొంత సమయాన్ని కూడా కేటాయించి శ్లోకాలను నేర్చుకునేలా ప్రోత్సహించారని, నీవు మొత్తం శ్లోకాలు చెప్పగలవు అని ధైర్యం చెప్పి ప్రోత్సహించారని తమ ఉపాధ్యాయిని వేదాంతం విష్ణు ప్రియకు ధన్యవాదాలు తెలిపారు. రోజును ఐదు నుంచి 10 శ్లోకాలను నేర్చుకునే దాని నని పరీక్షల కారణంగా మొత్తం ఆరు నెలల సమయం తనకు పట్టినట్టు తెలిపారు. పరీక్షలకు సమయంలో ఎక్కువ టైం పాఠాలకు కేటాయించామని లేకపోతే మూడు నెలల్లోనే తాను పూర్తి చేయగలనని ధీమా తులసి సహస్ర వ్యక్తం చేశారు. తాను శ్లోకాలు నేర్చుకున్న తర్వాత శృంగేరి పీఠం ,దత్త పీఠం కంచి కామకోటి పీఠం లలో తన ప్రదర్శనను ఇచ్చినట్లు ఆ పీఠాల నుంచి అభినందనలు పొందినట్లు తెలిపారు. ఎన్నో జిల్లా రాష్ట్రస్థాయి పోటీలలో సైతం పాల్గొన్నట్లు తెలిపారు.పరీక్షల సమయంలో తన తల్లిదండ్రులు ఎంతో ప్రోత్సహించి సహకరించే వారిని తెలిపారు. తనకు ఐఏఎస్ కావాలన్నది లక్ష్యమని తెలిపిన తులసి సహస్ర తనకు డ్రాయింగ్ క్రాఫ్ట్ డెకరేషన్ ఐటమ్స్ ఇష్టమని వివరించారు. అతి చిన్న వయసులోనే పిట్ట కొంచెం కూత ఘనం అన్న చందాన, ప్రపంచ స్థాయి రికార్డు సాధించిన తులసి సహస్ర మరెన్నో అవార్డులను రివార్డులను సాధించి తను అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆశిద్దాం.

## క్షీరారాముడి దేవస్థానం లో నిత్య అన్నదానము కోసం విరాళం రూ. 1లక్ష అందజేత



ప్రజా భూమి ప్రతినిది, పాలకొల్లు

శ్రీ క్షీ రా రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగు నిత్య అన్నదానము, కాపవరం వాస్తవ్యులు పి.వెంకట నరసమ్మ ఒక లక్ష రూపాయలు విరాళముగా ఇచ్చియున్నారు. విరాళాని ఈఓ శ్రీనివాస్ రావు స్వీకరించి, దాతను అభినందించారు

## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి..

**ప్రభుత్వ సంక్షేమ పథకాల అంగన్వాడీలకు కూడా అమలు చేయాలి....**

**రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబిరాణి**




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడలోని టీచర్స్ హోం నందు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుభందం తొమ్మిదవ కాకినాడ జిల్లా మహాసభను జిల్లా అధ్యక్షురాలు దడాల పద్మ అంగన్వాడీ ఫెడరేషన్ జెండాను గురువారం ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జికి మరియు సీతారాం ఏచూరి తదితర అశువులుబాసిన అమరులకు నివాళులు అర్పిస్తూ సంతాపం తెలియజేసారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రవతి 3ఏళ్ల పోరాటాల కార్యకలాపాల నివేదికను, జమా ఖర్చులను మహాసభలో ప్రవేశపెట్టగా కాకినాడ జిల్లా అంగన్వాడీ 9 ప్రాజెక్టుల ప్రతినిధులు చర్చించి ఆమోదించారు.

ఈ మహాసభలకు అంగన్వాడి సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఈ బేబీ రాణి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వీరోచితంగా అంగన్వాడీలు చేసిన 42 రోజుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాసిచ్చిన హామీలను, కూటమి ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా అంగన్వాడీలకు ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26వేలు చెల్లించాలని, ప్రభుత్వ సంక్షేమ పధికాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కండిషనల్ అపోయింట్మెంట్ అంగన్వాడీలను %×జణూ% అధికారులు 2020 లో అందరిని కొనసాగించాలని అప్పటి ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా నోటిఫికేషన్ ఇవ్వడం మానుకోవాలని హితవుపలికారు. కూటమి ప్రభుత్వం అంగన్వాడీల ఐక్యతను విచ్చిన్నం చేయాలని ఉరుపేరు లేని సంఘాలను చర్చలకు పిలవడం, పోరాడే అంగన్వాడీలను అవమానించడమేనని అన్నారు. కుట్రలను తిప్పికొట్టడానికి, సమస్యలు పరిష్కరించుకోవడానికి అంగన్వాడీలు పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గుజరాత్ హై కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీలకు 1972 గ్రాడ్యుటి చట్టం ప్రకారం రాష్ట్రంలో కూడా గ్రాడ్యుటి, కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళలపై వేధింపులు అధికమయ్యాయని తక్షణం పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ మహాసభలో అంగన్వాడీలకు 26వేలు చెల్లించాలని, ఐ సి డి ఎస్ ని సంస్థాగతం చేసి 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని అమలు చేయాలనే తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.అనంతరం జిల్లా అధ్యక్షురాలిగా దడాల పద్మ, ప్రధాన కార్యదర్శిగా ఎరుబండి చంద్రవతి, కోశాధికారిగా గేదెల రామలక్ష్మి, 30 మందితో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు దువ్వ శేషాబాబ్జి, చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలకా రణమ, దారపురెడ్డి క్రాంతి, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, టి.రాజా, పలివేల వీరబాబు, రొంగల ఈశ్వరరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, భారతి, వేణి, నాగలక్ష్మి , ఉమా అంబేద్కర్ కోనసీమ జిల్లా అంగన్వాడీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి సౌహార్ద సందేశం అందించారు. జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎస్తేరు రాణి, దాడి బేబీ, చామంతి, జ్యోతి, బుల్లెమ్మ, లక్ష్మి, సావిత్రి, నాగమణి, ధనలక్ష్మి, మేరీ సమాధానం, రాజేశ్వరి మరియు 80 సెక్టార్ల నుండి నాయకులు హాజరయ్యారు.




## 20,21 తేదీల్లో అంబికా సంస్థల వ్యవస్థాపకులు ఆలపాటి రామచంద్రరావు జయంతి ఉత్సవాలు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.

అంబికా సంస్థలు,హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబికా సంస్థల వ్యవస్థాపకులు ఆలపాటి రామచంద్రరావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 20 21 తేదీల్లో ఏలూరు వై యం హెచ్ ఎ హాలులో ఆలపాటి రామచంద్రరావు సాహిత్య సంగీత మహోత్సవాలు రెండు రోజులు పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో అంబికా సంస్థల చైర్మన్ అంబికా కృష్ణ, వైఎంహెచ్ఏ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వర రావు, ఉపాధ్యక్షులు ఎంవీఎస్ నాగేశ్వరరావు కార్యక్రమాలపై ప్రసంగించారు. అంబికా కృష్ణ మాట్లాడుతూ అంబికా సంస్థల ఖ్యాతిని ఏలూరు నుంచి ప్రపంచానికి విస్తరించిన ఆలపాటి రామచంద్ర శత జయంతి ఉత్సవాలు కళ, సాంస్కృతిక రంగాలను ప్రోత్సహించడంలో భాగంగా స్థానిక వై ఎమ్ ఎస్ ఏ హాల్లో 20వ తేదీన ప్రముఖ సాహిత్య కళాకారులచే వద్దిపర్తి పద్మాకర్ నిర్వహణలో అష్టావధానాన్ని, సాయంత్రం సాహితీవేత్తలచే భువనవిజయ కార్యక్రమాన్ని, ఏర్పాటు చేశామని తెలియజేశారు.వై ఎం హెచ్ ఏ మేనేజ్మెంట్ కమిటీ ప్రధాన



కార్యదర్శి కేవీ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులు విచ్చేస్తారని,21వ తేదిన విద్యార్థిని విద్యార్థులకు యువతకు,రచయితలకు సాహిత్య కార్యక్రమం రాత సమీక్ష ఉంటుందని,తర్వాత సంగీత సమ్మేళనంలో భాగంగా చెన్నైకి చెందిన శ్రీ సాయి హేమంత్ కృష్ణ బృందం వారిచే నాసిక వేణునాదం, స్థానిక కళాకారులచే డాక్టర్ గుడిపాటి లలితా శర్మ నిర్వహణలో హేలాపురి సంగీత సౌరభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ,వైద్య విద్యాశాఖ మాత్యులు వై.సత్యకుమార్ యాదవ్ వస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వై ఎమ్ హెచ్ ఎ కార్యనిర్వాహక కమిటీ ఉపాధ్యక్షులు ఎల్ వెంకటేశ్వరరావు, మేనేజ్మెంట్ కమిటీ సహాయ కార్యదర్శి సిహెచ్ సాయి తేజ డాక్టర్ గుడిపాటి లలితా శర్మ,సహాయ కార్యదర్శి బొప్పన వెంకటరాజా,సభ్యులు బంకా ప్రసాద్,పిలగల కొండలరావు, కొమ్మన వెంకటరమణ, మారం అను పాల్గొన్నారు.

## శ్రీ సూర్యరాయ విద్య గ్రంథాలయంలో డి.ఎస్.పి. సివిల్స్ పోటీ పరీక్షలో క్వాలిఫై అయిన విద్యార్థులకు అభినందన సభ



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం పోటీ పరీక్షల విభాగం నుండి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ నియామకాల పరీక్షల ద్వారా పన్నెండు మంది విద్యార్థులు ఎంపికకాగా,మరియు పోలీస్ శాఖ నందు అయిదుగురు ఎంపిక అయినారు.వారందరికీ గ్రంథాలయం నందు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధ్యక్షులు బాదం ఉదయ సూర్యప్రకాష్ మాట్లాడుతూ మధ్య తరగతికి చెందిన విద్యార్థులకు అనేక మందికి ఏ విధమైన రుసుము వసూలు చేయకుండా, వసతి ఏర్పాటు చేసి అంతా ఉచితంగా చదుకోవడానికి పుస్తకాలు ఏర్పాటు చేశామని, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ భోజన వసతులు కల్పించామని,భవిష్యత్ లో ఇంకా ఎక్కువమంది ఉద్యోగాలు సంపాదించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యరాయ విద్య గ్రంథాలయ కార్యదర్శి కొండేపూడి శంకరరావు, సభ్యులు, వెన్నపు చక్రధర్, పెమ్మరాజు సత్య రామచంద్రరావు, మున్సిపల్ కౌన్సిలర్ అల్లవరపు నగేష్, కొమనాపల్లి అప్పారావు, కె వి వి ఎస్. ప్రసాద్, త టవర్తి సుబ్బారావు, లింగంపల్లి రవీంద్రబాబు, గట్టి శ్రీ కృష్ణ దేవరాయులు,కాగిత నాగేశ్వరావు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## తమ దీర్ఘకాల సమస్యల పరిష్కారం కోసం వీఆర్ఏల ధర్నా.






ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపుమేరకు వి ఆర్ ఎ లకు పే స్కేల్ అమలు చేయాలని అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వో అటెండర్ వాచ్మెన్ డ్రైవర్లుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్ఏ సంఘ సభ్యులు మాట్లాడుతూ తమ దీర్ఘకాల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపుమేరకు తాము కూడా ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. నామిని వీఆర్ఏలకు క్రమబద్ధీకరణ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ధర్నా అనంతరం మండల్ తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

## డ్రైనేజ్ సమస్య పరిష్కరించకపోతే రోడ్డు ఎక్కుతాం

### చంటి పిల్లలతో ఉన్నాం.. రక్షించండి వేడుకున్న ఎండిపేట గ్రామస్తులు



యు కొత్తపల్లి ప్రజా భూమి

యు కొత్తపల్లి మండలం అమీనాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఎండి పేట వీధిలో గత కొన్ని సంవత్సరాలుగా వర్షం నీరు డ్రైనేజీ లేక బయటికి వెళ్ళకపోవడంతో అక్కడ నివసిస్తున్న ప్రజలు నిరాశకు గురవుతున్నారు. నీరు నిల్వ ఉండడంతో దోమలు పాములు విష కీటకాలు వస్తున్నాయని చిన్న పిల్లలతో ఇక్కడ నివసిస్తున్నామని ఈ బాధ చూసి పంచాయతీ డ్రైనేజీకి వేయడానికి నిధులు మంజూరు చేస్తే కొంతమంది డ్రైనేజ్ వేయడానికి వీలులేదని ఆపుతున్నారని. ఈ సమస్యపై గురువారం ఉదయం మండల అభివృద్ధి అధికారి వారికి వారి యొక్క సమస్యను పరిష్కరించాలని వేడుకోగా త్వరలోనే ఈ సమస్య పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. దీంతో వారు మండల అభివృద్ధి అధికారి వారు మాటను విని ఆయన మాకు న్యాయం చేస్తారని ఆశతో ఉన్నామని వారు తెలిపారు. మండల అభివృద్ధి అధికారి కలిసిన వారిలో కాకాడ నరేష్.. ఏడిద జిన్నుబాబు. తోమ్మంద్రా భీమ అర్జున్ రావు . ఓసిపల్లి భూలోక. ముమ్మిడివరపు సుబ్బలక్ష్మి. మనోహరి. కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ గా ముదునూరి

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆత్రేయపురం – కోనసీమ తిరుమల గా ప్రసిద్ధి గాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ గా ఆత్రేయపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) ను నియమిస్తూ ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గా నియమించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే బండారు సత్యనందరావు కు, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టిన బాధ్యతను నిర్వర్తిస్తానని, దేవాలయ అభివృద్ధికి అందరిని కలుపుకొని పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ఆలయ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## కూటమి ప్రభుత్వంలో రైతే రాజు

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – కొత్తపేట నియోజక వర్గం రైతు విభాగం సమావేశం గురువారం సాయంత్రం రావులపాలెం టిడిపి పార్టీ క్యాంప్ కార్యాలయంలో తెలుగు రైతు అధ్యక్షుడు కాయల జగన్నాథం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ప్రోత్సహకాలు అందజేస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సమావేశం ద్వారా తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా సంవత్సరానికి రైతుకు 20వేల రూపాయలు కూటమి ప్రభుత్వం అందజేయడం ద్వారా ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడానికి చేస్తున్న కృషి పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతులకు సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉన్న వైసీపీ నేతలు, యూరియా కొరతంటూ అసత్య ప్రచారాలు చేసి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. జక్కంశెట్టి వెంకటరమణ, నెక్కంటి వెంకన్న, గుత్తుల శ్రీ రాములు, సఖినాల గణపతి, విత్తనాల వెంకటరత్నం, మద్దూరి సత్యనారాయణ, గనిశెట్టి శ్రీరామచంద్ర మూర్తి , మీసాల శ్రీను కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ పునః ప్రారంభించాలి

### మహిళా ఆవేదన దీక్షలో ఏపీఎన్ జి ఒ రాష్ట్ర అధ్యక్షులు ఆలపర్తి విద్యాసాగర్ డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఎలక్షన్ కోడ్ కారణంగా చివరి దశలో నిలిచిపోయిన కాంట్రాక్టు లెక్చరర్స్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ పునః ప్రారంభించాలని కోరుతూ 36 గంటలపాటు మహిళా కాంట్రాక్టు లెక్చరర్స్ చేపట్టిన ఆవేదన దీక్షా శిబిరాన్ని ఏపీ ఎన్ జి ఒ రాష్ట్ర అధ్యక్షులు ఆలపర్తి విద్యా సాగర్ గురువారం సందర్శించి తమ అసోసియేషన్ తరపున సంపూర్ణ మద్దత్తు తెలిపారు.ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ10,117 మంది కాంట్రాక్టు ఉద్యోగులు రెగ్యులరైజేషన్ కోసం గత ప్రభుత్వం యాక్ట్ 30 చేసి,114 జీవో ఇచ్చిందన్నారు.ఆ జీవో ని వెంటనే అమలు చేసి మిగిలిపోయిన ప్రభుత్వ డిగ్రీ,జూనియర్,పాలిటెక్నిక్ కాలేజీల్లో పనిచేసే కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ ని వెంటనే రెగ్యులరైజ్ చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆవేదన దీక్షలో కూర్చున్న కోలా రత్న కుమారి,కొప్పిశెట్టి లతారాణి,రొంపిచర్ల స్వాతి,మద్దాల దుర్గా మల్లేశ్వరి,ఎస్.లత లకు తమ నైతిక మద్దత్తు తెలియజేశారు.కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ జూనియర్ కాలేజీలో మే 2024 మరియు 2025 నెలలకి సంబందించిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.సిపిఎం రాష్ట్ర ప్రధాన వి.శ్రీనివాసరావు,జై భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జాడ శ్రావణ్ కుమార్,ఐద్వా కేంద్ర కమిటీ నాయకురాలు రమాదేవి,అంగన్ వాడి రాష్ట్ర అధ్యక్షురాలు సుబ్బారావమ్మ,,రైతు సంఘం రాష్ట్ర నాయకులు కేశవరావు,ఏపీ ఎన్ జీ వో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ,ఏపీటిఎఫ్ రాష్ట్ర నాయకులు బాను మూర్తి,పాండు రంగ వర ప్రసాద్,ఆమాద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు కృష్ణ మోహన్,హరి కృష్ణ,కంభ%శీ%పాటి కృష్ణ,ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు జగన్,అనిల్,పద్మ,ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర నాయకులు కుమారస్వామి,షణ్ముఖ్,మాధవ్ తదితరులు దీక్షా శిభిరాన్ని సందర్శించి తమ సంపూర్ణ మద్దత్తు తెలియజేశారు.చివరిగా సిఐటీయు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ దీక్ష చేసిన మహిళలకు నిమ్మరసం ఇచ్చిదీక్ష విరమింప జేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యమాల ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బి జె గాంధీ,సాయి రాజు,దాసరి రాజు,కామా శేషగిరి,ప్రభాకర్,ఓబయ్య,విజయభేరి,ఖాదర్ వల్లీ,రమేష్ బాబు,సుందరరావు,హాజరత్ చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## జె అన్నవరం గ్రామంలో వివిధ రకాలైన ఆరోగ్య సేవలు అందించిన వైద్యులు.

### డాక్టర్ సంతోష్ వినీల్ డాక్టర్ సిహెచ్ పవన్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభయాన్ కార్యక్రమం లో భాగంగా జె అన్నవరం పిహెచ్సి పరిధిలోని రెండవ రోజు కూడా గ్రామంలో 120 మంది మహిళలకు వివిధ రకాలైన ఆరోగ్య సేవలను నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. వైద్యులు కే సంతోష్ వినీల్, సిహెచ్ పవన్ కుమార్ వైద్య సేవలు అందించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్య కుమారి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు వివిధ రకాల పౌష్టిక ఆహారంలకు సంబంధించిన స్టాల్స్ ను ఏర్పాటు చేసి మహిళలకు పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీలు తమ ఆరోగ్య సమస్యలను బయటకు చెప్పుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ రెండవ తేదీ వరకు ప్రతి గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించునట్లు ఆయన తెలిపారు. కావున గ్రామీణ ప్రాంత మహిళలు తమ ఆరోగ్య సమస్యలను వైద్య లకు తెలియజేయవలసిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాజంకి కన్నారావు, కూటమి నాయకులు అలర్క్ రాజు, కాలారి శ్రీను, ఎంపీటీసీ కాలారి సత్యనారాయణ, కార్యదర్శి కారు వెంకటరమణ,వైద్య శాఖ సిబ్బంది సి హెచ్ ఓ పీ మాణిక్య కుమారి, హెల్త్ సూపర్వైజర్ టీ వీరన్న, మహిళ ఆరోగ్య పర్యవేక్షకురాలు కే దైవ కృప, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పిలు, ఆశాలు తదితరులున్నారు.

## రమణయ్యపేట జె.అన్నవరం ఆర్ అండ్ బి రహదారి మరమ్మతుల పనిని పరిశీలించిన ఆ శాఖ ఈ ఎన్ సి

### తూతూ మంత్రంగానే సాగుతున్న మారామత్తు పనులు





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం రమణయ్య పేట నుండి జే. అన్నవరం ఆర్ అండ్ బి రోడ్ నిర్మాణ జాప్యం గిరిజనానికి శాపంలా ఉంది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే సత్యప్రభా కృషి ఫలితం గా రోడ్ మరమ్మత్తు కి ఆర్ అండ్ బి శాఖ శ్రీకారం చుట్టింది .మరమత్తులు పనులు పరిశీలనకు ఉన్నత అధికార బృందం గురువారం విచ్చేశారు. ఆర్ అండ్ బి అధికారులు చీఫ్ ఇంజనీర్ తో సహా ఇతర ఇంజనీరింగ్ అధికారులు కూడా పాల్గొని చిద్రమైన ఆర్ అండ్ బి రోడ్ పై తాత్కాలికమరమ్మత్తులు చేస్తున్నట్టు పోటోలు కి మాత్రమే పరిమితమయ్యారు.ఉన్నత అధికారులు ఎందుకువచ్చినట్టు, ఏం చేయబోతున్నారు ఏ నిధులు నుంచి ఈ మారామాత్తులు చేపడుతున్నారనే వివరాలతో పాటు తదితర అంశాలపైమీడియా తో మాట్లాడే సాహసం చేయలేక పోయారు. ఈ మరామత్తుల వ్యవహారం పరిశీలిస్తే ప్రభుత్వ గ్రాండ్ ని దుర్వినియోగం చేస్తున్నట్లే కనిపిస్తుంది. పెద్ద గోతులు మాత్రమే పూడుస్తున్న అధికారులు ఆచంటనే ఉన్న చిన్న రోడ్లను కూడా సమాంతరంగా పూడ్చాలి కదా అని ప్రజలు ప్రశ్నిస్తే అధికారులు సమాధానం చెప్పలేకపోతున్నారు. ఈ ప్రాంత వాసులకు శాపంగా మారిన రమణయ్యపేట నుంచి జె.అన్నవరం 11 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారి గత 15 సంవత్సరాల నుండి కేవలం మరమ్మతుల పేరుతో లక్షలాది రూపాయలను ప్రభుత్వాలు కాంట్రాక్టర్ల జేబులను నింపుతున్నాయి అనే ఆరోపణలు రెండు జిల్లాలు వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఈ రహదారిని తాముండగా ఆర్ అండ్ బి శాఖ అధికారులు గానీ ప్రభుత్వ పెద్దలు గాని స్థానిక శాసనసభ్యులుగాని నిర్వహించలేరేమోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఈ ప్రాంతవాసులు వ్యాఖ్యానిస్తున్నారు.

## మెడికల్ కాలేజీలు పిపిపి విధానం రద్దు చేయాలి,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలి

### -పి డి ఎస్ యు విజృంభణ డిమాండ్

ప్రజా భూమి, సామర్లకోట




ఆంధ్రప్రదేశ్లో మెడికల్ కాలేజీలు పిపిపి విధానాన్ని రద్దు చేయాలని,అలాగే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు కాకినాడ జిల్లా సామర్లకోట గాంధీ బొమ్మ సెంటర్లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (విజృంభణ )ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు (వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో17మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్(పీపీపీ)విధానంలో ప్రైవేట్ వారికి అప్పచెప్పడాన్ని పి డి ఎస్ యు విజృంభణ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు. ఈ కాలేజీలు ప్రభుత్వ రంగంలో ఉంటే 2400 మెడికల్ సీట్లు వస్తాయని,ఈ సీట్లను కన్వీనర్ గారే కేటాయిస్తారని,ఈ 2400 సీట్లకు ఎస్సీ, ఎస్టీ బీసీలకు రిజర్వేషన్ ప్రాతిపదికన సీట్లు వస్తాయని ఆయన తెలిపారు. ఇదే పిపిపి కి వెళ్తే ప్రైవేట్ కాలేజీలతో సమానమని, ప్రైవేట్ కాలేజీలో 50% మాత్రమే కన్వీనర్ కోటా లో వస్తాయని,ఆ 50% సీట్లలో కూడా ఎవరికైతే రేషన్ కార్డు కలిగి ఉంటుందో లక్షల్లో ఫీజులు చెల్లించాలని, కాబట్టి సామాన్యులు ఈ విధానంలో మెడికల్ సీట్లు సంపాదించలేరని,దీనివల్ల సగం సీట్లకు మాత్రమే రిజర్వేషన్ కల్పిస్తారని ఆయన తెలిపారు. గతంలో వైయస్ జగన్ 10 కాలేజీలను సెల్ఫ్ ఫైనాన్స్ స్కిల్ కి ఇస్తానని అన్నారు కానీ అది కూడా ప్రమాదమే. అయితే ఇదే లోకేష్ ఇది కరెక్ట్ కాదని, ఇది వైద్య విద్యని ప్రమాదంలోకి నెట్టి వేస్తుందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధర్నా నిర్వహించడం జరిగిందని, అధికారంలోకి రాగానే ఈ విధానాన్ని రద్దు చేస్తానని కూడా చెప్పడం జరిగింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఈ పీపీపీ విధానాన్ని తీసుకొచ్చి వైద్య విద్యని ఇంకా ప్రమాదంలోకి నెట్టివేస్తుందని ఆయన విమర్శించారు.ఈ పి పి పి విధానం సూపర్ సిక్స్ లో భాగంగా వైద్య విద్యని వ్యాపారం చేసి,ఫీజుల రూపంలో దోపిడీ చేసే కార్పొరేట్లకు ఇచ్చే కొత్త పథకం అని ఆయన విమర్శించారు.అందుకే ఈ పీపీపీ విధానం రద్దు చేయాలని,మొత్తం సీట్లన్నీ ప్రభుత్వ చేతుల్లోనే ఉండాలని, కన్వీనర్ గారే కేటాయించాలని, మెరిట్ ప్రాతిపదికన అన్ని వర్గాల విద్యార్థులకు గవర్నమెంట్ పరంగా సీట్లు కేటాయించాలని,ఫీజులు వసూలు చేయకూడదని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏలు ధర్నా




యు.కొత్తపల్లి, ప్రజా భూమి

వీఆర్ఏ లుగా విధులు నిర్వహిస్తున్న వారి సమస్యలు పరిష్కరించాలని కొత్తపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేపట్టారు వీఆర్ఏలకు పే స్కేల్, ప్రమోషన్స్, అలాగే నామినీలకు వీఆర్ఏలుగా ఉద్యోగాలు కల్పించాలని అలాగే హర్హులైన వీఆర్ఏలకు అటెండర్, వాచ్మెన్, డ్రైవర్లుగా పదోన్నతి కల్పించాలని తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ధర్నా నిర్వహించడం జరుగుతుందని వీఆర్ఏలు తెలిపారు

## వైఎస్ జగన్మోహన్ రెడ్డినికలిసిన మలిరెడ్డి పాపారావు

ప్రజా భూమి గండేపల్లి.



మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైయస్ జగన్మోహన రెడ్డిని గురువారం తాడేపల్లి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వ కలిసిన గండేపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ పి నాయకంపల్లి గ్రామానికి చెందిన మలిరెడ్డి పాపారావు. ఈ సందర్భంగా ఆయన విడుదల తీసిన ప్రకటనలో మాట్లాడుతూ తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు భరోసా కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రతి గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా కృషి చేయాలని చెప్పినట్లు తెలిపారు. ఈయనతో పాటు నియోజకవర్గంలో పలువురు వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్ మోహన్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

## నేడే మాజీ ఎంపీ భరత్ ఆధ్వర్యంలో ఛలో మెడికల్ కాలేజీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

వైసిపి హయాంలో 17మెడికల్ కాలేజీలు తీసుకు రావడం, వాటిని కూటమి ప్రభుత్వం పిపిపి పేరుతొ ప్రైవేటు పరం చేయాలని చూస్తున్న నేపథ్యంలో మాజీ పార్లమెంట్ సభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో ఛలో మెడికల్ కాలేజీ కార్యక్రమం జరుగుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపడుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 8 గంటలకు రాజమండ్రి సిటీ క్వారీ మార్కెట్ సెంటర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పార్లమెంట్ భవన్ వద్ద నుండి మెడికల్ కాలేజి వరకు జరిగే శాంతియుత నిరసన ర్యాలీ జరుగుతుంది. కావున ఈ కార్యక్రమంలో నగర వైస్సార్సీపీ నాయకులు, వార్డ్ ఇంచార్జిలు, వార్డ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్లమెంట్ నియోజవర్గాల ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతూ వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ కార్యాలయం గురువారం విడుదల చేసింది.

## మండల వ్యవసాయ శాఖ అధికారి సుధా మాధురి ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై శిక్షణ కార్యక్రమం



ప్రజా భూమి కిర్లంపూడి

కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామంలో జాతీయ ఆహార భద్రత మరియు పోషకాహార మిషన్ (ఎన్ఎఫ్ఎస్ఎన్ఎమ్) పథకంలో భాగంగా రైతులకు పోషక చిరుధాన్యాలపై సామర్థ్యం నిర్మాణ శిక్షణ కార్యక్రమం ఏవో నాగం సుధామాధురి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా వనరుల కేంద్రం పెద్దాపురం ఏడీఏ మాలకొండయ్య మాట్లాడుతూ రాగుల సాగులో మెలుకువలు వాటి యొక్క ఉపయోగాలు గురుంచి రైతులకు వివరించారు.అలాగే ఎష్టిసి ఏవో సంజయ్ మాట్లాడుతూ చిరు ధాన్యాల సాగు చేయడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి వివరించారు.పెద్దాపురం ఏడిఏ దైవ కుమార్ మాట్లాడుతూ రైతులకు బయో ఫర్టిలైజర్స్ గురుంచి వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో ఆకుల సురేష్,విఏఏలు సునీత, మంజూష,రమ్య అధిక సంఖ్యలో గ్రామ రైతులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రామరెవిన్యూ సహాయకులధర్నా

ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట



కాకినాడజిల్లా జగ్గంపేట నియోజకవర్గం,జగ్గంపేట రెవిన్యూ కార్యాలయం ఆవరణలోజగ్గంపేట మండలానికి సంబంధించినఅన్ని గ్రామాల గ్రామసహాయకులు ధర్నా కార్యక్రమములో పాల్గొన్నారు. న్యాయమైనతమ కోర్కెలులను గతప్రభుత్వం పెడచెవిని పెడితే ప్రస్తుత ప్రభుత్వంకూడాపట్టించుకోవడం లేదని ధర్నానిర్వాక గ్రామ రెవిన్యూ సహాయకుల కాకినాడజిల్లాఅధ్యక్షులుసురేష్ తెలియ జేసారు.గతవై ఎస్ ఆర్ ప్రభుత్వం మానిరసనతెలిజేయకుండా బలవంతంగామా నోళ్ళునొక్కేసారని కూటమి ప్రభుత్వం మాసమస్యలను పరిష్కరిస్తామని ముందు మాట ఇచ్చి కాలయాపన చేస్తున్నారని సురేష్ తెలియ జేసారు. న్యాయమైనమాకోర్కెల్లో భాగంగా ఈసేఖలోగతంలో పనిచేస్తూమరణించినవారిస్తానంలోవారికుటుంబసభ్యులుపనిచేస్తున్నప్పటి కివారినిరెగ్యులర్ చేయలేదు.వారినితక్షణం రెగ్యులర్ చేయాలి. సంవత్సరాలు తరబడిచేస్తున్నామకుఎలాంటి పేస్కేల్సు అమలు చేయడంలేదని, ప్రక్కరాష్ట్రమైన తెలంగాణాఅర్హులైన విఆర్ఎలకు డ్రైవర్లు, ఎటెండర్లు, మెదలైన ప్రమోషన్లు ఇచ్చి పే స్కేలు అమలుచేసారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వంమాకూ అమలుచేయాలని కోరుతున్నామని సురేష్ తెలియజేసారు.ఈనెల18, 19వతేదీల్లోమండల రెవిన్యూ ఆఫీసులవద్ద, 20 నఆర్ డి వొ ఆఫిసులవద్ద,22న జిల్లా కలెక్టరుల ఆఫీసులవద్ద ధర్నాలు రాష్ట్రసంఘం పిలుపు మేరకు చేస్తామని సురేష్ తెలియజేసారు.

## స్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబిక



ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

నార్పల మండలంలోని దుర్గం గ్రామంలో గురువారంస్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, ఇంటి వద్దకు వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా కార్డులను అందజేయడం జరిగింది. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించి, చెరువుకు నీటిని నింపించే చర్యలు తీసుకునేలా ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అదేవిధంగా గ్రామంలో కొత్త ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ అహోబిలం లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని సందర్శించి, చారిటీ బోర్డు సభ్యుల అభ్యర్థన మేరకు నా వంతు సహకారం అందిస్తానని గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సమస్యలు వివరించగా, వాటిని పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలం వెంకట నరసానాయుడు, ఐటీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే శివానంద, నాగభూషణం, సోమశేఖర్, గ్రామ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ నాయకులు మంజునాథ, వెంకటేశ్వర రెడ్డి, రవికుమార్, బంధువుకు రాజా, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభం




ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

అనంతపురం నగరం గురువారం శ్రీనివాస్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్త్రీ ఆరోగ్యంగా ఉండాలని, అప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని, స్త్రీ సమాజంలో ఒక తల్లిగా, చెల్లిగా, కూతురిగా ఎంతో ముఖ్య భూమిక పోషిస్తూ ఉంటారని, అందుకే ఆమె ఆరోగ్యం ఎంతో ముఖ్యమని డాక్టర్ రోహిత్ నాయుడు తెలిపారు. జిల్లాలో ఉన్న అన్ని గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ, ఆరోగ్య ఉప కేంద్రాలలోనూ, కమ్యూనిటీ ఆసుపత్రులలో, ఏరియా ఆసుపత్రులలో 15 రోజుల పాటు మహిళలకు వైద్య పరీక్షల, వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని వైద్య శాఖలో అన్ని విభాగాలలో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్య సేవలు అందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యు పి హెచ్ సి శ్రీనివాస్ నగర్ స్టాఫ్ (ఎర్రనేల కొట్టాల వద్ద ఉన్న) స్టాఫ్ నర్సులు ప్రీతి, అరుణ, డి ఈ ఓ సురేష్, ల్యాబ్ టెక్నీషియన్ రాజా గణేష్, ఎల్ జి ఎస్ ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూతన బార్ పాలసీలో దరఖాస్తుల పరిశీలన

ప్రజాభూమి, అనంతపురము



నూతన బార్ పాలసీలో భాగంగా రెండవ దఫా రీ నోటిఫికేషన్ మేరకు 9 బార్లకు నోటిఫికేషన్ ఇవ్వగా రెండు బార్లకు సంబంధించి మాత్రమే దరఖాస్తులు రావడం జరిగింది. సదరు కళ్యాణదుర్గం, గుత్తిలో రెండు బార్లకు అభ్యర్థి ఎంపికకు లాటరీ పద్ధతిలో జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ అనంతపురము కార్యాలయంలో నేటి గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆధ్వర్యంలో పారదర్శకంగా దరఖాస్తుదారుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లాటరీ పద్ధతిలో ఎంపికైన వారికి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామమోహన్ రెడ్డి, సిబ్బంది, లాటరీ దరఖాస్తు దారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వేలను సకాలంలో పూర్తి చేయండి

ప్రజాభూమి, ముదిగుబ్బ



ప్రభుత్వం సూచిస్తున్న సర్వేలను ఎప్పటికప్పుడు సకాలంలో పూర్తి చేసి పంపాలని తహశిల్దార్ నారాయణస్వామి వీఆర్వోలకు సూచించారు. గురువారం తన కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహిస్తూ పలు అంశాలపై దిశ నిర్దేశాలు సూచించారు. 25వ తేదీ లోగా సుమోటో అప్లికేషన్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. పిజిఆర్ఎస్ హౌస్ సైట్స్ వెరిఫికేషన్ ఫీల్డ్ కు వెళ్లి సమగ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. ఫ్యామిలీ నెంబర్ ద్రౌపత్రాల మంజూరులో జాగ్రత్తగా ఉండాలన్నారు. మండలంలోని 27 రెవెన్యూ గ్రామాల్లో స్వామిత్ర (రెవెన్యూ పొలం బౌండరీ గుర్తింపు) 26 పూర్తి కాగా కొండగట్టుపల్లి రెవెన్యూ పొలం బౌండరీ గుర్తింపు జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వోలు శ్రీధర్ రెడ్డి, భరద్వాజ్, పోతలయ్య, వీరయ్య, నల్లప్ప ఉన్నారు.

## రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు అందుబాటులో ఉండాలి- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలను క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేసే విధంగా విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యూరియా పంపిణీకి సంబంధించి అవసరం ఉన్న చోట తప్పకుండా సరఫరా చేసి పంపిణీ చేయాలన్నారు. ఐఎఫ్ఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ లో, భౌతిక నిల్వలకు తేడా లేకుండా యూరియా పంపిణీని మానిటర్ చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని, మార్క్ఫెడ్ డిఎంని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వచ్చే బుధవారంలోపు ఆన్లైన్ నివేదిక అందించేలా చూడాలని, యూరియా పంపిణీకి సంబంధించిన నివేదిక రోజు అందించాలన్నారు. ఉపయోగమున్నచోట యూరియా ఔట్రిచ్ క్యాంపెయిన్ చేయించాలని, ఈ క్యాంపెయిన్ కి ఎక్కువ రైతులు వచ్చేలా చూడాలని, దీనిపై మానిటర్ ఎప్పటికప్పుడు జరగాలన్నారు. మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ ఆర్టికల్చర్ (ఎంఐడిహెచ్) కింద పెండింగ్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని, ఈ కార్యక్రమం కింద ఉద్యాన శాఖ, మార్కెటింగ్ అధికారులు కలిసికట్టుగా పని చేయాలని, ప్రణాళిక తయారు చేసుకుని ప్రైవేట్ డీలర్లతో రైతులను కలిపేలా చూడాలన్నారు. యూరియా అవుట్ రీచ్, ఆయా శాఖల పరిధిలో జరిగే ఇతర కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందులో ప్రతిక్షేత్ర స్థాయి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, ప్రతి కార్యక్రమం గురించి వివరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, మార్కెటింగ్ ఏడి రాఘవేంద్ర కుమార్, డిసిఓ అరుణ కుమారి, సిరికల్చర్ ఏడి విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి, ఫిషరీస్ ఎడి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న లేపాక్షి ఆలయం

ప్రజా భూమి, లేపాక్షి



శిల్పకళారామంగా ప్రసిద్ధి పొందిన లేపాక్షి వీరభద్రాలయం శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతోంది. ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో ఈనెల 22 నుండి 11 రోజులపాటు శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. అందులో భాగంగా గురువారం ఆలయ శుద్ధి ప్రారంభమైంది. ఆలయాన్ని పూర్తిగా శుభ్రం చేయడం ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ వీరభద్ర స్వామి, దుర్గాదేవి గర్భాలయాలను తోటి అర్చకులతో శుభ్రం చేయించారు. పలువురు ఆలయాన్ని శుభ్రం చేసే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. గత ఏడాది కంటే ఈ ఏడాది శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ తెలిపారు.

## ఆర్డీటీ పరిరక్షణకు ప్రజా ఉద్యమం

### ఆర్డిటి రెన్యువల్ పై స్పందించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తాం

### వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాభూమి, అనంతపురము



ఆర్డీటీ సంస్థ రాజకీయాలు, మతాలు, కులాలకు అతీతంగా స్వచ్ఛందంగా సేవలు అందిస్తోందని, దేశంలోనే అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాల్లో ఆర్డీటీ సేవలు ఎనలేనివని, అలాంటి ఆర్డీటీ పరిరక్షణకు ప్రజా ఉద్యమం ఆవశ్యమని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్య, వైద్యం, క్రీడ రంగాలతో పాటు పేదరికం రూపుమాపేందుకు ఆర్డీటీ కృషి చేస్తోందనీ, ప్రభుత్వానికి సమాంతరంగా సేవలు అందిస్తున్న ఆర్డీటీ కేంద్ర ప్రభుత్వ తీరుతో ఉనికి కోల్పోయే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్డీటీకి మతం బూచి చూపి దేశం నుంచి వెళ్లిపోయేలా చూస్తున్నారని, విదేశీ నిధులు రాకుండా అడ్డుకుని ఆర్డీటీ సేవలు అందించలేని పరిస్థితికి తెచ్చారన్నారు. "ఆర్డీటీ మూత పడుతుందని ప్రజల్లో భయాందోళన ఉంది. ఎంతో మంది నిరుపేదలకు ఆర్డీటీ చేయూత ఇచ్చింది. మహిళా సాధికారతకు కృషి చేసింది. బత్తలపల్లి, కణేకల్లు, కళ్యాణదుర్గంలో ఆర్డీటీ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రిలో ఏటా 8.50 లక్షల మందికి వైద్య సేవలు అందుతున్నాయి. కోవిడ్ వంటి పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఆర్డీటీ సంస్థ మార్గదర్శకంగా నిలిచింది. ఎంతో ఎఫెక్టివ్‌గా పని చేసింది. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, రాజకీయా పార్టీలు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదు" అని అనంత వెంకట్రామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్డీటీ సంస్థ సేవలు, ఆవశ్యకతపై ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశానని, జిల్లా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరామని తెలిపారు. సీఎం చంద్రబాబుపై ఒత్తిడి తీసుకు రావాలని విన్నవించానని, అయినా ఫలితం శూన్యమన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కూడా గతంలో ఆర్డీటీతో చర్చించారని, అయినా ఫలితం లేకపోయిందని పేర్కొన్నారు. "ఈ ఏడాది సెప్టెంబర్ నెలలోగా ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ కాకుంటే ఆర్డీటీ మూసివేసే పరిస్థితి వస్తుంది. ఆర్డీటీ విషయంలో ప్రజల్లో ఎంత ఆందోళన ఉందో ఇటీవల అనంతపురంలో జరిగిన నిరసనే నిదర్శనం.గత ఎన్నికల సమయంలో నారా లోకేష్ పాదయాత్ర చేస్తూ ఆర్డీటీ ప్రతినిధులను కలిసి ఆర్డీటీకి సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలైనా పట్టించుకోలేదు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. చంద్రబాబు మద్దతు లేకపోతే ఎన్డీయే అధికారంలో ఉండదని టీడీపీ నాయకులే చెబుతున్నారు. చంద్రబాబుకు సొంత ప్రయోజనాలు తప్పితే ఆర్డీటీ విషయం పట్టడం లేదా? ఆర్డీటీపై లక్షలాది మంది ఆధారపడి ఉన్నారన్న విషయం ఎందుకు తెలుసుకోలేకపోతున్నారు?ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయించే విషయంలో సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపాలి.ఆర్డీటీ పరిరక్షణ కోసం గతంలోనే కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తలారి రంగయ్య నాయకత్వంలో బైక్ ర్యాలీ, పాదయాత్రలు చేశాం" అన్నారు. " ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు సీఎం చంద్రబాబుతో మాట్లాడి ఆర్డీటీ సేవలు కొనసాగేలా చూడాలి. అవసరమైతే అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపండి. కేంద్రం కూడా ఆర్డీటీ సేవలు గుర్తించాలని కోరుతున్నాం. లేకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తాం. ప్రభుత్వాలు దిగిరాకపోతే అందరినీ కలుపుకుని ప్రజా ఉద్యమం నిర్మించి ప్రభుత్వం మెడలు వంచుతాం" అని అనంత వెంకట్రామిరెడ్డి హెచ్చరించారు. కలెక్టర్లు, ఎస్పీలతో ఇటీవల సమీక్షలు చేసిన చంద్రబాబు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని సూచించారని, మరి తాడిపత్రిలో ఏం జరుగుతోందో చంద్రబాబుకు తెలియదా? అని ప్రశ్నించారు. తాడిపత్రిలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై న్యాయపరంగా ముందుకెళ్తామని అనంత వెంకట్రాంరెడ్డి తెలిపారు.

## పులమితి రోడ్డు, లక్ష్మీపురం వార్డు పర్యటనలో చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా గురువారం మున్సిపల్ పరిధిలోని పులమతి రోడ్డు, లక్ష్మీపురం లలో అధికారులతో పాటు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త పావులూరి శ్రీనివాస్ రావుల తో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా వారు పులమితి రోడ్డు, లక్ష్మీపురం వీధి వీధి తిరిగి రహదారులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, నీటి సమస్య తదితర వాటిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, త్వరలోనే నూతనంగా రహదారులు ఏర్పాటు చేయడంతో పాటు మురికి కాలువలను నిర్మించడం జరుగుతుందన్నారు. దీనికి తోడు నీటి సమస్యను దీనికి తోడు నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించి అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలను ఏర్పాటు చేయిస్తామన్నారు. అయితే చాలా చోట్ల కాలువల పైన అక్రమ కట్టడాల ఉండడం వలన కాలువలోని నీరు అక్కడిక్కడే నిలిచిపోయి కాలువ నీరు రహదారుల పైకి రావడం వలన ప్రజలందరూ అనారోగ్యానికి గురవుతున్నారని, అక్రమ కట్టడాలను తొలగిస్తే కాలువలోని సిల్ట్ ను తొలగిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ దుర్గా మంజుల, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, లింగప్ప, ఐటిడిపి శ్రీనివాసులు, సునీల్, టైలర్ గంగాధర్, దుర్గా నాని, మల్లికార్జున, రఫీక్, శివ గోవింద, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ ప్రతినిధులకు ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పేట వెంకటరమణ స్వామి దేవాలయం నూతన కమిటీ ప్రతినిధులను గురువారం మహర్షి వాల్మీకి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల పేట వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులుగా భగీరథ నవీన్ తో పాటు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో మహర్షి వాల్మీకి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ తదితర సభ్యులను సన్మానించి దేవాలయ పురోభివృద్ధికి అన్ని విధాలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయానికి విరాళం ఇచ్చిన పట్టణ ప్రముఖులు

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణములోని శాంతినగర్ మూడవ వార్డులో గల శ్రీ అభీష్టం చౌడేశ్వరి దేవి ఆలయమునకు పట్టణంలోని పట్టణ ప్రముఖులు బీరే కేశవ 20వేల రూపాయలు,జిల్లా భావని పదివేల రూపాయలు విరాళంగా అందించారు.ఈ సందర్భంగా గుడి కమిటీ గూడూరు గోపి చింతా పెద్ద మునిస్వామి, పోలా లక్ష్మీ రంగయ్య,బలం జనార్ధన,మద్దన ఓబులేషు, గోపాలు,చింతా భాస్కర్,జీలకర్ర కృష్ణ,దాసరి నాగేంద్ర,మద్దెన మోహన,మూడవ ఇంచార్జ్ మేకల లోకేష్,దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. దాతలు మాట్లాడుతూ, ఆలయానికి తమ వంతు తరుపున విరాళం ఇవ్వడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు.ప్రతి వ్యక్తి దాన గుణమును అలవర్చుకోవాలని తెలిపారు.

## ముదిగుబ్బలో విషాదం...డెంగ్యూ జ్వరంతో విద్యార్థి మృతి

ప్రజాభూమి, ముదిగుబ్బ




ముదిగుబ్బ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న షేక్ మొహమ్మద్ సాహిత్ (13) జ్వరంతో బాధపడుతూ మృతి చెందాడు. గురువారం పాఠశాల ప్రార్థన సమయంలో విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది బాలుడికి నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రాఘవ, బోధన, బోధనేతర సిబ్బంది షాహిద్ ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. విద్యార్థి తండ్రి బాబ్జాన్ మాట్లాడుతూ.. చేతివృత్తితో కష్టపడుతూ జీవనం సాగిస్తున్న తాను అల్లారు ముద్దుగా పెంచుతూ ఇంటి సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివించుకునే వారమన్నారు. గడిచిన నెల నుండి తన కొడుకు జ్వరంతో బాధపడుతున్నాడని, స్థానికంగా చికిత్సలు చేయించిన నయం కాలేదన్నారు. పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రులలోనూ చికిత్సలు తీసుకున్న నయం కాలేదని చివరకు తమ కుటుంబానికి తీరని విషాదం మిగిలిందని మదనపడ్డాడు.

## గ్రామ రెవెన్యూ సహాయకుల ఆందోళన



ప్రజాభూమి, ముదిగుబ్బ

రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపుమేరకు ముదిగుబ్బ తహశిల్దార్ కార్యాలయం ముందు గురువారం మండలంలో పనిచేస్తున్న వీఆర్ఏలు ఆందోళన నిర్వహించారు. మండల రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులు ఓబులపతి ఆధ్వర్యంలో బైఠాయించగా సిపిఐ పార్టీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు. వీఆర్ఏల ప్రధాన సమస్యలైన పే స్కేల్ అమలు చేయాలని, నామినీలను వీఆర్ఏలుగా నియమించాలని, అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వో లగా ప్రమోషన్లు కల్పించాలని, కారుణ్య నియామకాలు వంటి సమస్యలను పరిష్కారం చేయాలన్న డిమాండ్లు తో కూడిన వినతి పత్రాన్ని మండల సిపిఐ నాయకులతో కలిసి తహశిల్దార్ నారాయణస్వామికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులు ఓబుల పత్తి తో పాటు ఆలమూరు ప్రసాదు, విజయ్ కుమార్, శ్రీనివాసులు, రామకృష్ణ, శిక్షావలి, కోనయ్య, బాలస్వామి, రామ సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో హోమ్ లో ఫ్రెండ్స్ షటిల్ టోర్నమెంట్ నిర్వహణ

### ఎన్జీవో హోం అధ్యక్షులు పెనుబోలు శంకర్

### బిజెపి జిల్లా అధ్యక్షులు డోల రాజారెడ్డి

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణంలోని ఎన్జీవో హోం లో ఈనెల 26వ తేదీ నుండి 28వ తేదీ వరకు మూడు రోజులు పాటు ఫ్రెండ్స్ సెటిల్ టోర్నమెంట్లు నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి,ఎన్జీవో హోం అధ్యక్షులు పెనుబోలు శంకర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ,భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున ధర్మవరం నియోజకవర్గంలో ఉన్నటువంటి షటిల్ క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.ఈ టోర్నీలో పాల్గొని ప్రతి ఒక్కరికి మూడు రోజులు పాటు ఉదయం టిఫిన్ సౌకర్యం కల్పిస్తానని తెలిపారు.ఈ టోర్నీలో పాల్గొనే జట్లు ఎంట్రీ ఫీజు 300/- రూ ఈనెల 24వ తేదీ లోపు చెల్లించాలన్నారు. ఈ టోర్నమెంట్ ఉదయం 6.గంటల నుంచి సాయంకాలం 4.గంటల వరకు నిర్వహించబడును అని తెలిపారు.విజేతలకు సత్యసాయి జిల్లా బిజెపి జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి అన్ని బహుమతులు విరాళంగా అందజేస్తున్నారు అన్నారు. మొదటి బహుమతి :10,000/-,రెండవ బహుమతి : 7,000/-,మూడవ బహుమతి :5,000/-,నాలుగవ బహుమతి:3,000/-నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు.

## కళాశాల విద్యార్థుల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా డా. పసుపులేటి శంకర్

ప్రజాభూమి ఒంటిమిట్ట:



కడప నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో నేడు శుక్రవారం ఉదయం జరగనున్న కళాశాల విద్యార్థుల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా - కడప జిల్లా శాఖ ఏర్పాటు చేసింది ఈ అవగాహన సదస్సులో విద్యార్థులకు తెలుగు భాష మహాత్మ్యం, జాతీయ సమైక్యత, సైబర్ నేరాల అపాయాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, మానవ హక్కులపై అవగాహన కల్పించబడనుంది ఈ సందర్భంగా కౌన్సిల్ కడప జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డేవిడ్ కళ్యాణ్ రాజ్ మాట్లాడుతూ, “తరం మారుతున్న వేళ యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించే ఉద్దేశంతో ఈ సదస్సును నిర్వహిస్తు న్నాము,” అని తెలిపారు ఈ కార్యక్రమంలో పలు ప్రముఖుల పాల్గొననున్నారు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవీంద్రనాథ్ కడప జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ రాజంపేట అన్నమాచార్య పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సమతా నాయుడు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాతీయ చైర్మన్ డా. టి. ప్రసన్న కుమార్ అమ్మ మహిళా జాతీయ చైర్మన్ మాలతి తదితరులు ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించే దిశగా నిలిచే అవకాశం ఉందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

## నర్వకాటిపల్లిలో స్వస్త్ నారీ - సశక్త పరివార్ కార్యక్రమం




ప్రజా భూమి ఒంటిమిట్ట:

నర్వకాటిపల్లి గ్రామంలో ఈరోజు ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ భావన, గ్రామ సర్పంచ్ శ్రీమతి ఎం. లక్ష్మీనరసమ్మ గారి ఆధ్వర్యంలో “స్వస్త్ నారీ - సశక్త పరివార్” కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ ఆరోగ్య శిబిరంలో చిన్నపిల్లలకు టీకాలు (వాక్సినేషన్), గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు, అలాగే పంటి, కంటి పరీక్షలు, బీపీ, షుగర్ మరియు కాన్సర్ స్క్రీనింగ్ చేయడం జరిగింది. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఆరోగ్య సదుపాయాలను వినియోగించుకున్నారు ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ గారు గర్భిణీ స్త్రీలకు పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలపై విస్తృతంగా వివరించారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఆరోగ్య కేంద్ర సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామస్థుల ఆరోగ్యభద్రత దృష్ట్యా ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### విద్యార్థులతో ప్రమాణం చేయించిన మున్సిపల్ కమిషనర్ రాముడు




ప్రజాభూమి, పులివెందుల

ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవా లని మున్సిపల్ కమిషనర్ రాముడు అన్నారు. గురువారం పట్టణంలోని నివేదిత విద్యాశాలలో మునిసిపల్ కమిషనర్ రాముడు ఆధ్వర్యంలో గురువారం భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన స్వచ్ఛోత్సవం 2025 లో భాగంగా విద్యార్థుల చేత స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంద ర్భంగా పాఠశాల విద్యార్థుల కు పరిసరాల పరిశుభ్రత, ప్రకృతి వనరుల సద్వినియోగం, నిషే ధిత ప్లాస్టిక్ వాడకంవల్ల కలిగే అనర్థాలపై అవగా హన కల్పించడం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా ను కలిసిన వైకాపా నాయకులు

ప్రజాభూమి, పులివెందుల

విజయవాడ నుండి పులివెందుల మీదుగా పెనుగొండకు వెళ్తున్న వైయస్సార్సీపి యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజాను గురువారం పులివెందుల వైకాపాపార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, నూర్ భాషా రాష్ట్ర అధ్యక్షుడు ఓ రసూల్, కౌన్సిలర్ కోడి రమణ, లింగాల మండల వైఎస్ఆర్సీపీ నాయకుడు అంబక పల్లె బాబు రెడ్డి, చిన్నకుడాలా సర్పంచ్ నాగేంద్ర, రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగుల వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి కుప్పాల శ్రీరామ్ , కాపు సంఘం నాయకులు ఐటిఐ సాయి, కొంగనపల్లి మురళి, ఐటిఐ ఆంజనేయులు, తోటం శెట్టి హరి,దాసరి కార్తీక్, విజయ్, శ్రీనివాసులు, ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి దుష్షాల్వాతో సత్కరిం చారు. ఈ సందర్భంగా వారితో ఆయన పులివెందు ల సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. జరుగుబోయే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాల ని రాబోయే రోజులు మళ్లీ మనవేనని వారికి తెలిపారు. ఈ సందర్భంగా వారితో కలిసి తేనేటి విందులో పాల్గొన్నారు.



## సిద్ధాంతాల కోసం జీవించిన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి

### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, గుజ్జుల ఈశ్వరయ్య.

ప్రజా భూమి,కడప సిటీ :



కడప ప్రెస్ క్లబ్లో గురువారంభారత కమ్యూనిస్టు పార్టీ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షతన జరిగిన సురవరం సుధాకర్ రెడ్డి సంస్కరణ సభలో డాక్టర్ నరి రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ పైసల కోసం ,పదవుల కోసం కాకుండా సిద్ధాంతాల కోసం జీవించిన నాయకుడు స్వర్గీ య సురవరం సుధాకర్ రెడ్డి అని ఆయన కొనియాడారు. స్వర్గీయ సురవరం సుధాకర్ రెడ్డినీతికి ,నిజాయితీకి ,నిర్భీతికి నిలువుటద్దం అన్నారు. విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి అంచ లంచలుగా ఎదిగి భారత క మ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధా న కార్యదర్శిగా ఎదిగాడు అన్న రు. సుధాకర్ రెడ్డి అసలైన రై తుబిడ్డ .రైతుల సమస్యల కో సం,వ్యవసాయ కార్మికుల స సమస్యల కోసం నిరంతరము పోరాడేవారు. మరణానంతరం తన కళ్లను ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి ,తన శరీరాన్ని గాం ధీ మెడికల్ కాలేజీకి దానం చేసిన దానకర్ణుడు సుధాకర్ రెడ్డి అని తులసి రెడ్డి స్లాగ్గించారు. సుధాకర్ రెడ్డి పేరుతో రాజ కీయ పాఠశాల ఏర్పాటు కోసం ప్రొఫెసర్ చేకూరి నరసింహారా వు ,డాక్టర్ సమతా దంపతులు కోటి రూపాయలు విరాళంగా ప్రకటించడం సుధాకర్ రెడ్డి గోప్పతనానికి నిదర్శనం అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ రా ష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈశ్వరయ్య మాట్లాడుతూ బ షీర్బాగ్ విద్యుత్ ఉద్యమంలో సురవరం సుధాకర్ రెడ్డి పాత్ర చిరస్మరణీయం అన్నారు. ఉ పాధి హామీ పథకం అమలులో ఆయన పాత్ర కీలకమన్నారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం కడప జిల్లా కార్యదర్శి చంద్రశే ఖర్,ఆమ్ ఆద్మీ పార్టీ నాయకు డుశ్రీనివాసులు,లోక్సత్తానాయడు శ్రీకృష్ణ,జనసేననాయకుడు విష్ణు సాయి ,జనవిజ్ఞాన వేదిక నాయకుడువిశ్వనాథ్ ,గోపాల్ ,కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ గౌడ్,మల్లెంవిజయభాస్కర్ ,అశోక్ రెడ్డి ,సుబ్బారెడ్డి ,ఏకాదశి రెడ్డి,సిరాజుద్దీన్,పాల్ సుధాకర్,ఉత్తన్న,ఐచర్ రమణ, చెన్నకే శవ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

### ప్రజాదర్బార్ లో బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. గురువారం ఆయన టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదానంగా విని, వారిచ్చిన అర్జీలనుస్వీకరించారు. ప్రజలతో మమే కమై వారి సమస్యలను విని సంబంధిత అధికారు లతో చరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారాని కి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నా రు. ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తా అన్నారు. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు. తొందర్లో నిరుద్యోగ భృతి కూడా ఇచ్చేం దుకు ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. ఎన్నిక లకు ముందు ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఎర్రబల్లె చెరువుకు నీళ్లు రావడం తో రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడాకారులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

### - టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలంటే ప్రతి విద్యార్థి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉర్దూ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం సంతోషకరమని చెప్పారు. చదువులో, ఆటలలో ప్రతి విద్యార్థిని ముందు ఉండాలని సూచించారు. ఉర్దూ పాఠశాలకు ఆట స్థలం లేకపోయిన 5 మంది విద్యార్థులు ఆటలలో రాణించడం సంతోషకరమని చెప్పారు. జీవితంలో చదువుతో పాటు క్రీడలు కూడ ముఖ్యమని అన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని తెలిపారు. పట్టుదల, లక్ష్యం, అంకితభావం ఉండాలని సూచించారు. క్రీడల్లో రాణించడం వలన ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. అలాగే టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు రెండవ స్థానంలో రాణించడం సంతోషకరమని చెప్పారు. అనంతరం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన బిందు మాధవి, మన్సూర్, నూరుల్లా, ఉమర్, ఆర్తికాలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, జబిబుల్లా, పీరా సాహెబ్, వేమా కుమార్, రఫీ, ఉర్దూ పాఠశాల హెచ్ఎం ప్రసాద్, పిఇటి షాహీన్ లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకాపా నుండి టిడిపిలోకి చేరిక

### పార్టీలో చేరిన వారికి కండువాలు వేసిన బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని నగిరిగుట్ట నీళ్ల ట్యాంకి సమీపంలో శంకరప్ప తో కలిసి 10 కుటుంబాలు వైకాపా నుండి టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పులివెందుల టిడిపి నియోజ కవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందుగా శంకరప్ప కుటుంబ సభ్యులు బీటెక్ రవి, మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి, హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, నల్లగారి భాస్కర్ రెడ్డి , గంగాధర్ రెడ్డిలను వారు దుశ్శాల వాలతో పూలహారాలతో సత్కరించారు. ఈ సంద ర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చినది. సూపర్ సిక్స్ హామీలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో పులివెందులలో పేద ప్రజలకు ఇల్లు కూడా ఇవ్వలే కపోవడం జరిగిందన్నారు. జడ్పిటిసి ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు కృష్ణా జలాలను ఎర్రబల్లి చెరువుకు తెప్పించిన ఘనత బీటెక్ రవి అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చ ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. అంతకుముందుగా వారు ఏర్పాటు చేసిన కేకును నాయకులు కట్ చేసి వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన జగన్

### జగన్ పాలనలో పేద ప్రజలకు అన్యాయం-పులివెందుల ప్రజలకు హామీ ఇచ్చిన బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నమ్ముకున్న పులివెందుల ప్రజలను మోసం చేశాడని, ప్రజల సమస్యలను గాలికి వదిలేశాడని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి )ఆరోపించారు. గురు వారం ఆయన పట్టణంలోని జగనన్న కాలనీలోని పూర్తికాని గృహాలను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రజల సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్లకుండా ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు అనే సాకుతో పులివెందు ల ప్రజల సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేశాడన్నారు. ఎమ్మెల్యే హోదాలో అయిన పులివెందుల ప్రజల సమస్యలు పట్టనప్పుడు ఆ ఎమ్మెల్యే హోదా ఎందుకు వెంటనే రాజీనామా చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం పేరుకే జగన్నన్న కాలనీలు ఏర్పాటు చేసి, ప్రజలకు సరైన సౌకర్యాలు అందించకుండా వదిలేశారని, ప్రజలకు ఇల్లు నిర్మిస్తామని చెప్పి ఓ టి ఎస్ పేరుతో ప్రతి కుటుంబం నుండి 35,000



రూపాయలు వసూలు చేసి ప్రజలను దోచుకున్నార న్నారు. నమ్ముకున్న పులివెందుల ప్రజలను మోసం చేయడం దారుణం అన్నారు. గత ప్రభుత్వంలో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి కి చెందిన కంపెనీకి ఇల్లు నిర్మించాలని అప్పజెప్పార న్నారు. ఇల్లు నిర్మాణాలు కనీసం 25% కూడా పూర్తి చేయకుండా, మరలా ప్రజలతో 35 వేల రూపాయ లు ముక్కు పిండి వసూలు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం పోయిన తర్వాత ఇక్కడ ఉన్న మెటీరి యల్ అంత ఎత్తుకొని కాంట్రాక్టర్లు ఎత్తుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలోవైసీపీ పూర్తి చేయని ఈ ఇళ్లను పూర్తిచేసి, బాధితులందరికీ న్యాయంజరిగేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుం దని, ప్రజలకు గౌరవప్రదమైన జీవనం అందించడ మే మా ధ్యేయం అని బీటెక్ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ చైర్మన్ మహబూబ్ బాషా, మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్ యాదవ్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హౌ టు క్రాక్ యువర్ ఫస్ట్ జాబ్ అనే అంశంపై ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు అవగాహన

ప్రజాభూమి, వేంపల్లె




ఆర్జీయూకేటి పరిధిలోని ఇడుపులపాయ ఆర్కే వ్యాలీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో విద్యార్థులకు “హౌ టు క్రాక్ యువర్ ఫస్ట్ జాబ్ “ అనే అంశంపై ఒక ఇంట్రాక్టివ్ సెషన్ ను విభాగాధిపతి డాక్టర్ చెల్లా రత్నకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అంశంపై మాట్లాడడానికి విద్యార్థులను మోటివేట్ చేయడానికి రిసోర్స్ పర్సన్ జానీ భాష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఫీల్డ్ లో ప్రస్తుత పరిస్థితులు, జాబ్ కోసం ఎలాంటి ప్రిపరేషన్ కావాలి, స్కిల్స్ అండ్ హాండ్ ప్రాక్టీస్ లాంటి అంశాలపై వివరించారు. రిసోర్స్ పర్సన్ జానీ భాష ఇక్కడే చదివి సెకండ్ ఇయర్ ఇంజనీరింగ్ లో ఉండగానే స్టడీ కామ్రేడ్ అనే కంపెనీని స్థాపించారు. అతను చదువుకుంటూ స్టార్ట్ అప్ కంపెనీ మొదలుపెట్టి అంచలం చలుగా ఎదిగి ఇప్పుడు మూడు కోట్లు టర్నోవర్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలనాధికారి డాక్టర్ పి. రవికుమార్, డీన్ అకాడమిక్ రమేష్ కైలాష్, సత్యానంద, నవీన్ కుమార్, పాల్గొన్నారు.

## మానవత ఆధ్వర్యంలో ఈ నెల 21 న ఉచిత వైద్య శిబిరం

### - మానవత మండల శాఖ అధ్యక్షులు డాక్టర్. యోగీశ్వర బాబు

ప్రజాభూమి, వేంపల్లె



మానవత స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ ఛైర్మన్ చక్రపాణి రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు లు తెలిపారు. కడప శ్రీ బిందు హాస్పిటల్ వారి సహకారంతో స్థానిక శ్రీ చైతన్య పాఠశాల నందు ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఉచిత వైద్య శిబిరం జరగనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో కీళ్ళు, ఎముకలు, నరముల సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య సౌకర్యాలు అందించబడతాయని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలతో సహా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా వినియోగించుకోవాలని వారు కోరారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మానవత మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు.

## లాటరీ ప్రక్రియ ద్వారా ఓపెన్ కేటగిరి లో బార్ల కేటాయింపు

### లాటరీ తీసి బార్ల కేటాయింపు చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.




2025 - 28 సంవత్సర కాలానికి ఓపెన్ కేటగిరి లో మద్యం బార్లకు గురువారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి లాటరీ తీశారు. ఏలూరు జిల్లా నందు నూతన బార్ పాలసీ 2025-28 భాగంగా ప్రభుత్వం వారు మొదటి నోటిఫికేషన్ లో మిగిలిన (09) ఓపెన్ కేటగిరి బార్లు కు ది. 03.09.2025 న ఇచ్చిన గెజెట్ నోటిఫికేషన్ ద్వారా వచ్చిన (08) అప్లికేషన్ లకు గాను 4 లేదా అంతకు పైన వచ్చిన అప్లికేషన్స్ బార్లకు అనగా (02) ఓపెన్ కేటగిరి బార్లు కు కలెక్టర్ లాటరీ ద్వారా బార్లను కేటాయించారు. ఈ లాటరీ ద్వారా ప్రభుత్వం వారికి 59.13 లక్షల ఆదాయం సమకూరినది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి. శ్రీలత, జిల్లా మద్య నిషేధ మరియు అబార్కిఅధికారి ఏ. ఆవులయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ లు జి. పాండు రంగారావు, అజయ్ కుమార్ సింగ్ , ఏలూరు ఎక్సైజ్ సీఐలు బార్లకు దరఖాస్తు చేసిన 6 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేక నిరసన కార్యక్రమాలకు తరలిరండి

### పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



జగనన్న ప్రభుత్వ హయాంలో మెడికల్ కాలేజీల నిర్మాణాల గురించి కూటమి ప్రభుత్వ అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టే చర్యల్లో భాగంగా చేపడు తున్న నిరసన కార్యక్రమాలకు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పార్టీ అధినాయకత్వం పిలుపునిచ్చిందని పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా ఆయనవిలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం 2019 24 మధ్యలో రాష్ట్రానికి 17 కొత్త మెడికల్ కాలేజీ మంజూరు చేసి వాటిలో 5 కాలేజీల్లో ఇప్ప టికే విద్యాబోధన ప్రారంభమైనదని అలాగే 2024%-%25 విద్యా సంవత్సరానికి సంబంధించి మరో రెండు మెడికల్ కాలేజీల్లో 50 సీట్లతో బోధన కు ఎన్ ఎం సి అనుమతి ఇచ్చిన విషయాలు రాష్ట్ర ప్రజలకు తెలుసునని,కానీ ఈ విజయాలను విస్మరించి, కూటమి ప్రభుత్వం అసత్య ఆరోపణ లు, అపద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రయత్నం చేయడం దుర్మార్గపు చర్య అని వీటికి నిరసనగా రాష్ట్రవ్యా ప్తంగా “ఛలో మెడికల్ కాలేజ్” పేరుతో నిరసన చేపడుతుండగా అందులో భాగంగానే శుక్రవారం ఉదయం 10:30 గంటలకు డాక్టర్ వైయస్సార్ మెడికల్ కాలేజ్, పులివెందుల వద్ద జరగబోయే నిరసన కార్యక్రమాల్లో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలనిఆయన పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమస్యలు ఎవరికి పట్టవా? - ఎస్ఎఫ్ఐ

- ప్రభుత్వ కళాశాల హాస్టల్‌లోను తీవ్రమైన సమస్యలు
- హాస్టల్ నిర్వహణ పై సమగ్రంగా విచారణ చేయాలి.. • ప్రిన్సిపాల్‌ను తొలిగించాలి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్: ఆధ్యాత్మిక కేంద్రం, విద్యా కేంద్రం తిరుపతిలో ఉన్న ఒక్క పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు హాస్టల్ లో తీవ్రమైన సమస్యలుతో అల్లాడుతున్న అధికారులకి ఎవరికి పట్టకపోవడం చాలా దారుణం అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి మండిపడ్డారు. గురువారం తిరుపతిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ విద్యార్థుల సమస్యలు పై సాంకేతిక విద్యా ఆర్ జే డి కి వినతిపత్రం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి మాట్లాడుతూ రాష్ట్ర నలములాల నుంచి వచ్చిన పేద విద్యార్థులు హాస్టల్ లోని సమస్యలుతో నలిగిపోతున్నారన్నారు. తక్షణమే విద్యార్థులసమస్యలను పరిష్కరించాలన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో విచ్చలవిడిగా విద్యార్థుల నుంచి మెస్స్ బిల్లులు వసూలు చేయడమే కాకుండా కనీసం వారికీ సరిపడనంత భోజనం కూడ అందటం లేదన్నారు. ఒక్కో విద్యార్థి నుంచి 3500 రూపాయలు దాక వసూలు చేస్తున్నారన్నారు. ఉన్నత విశ్వ విద్యాలయంలో కూడా ఇంత బిల్లులు



రావడం లేదని తక్షణమే హాస్టల్ నిర్వహణ పై సమగ్రంగా విచారణ చేయాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు. అదే విదంగా హాస్టల్ లో పరిశుభ్రత లేదన్నారు. వర్కర్స్ లేక వాష్ రూమ్స్, హాస్టల్ ను రోజువారీగా శుభ్రపర్చటం లేదని దీని వల్ల అనారోగ్యాలు సోకే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ సమస్యలు పరిష్కరించడంలో ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం తీవ్రంగా ఉందని, అదే విదంగా విద్యార్థులు హాస్టల్ లీవ్స్ పెట్టిన హాస్టల్ బిల్లులు వేసి వసూలు చేస్తున్నారన్నారు. పేద విద్యార్థుల నుంచి ఇష్టను సారంగా లెక్క లేనితనంగా వసూలు చేస్తున్న దాని పై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ లకు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదు అని స్పష్టంగా ఉత్తర్వులు ఇచ్చిన పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మాత్రం ఉల్లంగించి ప్రైవేట్ వ్యక్తులకు లీజ్ ఇస్తూ విద్యార్థులు ఆడుకోడానికి వీలు లేకుండ చేస్తున్నారన్నారు. అన్ని సమస్యలకు కారణం అయినా కళాశాల ప్రిన్సిపాల్ ను తక్షణమే తొలిగించి, విద్యార్థులు హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. లేని పక్షం లో విద్యార్థులు అందరూ రోడ్ల పైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్, వీరేష్, కళాశాల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సిటీ నూతన డిఎస్పీగా బీవీ శ్రీనివాసులు నియామకం



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం శ్రీ సిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ డీఎస్పీగా బీవీ శ్రీనివాసులును నియామకం చేస్తూ రాష్ట్ర డీజీపీ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. గత నాలుగు నెలలుగా ఖాళీగా ఉన్న శ్రీ సిటీ డిఎస్పి పోస్టు ఎట్టకేలకు నియామకం జరిగింది. శ్రీ సిటీ హైటెక్ పోలీస్ స్టేషన్లో సిఐగా ఉన్న బీవీ.శ్రీనివాసులు ఇటీవల జరిగిన పదోన్నతుల్లో డిఎస్పీగా పదోన్నతి పొందారు. దీంతో ఈ నెల 17న ఆయన్ను శ్రీసిటి డిఎస్పిగా నియమిస్తూ రాష్ట్ర డీజీపి నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. జిల్లా ఎస్పీ కార్యాలయంలో రిపోర్టు చేసిన అనంతరం శ్రీ సిటీ సబ్ డివిజన్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఆయన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు...

## లింగేశ్వరనగర్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

### -వైద్యాధికారి డాక్టర్ ఉదయశ్రీ




ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్: మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న స్వస్థ్ నారీ సశక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం తిరుపతి రూరల్ మండలం లింగేశ్వర నగర్ లో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారి డాక్టర్ ఉదయశ్రీ తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. సెప్టెంబర్ 22న, తారకరామానగర్ స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉదయశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సు ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిత, ఎంపిహెచ్ఈఓ శ్రీనివాసులు, సూపర్ వైజర్లు కృష్ణప్రియ, కృష్ణప్రసాద్, ఎమ్ఎల్ హెచ్ పి హేమలత, పీహెచ్సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలన ఏపీఓ దేవరీ



ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కాటూరు గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను అధికారులు పరిశీలించారు. ఏపీవో దేవరితో కలిసి పనుల పురోగతిని వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని సందర్శించి జరుగుతున్న కార్యకలాపాల పై సమీక్షించారు. కాటూరు ప్రభుత్వ పాఠశాలలో ఆధార్ నమోదు కానీ, అప్డేట్ చేసుకోవాల్సిన విద్యార్థుల వివరాలను సేకరించారు. వెంటనే విద్యార్థులందరికీ ఆధార్ నమోదు, అప్డేట్ కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత డిజిటల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శికి అధికారులు ఆదేశాలు ఇచ్చారు...

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



ప్రజాభూమిప్రతినిధి - తిరుమల విజయ నగరానికి చెందిన శ్రీకృష్ణ హరీశ్ ఈశ్వర అనే భక్తుడు గురువారం టీటీడీ శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని పథకానికి రూ. 10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర

ప్రజాభూమిప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో మండల స్థాయి అథ్లెటిక్ క్రీడా పోటీలు పల్లమాల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెడ్మాస్టర్ వి. గాయత్రి, పీడి వినోద్, మండలంలోని ఇతర శారీరక విద్యా ఉపాధ్యాయులు (పీడీలు) మరియు ఎస్ఎంసి చైర్మన్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ విభాగాలలో అథ్లెటిక్స్ పోటీలు జరుగగా, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.





## ఫెమినా ఉమెన్ అవార్డు గ్రహీత డాక్టర్ పనబాక చేతన






ప్రజాభూమి ప్రతినిధి - కోట మాజీ సౌత్ సెంట్రల్ రైల్వే అధికారి, ఐఆర్టీఎస్ డాక్టర్ పనబాక కృష్ణయ్య, మాజీ కేంద్ర మంత్రి, టీటీడీ బోర్డు సభ్యురాలు డాక్టర్ పనబాక లక్ష్మి ప్రథమ కుమార్తె డాక్టర్ పనబాక చేతన, ఫెమినా ఉమెన్ అవార్డు అందుకొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పనబాక చేతనకు కుటుంబ సభ్యులు, ప్రముఖులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఫెమినా అవార్డు విశిష్టత**

ఫెమినా అనేది టైమ్స్ గ్రూప్ అనుబంధ సంస్థ అయిన వరల్డ్ వైడ్ మీడియా యాజమాన్యంలోని భారతీయ పత్రిక. దేశంలోని అత్యంత పురాతన మహిళల ఆంగ్ల పత్రిక, ఫెమినా దాదాపు ఆరు దశాబ్దాలుగా ప్రచురించ బడుతోంది. సంబంధాలు, వృత్తి, ఫ్యాషన్, అందం, వారు ఎంచుకున్న రంగంలో ముద్ర వేసిన మహిళా సాధకులతో సహా విస్తృతమైన విషయాలను కవర్ చేస్తుంది. ద్వైమాస పత్రిక ఫెమినా హిందీ, ఫెమినా బంగ్లా, ఫెమినా తమిళంతో ప్రాంతీయంగా విస్తరించింది. ఇది కాకుండా, ఫెమినా సలోన్ అండ్ స్పాను ప్రచురిస్తుంది, ఇది నెల వారీగా భారతీయ సౌందర్య వ్యాపారాలకు నేరుగా పంపిణీ చేయబడుతుంది. ఫెమినా బ్రైడ్స్, ఫెమినా పేరెంటింగ్, ఫెమినా కుక్బుక్ వంటి వివిధ కాలమ్స్ ను ప్రచురిస్తుంది. ఫెమినా బ్యూటీ అవార్డ్స్, ఫెమినా ఉమెన్ అవార్డ్స్, ఫెమినా స్టైలిస్టా, ఫెమినా షోకేస్ వంటి కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుంది.

**ఫెమినాకు ఘన చరిత్ర**

ఫెమినా 1959లో స్థాపించబడింది. ఈ పత్రిక మొదట జూలై 1959లో ప్రచురించబడింది. ఇది 1964 నుండి ఫెమినా మిస్ ఇండియా అందాల పోటీని నిర్వహిస్తోంది. 1994 నుండి 1999 వరకు, ఎలైట్ మోడల్ లుక్ పోటీకి భారతీయ పోటీదారుని పంపడానికి ఫెమినా లుక్ ఆఫ్ ది ఇయర్ పోటీని కూడా స్పాన్సర్ చేసింది.

**సంపాదకత్వం 1959లో ప్రారంభం**

ట్రెండ్ అండ్ ఫ్లెయిర్ వంటి పత్రికలకు సంపాదకుడిగా పని చేసి 1959లో టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్ ఫ్లెయిర్ కొనుగోలు చేసినప్పుడు ఫ్రెన్ తల్యాఖాన్ ఫెమినా సంపాదకురాలిగా మారింది. ఆమె సంపాదకత్వంలో ఇనా సేన్, విమలా పాటిల్, అనితా సర్కార్, నినా మర్చంట్ ఉన్నారు. పాటిల్ 1973లో ఫెమినా సంపాదకురాలిగా నియమించబడింది, ఆ తర్వాత 20 సంవత్సరాలు అలాగే కొనసాగింది. సత్య శరణ్ 1993 నుండి 2005 వరకు సంపాదకురాలిగా వ్యవహరించింది. అమీ ఫెర్నాండెజ్ 2005 నుండి 2007 వరకు రెండు సంవత్సరాల పాటు ఈ పదవిని నిర్వహించింది, ఆ తరువాత తాన్యా చైతన్య 2020 వరకు సంపాదకురాలిగా పని చేసింది. కొంత కాలం రుచికా మెహతా చేసిన ఈ పదవిలో అంబికా ముత్తూ ఏప్రిల్ 2021లో సంపాదకురాలిగా చేరింది.

**"ప్రిస్క్రిప్షన్" కాలమ్**

మహిళలు ఎదుర్కొంటున్న ఏ విధమైన లైంగిక సందిగ్ధతలకైనా సమాధానం ఇవ్వడానికి ప్రత్యేకంగా అంకితమైన ఒక కొత్త కాలమ్ 1980ల చివరిలో ప్రవేశ పెట్టబడింది. డాక్టర్ ప్రకాష్ కొఠారి, డాక్టర్ మహీందర్ వత్స, వంటి స్త్రీ జననేంద్రియ నిపుణులు ప్రశ్నలకు సమాధానమిస్తారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఫెమినా అవార్డుకు డాక్టర్ పనబాక చేతన ఎంపిక కావడం గర్వకారణం, డాక్టర్ పనబాక చేతన వైద్య రంగంలో సేవా రంగంలో అందించిన సేవలకు ఫెమినా అవార్డు వరించింది. మరెన్నో అవార్డులు అందుకోవాలని కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పలువురు కోరుకుంటూ అభినందనలు తెలియజేస్తున్నారు...


## కోట కెనరా బ్యాంకులో సీడీఎమ్ కమ్ ఏటిఎం మెషీన్ ఏర్పాటు

- కెనరా బ్యాంకులో సీడీఎమ్, ఏటిఎం సేవలు ప్రారంభం
- కోట మండలం కోటలో మూడు నెలలుగా మూతపడి ఉన్న కెనరా బ్యాంక్ ఎటిఎం
- కోట పట్టణంలోని కెనరా బ్యాంక్ ఎటిఎం ఎనీ టైం ముతే! అను శీర్షికకు ప్రజాభూమి వార్తా కథనంకు స్పందన
- కథనానికి స్పందించి సీడీఎమ్ కమ్ ఏటీఎం మేషీన్ ను ఏర్పాటు చేసిన కెనరా బ్యాంకు ఉన్నతాధికారులు
- ప్రజాభూమి దినపత్రిక కు ధన్యవాదములు తెలిపిన కెనరా బ్యాంకు ఖాతాదారులు, వినియోగదారులు

ప్రజాభూమి ప్రతినిధి - కోట తిరుపతి జిల్లా కోట మండలం కోట పట్టణంలోని కెనరా బ్యాంకులో సీడీఎమ్, ఏటిఎం సేవలు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. ఖాతాదారులు, వినియోగదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆధునిక హంగూ ఆర్భాటాలతో నవీకరించి కెనరా బ్యాంకును జూన్ 20 తేదీన తిరుపతి రీజినల్ కార్యాలయం జనరల్ మేనేజర్ ఐ.పాండురంగ మిత్తంతాయ ప్రారంభించారు. ఆ సమయంలో కోట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు షేక్ జలీల్ అహ్మద్ విజ్ఞప్తికి జనరల్ మేనేజర్ స్పందిస్తూ నెల లోపు క్యాష్ డిపాజిట్ మెషీన్, సీడీఎమ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మూడు నెలలు గడచినా క్యాష్ డిపాజిట్ మెషీన్ ను ఏర్పాటు చేయకపోగా వినియోగంలో ఉన్న ఏటీఎం సాంకేతిక సమస్యలతో మూతపడింది. కోట పట్టణంలోని కెనరా బ్యాంక్ ఎటిఎం ఎనీ టైం ముతే! అను శీర్షికన 'ప్రజాభూమి' దినపత్రికలో వచ్చిన వార్త కథనానికి కెనరా బ్యాంక్ ఉన్న



తాధికారులు స్పందించి క్యాష్ డిపాజిట్ మేషీన్ కం ఏటీఎంను ఏర్పాటు చేయించారు. వినియోగదారులు సీడీఎమ్ ఏటిఎం సేవలను వినియోగించుకున్నారు. కెనరా బ్యాంకు ఏటిఎం మూత వేసియుండడంతో నెలల తరబడి నరకం అనుభవించామని క్యాష్ డిపాజిట్ కోసం బ్యాంకు లోపల క్యూలో గంటలు తరబడి వేచి ఉండేవాళ్ళమని తీవ్ర అవస్థలు పడేవారమని గుర్తు చేసుకున్నారు. సమస్య తీవ్రతను ప్రచురించి సమస్యా పరిష్కారానికి కృషి చేసినందుకు కెనరా బ్యాంకు ఖాతాదారులు, వినియోగదారులు ఈ సందర్భంగా 'ప్రజాభూమి' దినపత్రికకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలుపుతున్నారు. బ్యాంకుకు అనుసంధానంగా ఉన్న ఏటీఎం గదిలో సీడీఎమ్ కమ్ మెషీన్ ను ఏర్పాటు చేశామని క్యాష్ డిపాజిట్, విత్ డ్రా సేవలు వినియోగించుకోవాలని బ్యాంక్ మేనేజర్ అరుపానంద నాయక్ ఖాతాదారులు, వినియోగదారులను కోరారు...



## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్వాడ్ కార్యక్రమం



ప్రజాభూమిప్రతినిధి - చంద్రగిరి చంద్రగిరి గ్రామపంచాయతీలో మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కాకి మాను మునిరాజా ఆధ్వర్యంలో గురువారం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్వాడ్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ రూపా రామమూర్తి, మహిళా మోర్చా నాయకురాలు ప్రశాంతి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం మండల పార్టీ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దొరస్వామి, బిజెపి నాయకులు పురుషోత్తం రెడ్డి, నరేష్ కుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ఇందుశేఖర్, టి.ఏ.ప్రసాద్, శశి కుమార్, కిరణ్ కుమార్, చంద్రకళ, బుజ్జి, పుష్పలత భాయ్, దొరస్వామి నాయుడు, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు శ్రీశేషాచల లింగేశ్వర స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు




ప్రజాభూమిప్రతినిధి - చంద్రగిరి చంద్రగిరి మండలం కందులవారి పల్లెలో వెలసిన శ్రీశేషాచల లింగేశ్వర స్వామి ఆలయంలో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా సదరు రోజులలో ఉదయం శ్రీశేషాచల లింగేశ్వర స్వామి, పరివార దేవతలకు, శ్రీ ఉమామహేశ్వరి అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తారు. అక్టోబర్ 02వ తేదీన విజయదశమి సందర్భంగా రుద్ర హోమం ఉదయం 10 గంటలకు జరుగనుంది. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సెప్టెంబర్ 22న ఉమామహేశ్వరి దేవి అలంకారం, 23వ తేదీ శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారం, 24వ తేదీ శ్రీ గాయత్రి దేవి అలంకారం, 25వ తేదీ శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారం, 26వ తేదీ శ్రీ లలితా దేవి అలంకారం, 27వ తేదీ శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారం, 28వ తేదీ శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారం, 29వ తేదీ శ్రీ సరస్వతి దేవి అలంకారం, 30వ తేదీ శ్రీ దుర్గా దేవి అలంకారం, అక్టోబర్ 01వ తేదీ శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారం, అక్టోబర్ 02వ తేదీ శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారాలలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు మాలలు ఉద్యమించాలి - మాలలు ఐక్యత చాటాలి

- మాలలు ఐక్యత కోసం రౌండ్ టేబుల్ సమావేశం • కోట పట్టణంలో షాదీ మంజిల్ నందు సెప్టెంబర్ 21 ఆదివారం 3 గంటలకు మాలలు రౌండ్ టేబుల్ సమావేశం • 100 గ్రామాల నుండి మాల నాయుకులు హాజరు
- కోట పట్టణంలో వేలాది మందితో భారీ మాలల బహిరంగ సభ
- మాలల బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా అంబేద్కర్ వాది రేంజర్ల రాజేష్, ప్రముఖులు హాజరు
- మాలలు రౌండ్ టేబుల్ సమావేశంకు తరలిరండి - బహుజన ఐక్య వేదిక పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి - కోట

రాజ్యాంగ పరిరక్షణ కోసం మాల కులస్తులు ఉద్యమించాలని అంబేద్కర్ వాది బహుజన ఐక్య వేదిక ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు మీజూరు మాధవ్ పిలుపునిచ్చారు. మాలల ఐక్యత కోసం ఉమ్మడి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 100 గ్రామాల మాలల నాయుకులుతో సెప్టెంబర్ 21 ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు కోటలోని షాదీ మంజిల్ లో మాల కులస్తుల ఆత్మీయ సమ్మేళనం రౌండ్ టేబుల్ సమావేశం. భారీ ఎత్తున జరుగనున్న నేపథ్యంలో మాలలు తరలి వచ్చి సమావేశం ను విజయవంతం చేయాలనీ బహుజన ఐక్య వేదిక పిలుపునిచింది. బహుజన ఐక్య వేదిక అధ్యక్షులు మీజూరు మాధవ్ మాట్లాడుతూ..మాలలకు అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాలలకు న్యాయం జరగాలంటే ఉద్యమాలే శరణ్యవమన్నారు. ప్రతి మాల వ్యక్తి అంబేద్కర్ చరిత్ర చదువాలని కోరారు. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధంగా జరిగిందని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల పై బీజేపీ కన్ను పడిందని అందుకే మంద కృష్ణ పావుగా ఉపయోగించుకొని అధికారంలోకి



రావాలని చూస్తుందని ఆరోపించారు. మాల ప్రజా ప్రతినిధులు వర్గీకరణ పై స్పందించకపోవడం శోచనీయమని విమర్శించారు. ఉద్యమాలతోనే మాలలు హక్కులు సాధించుకోవచ్చని పిలుపునిచ్చారు.

**త్వరలో కోటలో..వేలాది మంది మాలలతో బహిరంగ సభ**

ఈ నెల 21ఆదివారం కోట షాదీ మంజిల్ లో జరిగే మాలల రౌండ్ టేబుల్ సమావేశంలో



వేలాది మంది మాలలుతో కోట పట్టణంలో నిర్వహించే బహిరంగ సభ పై చర్చ జరుగుతుంది. ఈ భారీ బహిరంగ సభకు అంబేద్కర్ వాది రేంజర్ల రాజేష్, ప్రముఖులు హాజరు అయ్యే విధంగా సన్నహాలు చేస్తున్నట్లు బహుజన ఐక్య వేదిక వెల్లడించింది. ఈ సభ చరిత్రలో నిలిచేలా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

**న్యాయసూత్రాలకు విరుద్ధం. వర్గీకరణ పేరుతో మాల మాదిగల ఐక్యతను దెబ్బతీసే కుట్ర**

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆర్టికల్ 341కు, సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా ఉందని అది అశాస్త్రీయమైనదని..దాని రద్దు కోసం మాలలు ఉద్యమించాలని బహుజన ఐక్య వేదిక పిలుపునిచ్చింది. ఎస్సీల హక్కుల కోసం మాల మాదిగలు కలిసి ఉద్యమించాలని ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల మాదిగల ఐక్యతను దెబ్బ తీసే కుట్రను సమర్థంగా ఎదుర్కోవాలని ఎస్సీ వర్గీకరణ రద్దు పోరాటం యావత్ దేశానికి సంబంధించిన సమస్యగా ఉంది అన్నదమ్ముల్లా ఉన్న తమను దళితులను విడగొట్టవద్దంటూ వేలాది మంది మాలలు గర్జించాలని బహుజన ఐక్య వేదిక పిలుపునిచ్చింది. భారతదేశంలో 3000 ఏళ్ల నుంచి కుల వివక్ష ఉందని ఈ కుల వ్యవస్థను చూసి దళితులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు రావాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ సదుపాయం కల్పించారన్నారు. ప్రస్తుతం రిజర్వేషన్లను ఎత్తి వేయడానికి కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. రాజకీయ పార్టీల్లో మాలల పట్ల చిన్న చూపు ఉన్నదని తాజా సభ ఆ పార్టీలకు చెంప పెట్టు వంటిదన్నారు. సుప్రీం తీర్పు న్యాయసూత్రాలకు విరుద్ధం...

# పౌల్ట్రీ రంగంపై మహిళలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

- మహిళా పాడి రైతులను ప్రోత్సహించాలి
- కిచెన్ గార్డెన్స్ పై గ్రామీణ మహిళలకు విస్తృతంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి
- మహిళ మండల సమైక్య జరిగే సమావేశంలో మండల అధికారులందరూ ఖచ్చితంగా పాల్గొనే విధంగా అధికారులు

## చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమిబ్యూరో - చిత్తూరు

గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధుల వృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధుల అభివృద్ధి వార్షిక రుణ ప్రణాళికపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎస్ హెచ్ జి మహిళల ఆర్థికాభివృద్ధిలో భాగంగా వ్యవసాయ, అనుబంధ ఇతర రంగాలకు సంబంధించి ప్రణాళికలు రూపొందించాలన్నారు. మహిళలకు తమ ఇంటి వద్ద ఉన్న అవకాశాన్ని బట్టి కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు అవసరమైన అవగాహన కల్పించి విత్తనాలు సరఫరా చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు పోషకాహారంపై అవగాహన పెంచాలన్నారు. సిడిపిఓలు క్షేత్రస్థాయిలో ప్రతి అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసే నివేదికలు అందజేయాలని ఐ సి డి ఎస్ పి డి ని ఆదేశించారు. బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి మంచి పౌష్టిక ఆహారం అందజేయాలని ఆదేశించారు. పాడి పరిశ్రమ, పౌల్ట్రీ రంగంలో మహిళలు రాణించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం తరఫున అందించే వివిధ పథకాల లబ్ధి గురించి వివరించాలన్నారు. మహిళా మండలి సమాఖ్యలో మండల అధికారులు పాల్గొనేలా చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ ఆధారిత జీవనోపాదుల ఏ పథకాలు అమలు చేయుచున్నారు వాటిని గ్రామీణ ప్రజలకు, లబ్ధిదారుల ఎంపిక ఎలా జరుగుతున్నదని, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని డి ఆర్ డి ఏ



అధికారులను ఆదేశించారు. నగరి, విజయపురము, కార్వేటినగరం, ఎస్ ఆర్ పురం మండలాలలో, మహిళా రైతులకు ఉద్యానవన పంటలపై ఆసక్తి కలిగే విధంగా, ఉద్యానవన శాఖ అధికారులు, డి ఆర్ డి ఏ అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. టిష్యూ కల్చర్ ద్వారా అరటి పంట, బొప్పాయి పంటలపై మండలాలలో మహిళ రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో మహిళ పాడి రైతులను గుర్తించి, వారికి అవగాహన కల్పించి వారి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. సొంత భూమి కలిగి ఉన్న మహిళ రైతులు స్వయం సహాయక సంఘంలో సభ్యులై ఉండాలి, పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలి. గ్రామ స్థాయిలో పశు సంపద కలిగిన ప్రతి మహిళా పాడి రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అందుకు పశు సంవర్ధక శాఖ కృషి చేయాలని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం మహిళలు పాల్గొనే విధంగా సంబంధిత శాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు, వ్యవసాయ రంగంలో మహిళలకు డ్రోన్ వినియోగంపై విస్తృతంగా శిక్షణ కార్యక్రమాల నిర్వహించాలి, చిరుధాన్యాలపై, ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో కోనేటి ఆదిమూలం గళం

- సత్యవేడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దాం
- పుత్తూరు-దాసుకుప్పం బైపాస్ రోడ్డును నిర్మించుకోవాలి
- నాగలాపురం - టిపికోట రోడ్డును నిర్మించుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు ఆర్సీ ఇంచార్జి:

సత్యవేడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుచుకోవడానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. గురువారం అసెంబ్లీలో సత్యవేడు నియోజకవర్గ సమస్యలపై ప్రభుత్వ దృష్టికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తీసుకువెళ్లడం జరిగినది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా పుత్తూరు - దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణ సమస్య అలాగే ఉందన్నారు. సత్యవేడు నియోజకవర్గ ప్రజలు పుత్తూరు నుండి సత్యవేడుకు రావాలంటే తమిళనాడులోని ఉతుకోట మీదుగా రావడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంటర్నేషనల్ స్థాయి కలిగిన శ్రీసిటీ వాహనాలు రావాలనా తమిళనాడులోని ఉతుకోట మీదుగా రావడంతో అనేక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. కేవలం 2.5 కిలోమీటర్ల దూరానికి ల్యాండ్ ఆఖ్వషన్ జరిగితే దాసుకుప్పం బైపాస్ సమస్య తీరుతుందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధికారులకు, నాయకులకు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఈ సమస్యలపై అవగాహన ఉందన్నారు. అలాగే నాగులాపురం నుండి టిపికోట రోడ్డు అధ్వానంగా ఉండడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆ రోడ్డు పరిధిలో 27 గ్రామాల ప్రజలు, 3 ఉన్నత పాఠశాలల విద్యార్థులు, శ్రీసిటీ వాహనాలు, ఏపి ఎస్ ఆర్ టి సి వాహనాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఆర్ అండ్ బి



మంత్రికి ఈ రోడ్డు సమస్యల పై వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సత్యవేడు నియోజకవర్గ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నామన్నారు. ప్రజాప్రతినిధుల ద్వారా ప్రజలు కోరుకునేది త్రాగునీరు, కరెంటు, సరైన రోడ్డు నిర్మాణాలు వీటిని మనం సక్రమంగా చేస్తే ప్రజల మనసులో ఎల్లపుడు నిలిచిపోతామ న్నారు. ప్రభుత్వం ఇచ్చేటటువంటి అభివృద్ధి పథకా లతో పాటు రోడ్డు నిర్మాణాలు, ప్రజల సమస్యలు తీరిస్తే ప్రజలు మన వెంటే ఉంటారన్నారు. జిల్లాలో మారుమూల అయినటువంటి దళిత నియోజకవర్గం అయినా సత్యవేడు నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టి సారించి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలన్నారు.

# మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ పథకం



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం కొత్తపాలెం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ పథకం కార్యక్రమాన్ని నెల్లూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా డాక్టర్ దిలీప్ వైద్య సిబ్బంది నెల్లూరు మోహన్ రెడ్డిని శాలువ, పూలమాలతో సత్కరించి మొక్కను బహుకరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో నెల్లూరు పల్లి కొత్తపాలెం గ్రామ మహిళలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యని అభ్యసిస్తున్న విద్యార్థినిలు వల్లిపేడు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ దిలీప్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు బాలింతలకు అందించాల్సిన పౌష్టిక ఆహారాన్ని తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా నెల్లూరు మోహన్ రెడ్డి మాట్లాడుతూ..మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ పథకం ఎంతగానో దోహదం చేస్తుందని టీడీపీ నేత పెనక చెరువు అధ్యక్షులు నెల్లూరు మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మహిళల సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని మహిళల ఆరోగ్యంతో పాటు కుటుంబాల ఆరోగ్యం మెరుగుపరచడం ద్వారా దేశ ఆరోగ్య స్థాయి పెరుగుతుందన్నారు. స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు రాష్ట్ర స్థాయిలో ప్రతి గ్రామంలో వైద్యం పై అవగాహన శిబిరాలు నిర్వహిస్తారని మహిళలు, బాలికలకు రక్తహీనత, క్షయ, సికిల్ సెల్ అనీమియా, బీపీ, మధుమేహం, క్యాన్సర్ తదితర రుగ్మతలకు పరీక్షలు జరుపుతారని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘవ రాజు, ఎంపీటీసీ నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు ముంగర మురళిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేంద్ర బాబు, బూత్ కన్వీనర్ లు చెవూరు.కోటేశ్వర రావు, గుండాల సుబ్రమణ్యం, కిరణ్ కుమార్ రెడ్డి, అల్లు.జనార్ధన్ రెడ్డి, సుధీర్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది, అంగన్వాడీ సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు...



# దేవిక చౌదరి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

ప్రజాభూమిప్రతినిధి - వెంకటగిరిటౌన్



తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో పాత బస్టాండ్ వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బిజెపి నాయకురాలు రావి దేవిక చౌదరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పోలేరమ్మ గుడి వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలు ఉండాలని పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకురాలు రావిదేవిక చౌదరి మాట్లాడుతూ ముందుగా ప్రధాని మోదీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన అసాధారణ నాయకత్వం, కృషితో దేశం గొప్ప లక్ష్యాలను సాధించేలా చేశారు. నేడు ప్రపంచం మొత్తం మీ మార్గదర్శకాలపై విశ్వాసంగా ఉంది అని ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆయన నాయకత్వంలో దేశం పురోగతి చెంది కొత్త శిఖరాలకు చేరుకోవాలని భగవంతుడి ప్రార్థిస్తున్నా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుచానూరులో కుక్కల వీరంగం భయభ్రాంతుల్లో ప్రజలు

ప్రజాభూమిప్రతినిధి - తిరుచానూరు



తిరుచానూరు గ్రామంలో కుక్కల సమస్య తీవ్రరూపం దాల్చింది. రాత్రివేళల్లోనే కాకుండా పగలు కూడా గుంపులుగా తిరిగే వీధి కుక్కలు ప్రజలలో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. స్కూలుకు వెళ్ళే చిన్నారులు, ఉదయం వాకింగ్‌కు బయలుదేరే వృద్ధులు, ఇంటి పనులకు వెళ్లే మహిళలు వీరి దాడులకు గురయ్యే భయంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే కొన్ని రోజుల క్రితం ఇద్దరు చిన్నారులు కుక్కల దాడికి గురై గాయపడ్డ ఘటన గ్రామంలో ఆందోళన కలిగించింది. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడం స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది. గ్రామ ప్రజలు చెబుతున్నట్లుగా ప్రతి రోజు కుక్కల వల్ల రోడ్డు మీద నడవడం కష్టమైపోతుంది అని పిల్లలను స్కూల్‌కు పంపడమే పెద్ద సవాల్‌గా మారింది అని తెలుపు యున్నారు. అధికారులు వెంటనే కుక్కల పట్టివేత, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు చేపట్టాలి'' అని డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యను పట్టించుకోకపోతే పెద్ద ప్రమాదాలు జరుగుతాయని, గ్రామ ప్రజల ప్రాణ భద్రత కోసం అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మహిళలకు వైద్య శిబిరం- గైనకాలజిస్ట్ డాక్టర్ రెహానా



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు ఆర్సీ ఇంచార్జి:

స్వస్థనారి స్వశక్తి పరివార్ అభయాన్ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు అని గైనకాలజిస్ట్ డాక్టర్ రెహానా తెలిపారు. గురువారం సత్యవేడులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో విలేకర్ల సమావేశంలో డాక్టర్ రెహానా మాట్లాడుతూ 20వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మహిళలందరికీ వైద్య సేవలు అందించబడుతాయన్నారు.స్వస్థనారి స్వసక్తి పరివార్ అభియాన్ ద్వారా 12 రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్, రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, పోషణ అభియాన్, రూట్(టు)రైట్ (సరైన ఆహారం), వయోవృద్ధులకు వైద్య పరీక్షలు, కిశోర బాలికలకు ఆరోగ్య పరీక్షలు, మానసిక వైద్య సేవలు, ఆయుష్ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. సత్యవేడు మండలంలోని మహిళలందరూ సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలకు విచ్చేసి ఈ వైద్య సేవలు వినియోగించుకోవాన్నారు.

# గ్రామ సచివాలయంను సందర్శించిన తెదేపా నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామ సచివాలయంను తెదేపా నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. సిబ్బంది పని తీరు, పారిశుద్ధ్యం, త్రాగునీరు వంటి పలు అంశాల పై పంచాయతీ కార్యదర్శితో చర్చించారు. సచివాలయం సిబ్బంది పని గంటల్లో తప్పక ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సచివాలయం సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తామని అన్నారు. రాబోవు వర్షా కాలంలో విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందువల్ల ఆరోగ్య శాఖ సిబ్బంది పర్యవేక్షణ ప్రాముఖ్యం అని సూచించారు. ప్రజలకు త్రాగు నీరు ఇబ్బంది కలగకుండా ఉండాలని పంచాయతీ అధికారికి తెలిపారు. ప్రస్తుతం స్వంత ఆటో కలిగి అర్హులు అయిన వారికి వాహనమిత్ర పథకం లబ్ధిచేకూరే విధంగా సిబ్బంది పని చేయాలని కోరారు. ఆయన వెంట ఎంపీటీసీ నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు ముంగరా మురళి రెడ్డి, ప్రధాన కార్యదర్శి మట్టిగుంట.సురేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు...



# బ్రాహ్మణులకు గోమాతను దానంగా అందజేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి – చంద్రగిరి
చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని గురువారం బ్రాహ్మణలకు గోమాతం దానముగా అందజేశారు. చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఆదేనపల్లి పంచాయతీ పులివర్తివారిపల్లిలో చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని తన మాతృ





మూర్తి పులివర్తి లక్ష్మీభారతి ఆత్మ శాంతి కోసం కుటుంబ సభ్యుల త్రైమాసిక కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు ఇష్టమైన పదార్థాలను వండి అరటి ఆకు పై వడ్డించి, ఇష్టమైన వస్తువులు, వస్త్రాలను సమర్పించారు. అనంతరం తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. మృతి చెందిన వారికి నిర్వహించే శ్రాద్ధకర్మలు, పితృకర్మలు కూడా ఘనంగా నిర్వహించారు. తల్లి ఆత్మ పితృలోకాలకు సులభంగా చేరుకోవాలని కుటుంబానికి శాంతి, పుణ్యం కలగాలని ప్రత్యేక పూజలు చేసి,బ్రాహ్మణులకు పశుగ్రాసం, గోమాతను దానంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన బంధువులు, మిత్రులు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సంతాపం తెలిపారు...

## స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అబియాన్ ఉచిత వైద్య శిభిరంకు అనూహ్యస్పందన

ప్రజా భూమి ప్రతినిధి,
నాగలాపురం



మండలంలోని వినోభానగర్ గ్రామంలో స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ తరపున వైధ్యాదికారి విజయ్ కుమార్ అధ్వర్యంలో డాక్టర్ అరుణ్ కిషోర్ మహిళలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిభిరానికి హాజరైన మహిళలకు షుగర్, రక్తపోటు, రక్తహీనత, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని అన్నారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైసర్ శ్రీదేవి ప్రధాన మంత్రి మాతృత్వ వంధన యోజన పథకం గురించి మహిళలకు వివరించి, మహిళలకు పోషకాహారాలపై అవగాహన కల్పించారు. చివరిగా పిల్లలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి వైష్ణవి, సిఆర్పి శివయ్య, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి ధ్యానమహాయజ్ఞంలో పాల్గొన్న మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామిని

ప్రజాభూమిప్రతినిధి –
రామచంద్రపురం





తిరుపతి పట్టణం మహతి ఆడిటోరియం నందు జరుగుతున్న ప్రపంచ శాంతి మహా యజ్ఞం కార్యక్రమంలో రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట దగ్గర వెలిసి ఉన్న శ్రీ శక్తి పీఠాధిస్వరి మంత్ర మహేశ్వరి పూజ్య శ్రీ మాతాజీ శ్రీ రమ్యానంద భారతి స్వామిని వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ ధ్యాన మార్గం అనేది తరతరాలుగా యుగయుగాలుగా మన ధర్మాన్ని, దేశాన్ని, ప్రపంచాన్ని, మానవాళిని రక్షిస్తున్న వరం అని తెలిపారు. దేవతలు, ఋషులు, మునులు కూడా ధ్యాన మార్గాన్ని అనుసరించారని తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా దేవతలని మన మనసులో నిలుపుకొని ధ్యాన మార్గాన్ని అవలంబించినట్లయితే దేవతలు మనకు సాక్షాత్కరిస్తారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి పూజ్యశ్రీ మాతాజీ వారి అనుగ్రహ భాష్యం వినడం కొరకు వారిని దర్శించుకోవడం కొరకు దేశ విదేశాల నుండి 2500 మంది పాల్గొన్నారు.

## స్వర్ణకాంతులతో దర్శనమిచ్చిన వేదనారాయణ స్వామి ఆలయం రాజ గోపురం

ప్రజా భూమి ప్రతినిధి–
నాగలాపురం



నాగలాపురంలోని సుప్రసిద్ధ టిటిడి అనుబంధ ఆలయమైన శ్రీ వేదవల్లి సమేత శ్రీ వేదనారాయణ స్వామి ఆలయంలో గురువారం సాయంత్రం బారీ వర్షం కురిసింది. వర్షం అనంతరం 6.30 గంటలకు అనూహ్యంగా వేదనారాయణ స్వామి ఆలయ రాజగోపురం స్వర్ణకాంతులతో మిరుమిట్లు కొలుపుతూ భక్తులను ఆకట్టుకుంది. ఈ సుందర దృశ్యాన్ని ప్రజలు సన్నిధి వీధిలోని టవర్ క్లాక్ కూడలిలో నిలుచుకొని వీక్షించారు. సూర్య కిరణాల వెలుగులో ఆలయ గోపురం విద్యుత్ దీపాలంకరణలా తలపించింది. అందుకు తోడు ఆలయ గోపురం పై ఏర్పడిన ఇంద్ర ధనస్సు భక్తులను ఆకట్టుకుంది.

## ముక్కంటి హుండీ ఆదాయం రూ 6.61 లక్షలు

ప్రజాభూమి ప్రతినిధి –
నాగలాపురం



నాగలాపురం మండలం సురుటు పల్లి శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమం గురువారం ఉదయం జరిగింది. తిరుపతి డివిజన్ దేవాదాయ శాఖ తనిఖీదారు ఫణిరాజశయన పర్యవేక్షణలో, ఆలయ ఇవో లత ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. 59 రోజులకు గాను దేవస్థానంలోని వివిధ హుండీల ద్వారా రూ 6,11,243/–లు, అన్నదానం హుండీ ద్వారా రూ 50,559/–లు, మొత్తం రూ 6,61,802.00లు ఆదాయం వచ్చిందని ఈవో తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతిలో అత్యంత వైభవంగా చాముండేశ్వరి దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు

- ఈ నెల 22 సోమవారం నుంచి అక్టోబర్ 2 గురువారం వరకు
- నిత్యం విశేష పూజలు అభిషేకాలు అన్నదానం
- దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలలో పాల్గొని జగన్మాత అనుగ్రహం పొందండి
- ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతిరూరల్
ఓం శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయంలో దసరా సందర్భంగా ఈ నెల 22వ తేదీ సోమవారం నుంచి అక్టోబర్ 2 వ తేదీ గురువారం వరకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుందని టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ తుమ్మల గుంట ఓం శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయం వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి తెలిపారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి అమ్మవారినీ రోజుకొక ఒక రూపంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతి తిరుమల దేవస్థానం శ్రీవారి పాదాల చెంత తిరుపతి తుమ్మల గుంటలో అత్యంత పవిత్రమైన మహిమగల పురాతనమైన అమ్మలగన్న అమ్మ జగన్మాత శ్రీ శ్రీ శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయం వెలసింది. ఈ ఆలయంలో సకల దేవతలు వెలిశారు. శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయం వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి ఆద్వర్యంలో నిత్యం విశేష పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించి జగన్మాతను అత్యంత వైభవంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుంది. ఈ పవిత్రమైన మహిమగల శక్తి స్వరూపిణి అమ్మలగన్న అమ్మ జగన్మాత శ్రీ చాముండేశ్వరి దేవినీ భక్తి శ్రద్ధలతో పూజించి పూజలు చేసి పూజిస్తే భక్తులు కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఈ ఆలయంలో గత 36 సంవత్సరాలగా దసరా సందర్భంగా దేవి శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా రోజుకో ప్రత్యేక అలంకారంతో సాక్ష్యాత్తు ఆ జగన్మాత దివి నుంచి భువికి దిగివచ్చిన విధంగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించడంతో రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు తరలివచ్చి జగన్మాతను దర్శించుకొని వెళుతున్నారు. టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ తుమ్మల గుంట ఓం శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయం వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి ఆద్వర్యంలో భక్తులకు అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేస్తున్నారు. నిత్య పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించి రకరకాల నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నిత్యం వాహన పూజలు హోమాలు అభిషేకాలు అర్చనలు నిర్వహించడం జరుగుతుంది. దసరా సందర్భంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కోసం ఆలయాన్ని అత్యంత వైభవంగా సుందరంగా అలంకరించడం జరిగింది. శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయంలో అడుగు పెడితే సకల దోషాలు తొలగి సకల శుభాలు కలుగుతాయని భక్తులు నమ్మకం .

### దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

ఓం శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి తెలిపారు. 22వ తేదీ



సోమవారం శ్రీ బాలాత్రిపురసుందరి దేవి అలంకారంలో శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి భక్తులకు దర్శనం, 23వ తేదీ మంగళవారం శ్రీ కాత్యాయని దేవి అలంకారం, 24వ తేదీ బుదవారం శ్రీ గాయత్రి దేవి అలంకారం, 25వ తేదీ గురువారం శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారం, 26వ తేదీ శుక్రవారం శ్రీ మహాలక్ష్మి అలంకారం, 27వ తేదీ శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరిదేవి అలంకారం, 28వ ఆదివారం శ్రీ దుర్గా దేవి అలంకారం, 29వ సోమవారం శ్రీ సరస్వతి దేవి అలంకారం. 30వ తేదీ మంగళవారం శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అలంకారం, అక్టోబర్ 1వ తేదీ బుదవారం శ్రీ చండి దేవి(వరాహి దేవి) అలంకారం, 2వ తేదీ గురువారం శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో ఓం శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. నిత్యం విశేష పూజలు అభిషేకాలు అర్చనలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య



గమనిక: భక్తాదులకు తెలియజేయడం ఏమనగా శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయం నందు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి అభిషేకం విశేష అలంకారములు మరియు అన్నదాన కార్యక్రమం జరుగును. ఉభయదారులుగా పాల్గొనదలచినవారు రూ. 10. 116 రూపాయలు చెల్లించిన ఒక రోజు మీ గోత్ర నామాలతో అమ్మవారికి అభిషేకం విశేష అలంకారములు పూజలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని ఉభయదారులుగా పాల్గొన దలచినవారు ముందుగా శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయంలో డబ్బు చెల్లించి రసీదు పొందవలెనని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి తెలిపారు. శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయంలో జరుగు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో అతిరధ మహారధులు ప్రముకులు పాల్గొననున్నారు. భక్తాదులు శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయంలో జరుగు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని జగన్మాతను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి జగన్మాత శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి అనుగ్రహం ఆశీస్సులు పొంది చల్లగా ఉండాలని కోరుతున్నట్లు టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ తుమ్మల గుంట ఓం శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయం వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి తెలిపారు.

# ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించక విద్యార్థులను వేధిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం- సిపిఎం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన 6400 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ ను చెల్లించక ఇబ్బంది పెడుతున్నది అని సిపిఎం తిరుపతి జిల్లా కమిటీ కార్యదర్శి వందవాసి నాగరాజు మండిపడ్డారు. గురువారం విలేకర్ల సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల ఫీజులు చెలించకపోతే కళాశాలలో టీసీలు, మార్క్ లిస్ట్ లు, ఇచ్చేది లేదని సర్టిఫికెట్లు ఇవ్వాలంటే ఫీజు చెల్లించాలని యాజమాన్యాలు ఇబ్బంది పెడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ దుర్మార్గపు చర్యలను తీవ్రంగా వ్యతిరేకి





స్తుమన్నారు. తల్లిదండ్రుల నుండి పేద విద్యార్థులు ఫీజులు తీసుకురాలేని పరిస్థితిలో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. రెండు రోజుల క్రితం శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీలో ఎంఏ పొలిటికల్ సైన్స్ విద్యార్థి వినోద్ కుమార్ ఆవేదనతో అర్ధ నగ్నంగా నిరసన తెలియజేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితికి కారణం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారులకు తీవ్రమైన హెచ్చరికలు చేయకుండా సర్టిఫికెట్లని ఇప్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ జిల్లా కలెక్టర్ వద్ద రాష్ట్ర రాజధానిలో ఆందోళన చేవట్టిందన్నారు. ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులను అరెస్టు చేయడం ప్రజాస్వామికంగా వ్యవహరించడం మీద ఉన్న శ్రద్ధ ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించడం మీద లేకపోవడం శోచనీయమన్నారు. విద్యార్థులు సర్టిఫికెట్ లేక ఉన్నత చదువులకు వెళ్లలేక ఉద్యోగాల్లో చేరలేక తల్లిదండ్రులను ఫీజులకు డబ్బులు అడగలేక మానసికంగా తీవ్రమైన ఒత్తిడికి ఆవేదనకు గురవుతున్నారన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల యొక్క బాధలను అర్థం చేసుకునే స్థితిలో లేకపోవడం అన్యాయమన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ బాధ్యతగా వ్యవహరించడం లేదమన్నారు. ఈ పరిస్థితిని వెంటనే సరిదిద్దకపోతే విద్యార్థుల ఆందోళనలకు రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాల్సి వస్తుందని సిపిఎం హెచ్చరిస్తున్నదన్నారు.

# గ్లోబల్ ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా మారనున్న ఆంధ్రప్రదేశ్

## - డి ఆర్ డి ఓ మాజీ చైర్మన్ డాక్టర్ జి సతీష్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
గ్లోబల్ ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా మారడానికి ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది అని డి ఆర్ డి ఓ మాజీ చైర్మన్ డాక్టర్ జి సతీష్ రెడ్డి తెలిపారు. సిఐఐ ఆంధ్రప్రదేశ్ గురువారం తిరుపతిలో 2వ ఎడిషన్ ఇన్నోవేషన్, ఆర్ అండ్ డి కాన్క్లేవ్‌ను నిర్వహించింది. సిఐఐ ఆంధ్రప్రదేశ్ మాజీ ఛైర్మన్, బెటర్ కాస్టింగ్స్ సి ఈ ఓ అయిన జే ఎస్ ఆర్ కె ప్రసాద్ తన ప్రారంభ వ్యాఖ్యలలో, ఆంధ్రప్రదేశ్ ఏ విధంగా ఏఐ ని పాలనా చట్రాలలోకి అనుసంధానించడంలో, తెలివైన వ్యవసాయం, ప్రజారోగ్యం, పౌర సేవలలో ఎలా ముందంజలో ఉందో వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని డి ఆర్ డి ఓ మాజీ ఛైర్మన్, ఏరోస్పేస్, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గౌరవ సలహాదారు డాక్టర్ సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా తన వర్చువల్ ప్రసంగంలో, భారతదేశాన్ని ప్రపంచంలోని తదుపరి ఆవిష్కరణ కేంద్రంగా మార్చాలని పరిశ్రమ కలలు కనాలన్నారు. పరిశోధన, ఆవిష్కరణలకు విషయాలను మార్చే శక్తి ఉందన్నారు. ప్రపంచానికి అధిక నాణ్యత, ఖర్చుతో కూడుకున్న అత్యాధునిక ఉత్పత్తులను అభివృద్ధి చేయాలన్నారు. మానవ వనరులలో రాష్ట్రం యొక్క వ్యూహాత్మక బలం దానిని దేశంలో ఆవిష్కరణ, పరిశోధన రంగంలో నాయకుడిగా సహజ నాయకుడిగా మారుస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ విభాగం కార్యదర్శి భాస్కర్ కాటంనేని, ఐ ఏ ఎస్, ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ అభివృద్ధి సందర్భంలో ప్రభుత్వ విధానాల గురించి వర్చువల్ గా మాట్లాడారు. వ్యవస్థాపకతను పెంపొందించడం, 20,000 స్టార్టప్‌లను సృష్టించడం మరియు రాబోయే ఐదు సంవత్సరాలలో లక్ష ఉద్యోగాలను సృష్టించడం లక్ష్యంగా ప్రభుత్వం 2024–2029కి ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ పాలసీ (4.0)ను ప్రారంభించిందని ఆయన అన్నారు. ఏఐ, గ్రామీణ ఆవిష్కరణ, సముద్ర షిప్పింగ్, బయోటెక్ మరియు వైద్య పరికరాలపై దృష్టి సారించిన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి దృష్టి సారించిన రాజమండ్రి, విజయవాడ, వైజాగ్, తిరుపతి మరియు అనంతపురంలోని ఐదు ప్రాంతీయ కేంద్రాల మద్దతుతో అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్







హబ్ స్థాపనపై ఆయన మాట్లాడారు. ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ ఈ సమావేశానికి సందర్భాన్ని నిర్దేశించారు. సిఐఐ సదరన్ రీజియన్ మాజీ ఛైర్మన్ మరియు కావిన్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సి ఎం డి సి కే రంగనాథన్ తన ప్రత్యేక ప్రసంగంలో ఇన్నోవేషన్ మరియు ఆర్ అండ్ డి లో పెట్టుబడి పెట్టడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పేటెంట్ల నుండి ఉత్పత్తుల వరకు ఏఐ పోషించే కీలక పాత్ర గురించి ఆయన మాట్లాడారు, ఎందుకంటే ఇది చర్చలు మరియు పరస్పర చర్యలను స్పష్టం చేస్తుంది, కొత్త ఆలోచనలు మరియు ఆలోచనలను నిర్మిస్తుంది మరియు నవీకరించబడిన సమాచారాన్ని అందిస్తుంది. తక్షణ కనెక్షన్‌లను స్థాపించడంలో చార్ట్ జిపిటి వంటి సమాచార సాధనాల పాత్ర గురించి ఆయన మాట్లాడారు. స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ నాగ భరత్ తన ప్రసంగంలో ప్రభుత్వ సంస్కరణలు ప్రైవేట్ సంస్థలకు అవకాశం కల్పించడంలో, అంతరిక్ష అన్వేషణను మరింత అందుబాటులోకి తీసుకురావడంలో పరివర్తన ప్రభావాన్ని హైలైట్ చేశారు, ఇది భారతదేశ అంతరిక్ష రంగంలో వాణిజ్య ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని సాధ్యం చేసింది. ముఖ్యంగా టెలికాం, తయారీ పరిశ్రమలలో ఆవిష్కరణ, వ్యూహాన్ని పునర్నిర్వచించడానికి ఏజెంటిక్ ఏఐ ని ఉపయోగిస్తున్నట్లు ఏఐ నిపుణుడు సునీల్ డేవిడ్ అన్నారు. కస్టమర్ అనుభవం మరియు కార్యాచరణ ఖర్చులను నిర్వహించడం ప్రధాన సవాళ్లు. లభ్యత, సామర్థ్య ప్రణాళికను మెరుగుపరచడానికి ఉత్పత్తి ప్రణాళిక ఏజెంట్లను ఉపయోగించడం ద్వారా ఏజెంటిక్ ఏఐ వీటిని అధిగమించడంలో ఎలా సహాయపడుతుందో ఆయన మాట్లాడారు. డి రామకృష్ణ, గత చైర్మన్, సిఐఐ ఆంధ్రప్రదేశ్, మేనేజింగ్ డైరెక్టర్, ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, పుష్పిత్ గార్గ్, తక్షణ మాజీ చైర్మన్, సిఐఐ తిరుపతి – పుష్పిత్ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ ఐ హ్యూమనైజ్ వ్యవస్థాపకుడు, సి ఏ ఓ జగదీష్ మిత్రా, విప్రో లిమిటెడ్ ఏ ఐ గ్లోబల్ డెలివరీ హెడ్ రఘువీరన్ సౌమ్యనారాయణన్, క్యాప్‌జెమిని ఇన్వెంట్ సీనియర్ డైరెక్టర్ – ఇంటెలిజెంట్ ఇండస్ట్రీస్ మురళీ చంద్రహాసన్, సదర్లాండ్ గ్లోబల్ సర్వీసెస్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఇన్నోవేషన్ సీనియర్ డైరెక్టర్ మలార్ విలి కె, ఎల్ అండ్ టి టెక్నాలజీ సర్వీసెస్ సీనియర్ డైరెక్టర్ విజయ్ కర్ణ, ఏ డబ్లు ఎస్ ఇండియా పబ్లిక్ సెక్టార్ సీనియర్ పి ఏ ఎం వికాస్ నరహరి, సిఐఐ తిరుపతి, రావండ్స్ ప్లాస్టెక్ ఎల్ ఎల్ పి మాజీ ఛైర్మన్ డి దామోదర్ నాయుడు, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ సెంటర్ జి ఎం నంద కుమార్ టి డి కూడా ఈ సెషన్‌లో మాట్లాడారు.

# మహిళలు జీవనోపాదుల ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి - ఏ పీ ఎం రామ్మోహన్..!




ప్రజాభూమిప్రతినిధి - చంద్రగిరి

చంద్రగిరి నియో జకవర్గ పరిధిలోని పాకాల మండలంలో మండల వెలుగు సమైఖ్య ఏపిఎం రామ్మోహన్ ఆధ్వ ర్యంలో సిసిలు, సంఘ మిత్రులుతో కలిసి గురువారం మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమంలో భాగంగా వెలుగు కార్యాలయం నుండి పాకాల ఆర్టీసీ బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.పి.ఎం రామ్మోహన్ మాట్లాడుతూ మన డబ్బులు-మన లెక్కలు పై సంఘమిత్రులు అందరూ తమ గ్రామ సభ్యుల లోని సంఘ సభ్యులకు ప్రతి సంఘంలోని మహిళ సంఘ సభ్యురాలుగా సంఘం నిధులు ఏ ఏ రూపాయలలో, ఎంత మొత్తంలో రుణాలు పొందవచ్చునని తెలియజేయాలని పేర్కొన్నారు. ఎటువంటి జీవనోపాదులు ఏర్పాటు చేసుకోవాలని,వాటి ద్వారా కుటుంబ ఆర్థిక అభివృద్ధి చేసుకునే విధానాన్నితెలియజేశారు. పాకాల,ఉప్పరపల్లి లో గ్రామసభలు నిర్వహించారు. సంఘ సభ్యులు పొందే రుణాల ద్వారా,పశువులు కొనుగోలు విధానం పైన సెప్టెంబర్ 26వ తేదీ నుండి పశువులకు జీవిత బీమా మొదలగు కార్యక్రమాలకు గురించి గ్రామసభల ద్వారా తెలియజేయాలని వెటర్నరీ డాక్టర్ వినోద్ కుమార్ చెప్పారు.కార్యక్రమంలో సి.సిలు,సంఘమిత్రులు అరుణ,నందీశ్వరి,గుణవతి,కల్పన,వాణి తదితరులు పాల్గొన్నారు.

# రిసెప్షన్ విభాగంపై అదనపు ఈవో సమీక్ష





ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేది వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో రిసెప్షన్ విభాగంపై టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి గురువారం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి గదుల కేటాయింపునకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే వీఐపీలకు వసతి సౌకర్యంలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా రిసెప్షన్, ప్రోటోకాల్ విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. విశ్రాంతి గృహాలను పరిశీలించి ఏవైనా మరమ్మతులు ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ఆలయంలో విధులు నిర్వహించే ఉద్యోగులు క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. అంతకు పూర్వం ఆయన అన్న ప్రసాద విభాగ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను కూడా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో సీవీఎస్వో మురలీకృష్ణ, రిసెప్షన్ డిప్యూటీ ఈవో భాస్కర్, వీజీవో సురేంద్ర, ఓఎస్డీ సత్రా నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అరబిందో కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం

## - మీడియాను లోపలికి అనుమతించని కంపెనీ యాజమాన్యం




ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటరూరల్

అరబిందో ఫార్మా కంపెనీలో గురువారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది దాదాపుగా 3 ఫైర్ ఇంజన్లు వెళ్లి అదుపు చేసే స్థాయిలో అగ్ని ప్రమాదం జరిగిన మీడియాని అనుమతించకుండా అవమానించిన కంపెనీ యాజమాన్యం. నాయుడుపేట మండలం మేనకూరు సెజ్ లోని అరబిందో ఫార్మా కంపెనీలో గురువారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది.సమాచారం అందడంతో అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలికి వెళ్లి మంటలను అదుపు చేశారు. కంపెనీ యాజమాన్యం వివరాలు మేరకు కరెంటు షార్ట్ సర్క్యూట్ అయి కొద్దిపాటి మంటలు చలరేగి భారీ స్థాయిలో పొగలు అలుముకున్నాయని దాంతో చుట్టుపక్కల వారు కొద్దిపాటి కంగారుకు లోనయ్యారని వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు వచ్చేటప్పటికి మంటలు చాలావరకు అదుపులోకి వచ్చాయని తెలిపారు. మీడియాను లోపలికి అనుమతించేందుకు కంపెనీ యాజమాన్యం నిరాకరించారు. మీడియాను లోపలికి అనుమతించకపోవడంతో లోపల ఏం జరుగుతుందో అన్న పూర్తి వివరాలు తెలియక పలు అనుమానాలు దారితీస్తున్నాయి.

# దసరా మహోత్సవాలు కరపత్రం ఆవిష్కరణ



ప్రజాభూమిప్రతినిధి - రామచంద్రపురం

పూజ్యశ్రీ ప్రతాప్ స్వామిజీ దివ్య ఆశీస్సులతో, ఎకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు భక్తిశ్రద్ధలతో దసరా మహోత్సవాలు వైభవంగా 11 రోజులు నిర్వహిస్తామని ఫౌండేషన్ నిర్వాహకులు తెలియజేశారు. రామచంద్రపురం మండలం సూరవారి పల్లి గ్రామంలో వెలిసి ఉన్న సురభి గోసంరక్షణశాల అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు జరుగుతాయని దసరా ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఫౌండేషన్ నిర్వాహకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు అమ్మవారు ఒక్కొక్క అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారని ప్రతిరోజు రాత్రి 7:30 గంటల నుండి 9:30 గంటల వరకు భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, గోష్ఠి గానాలు మరియు భక్తి ప్రబోధక శ్రేణులు భక్తజనాలకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ విజయదశమి సందర్భంగా గురువారం ఉదయం 11:00 గంటలకు శ్రీ కలి కాలభైరవ విశిష్టమైన వైభవపూరిత కళ్యాణోత్సవం ఘనంగా జరుగుతుందన్నారు. పరిసర ప్రాంతాల గ్రామస్తులు భక్తులు నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, లీలకృష్ణ, హరి, జేజిరెడ్డి, మురగారెడ్డి పాల్గొన్నారు.

# గత ఏడాది కాలంలో అన్నప్రసాదం రుచి పట్ల భక్తులు అపారమైన ఆనందాన్ని వ్యక్తం చేశారు

## - మెరుగైన సేవలను అందించినందుకు భక్తుల నుండి అభిప్రాయం - టీటీడీ ఈఓ ఏకే సింఘాల్





ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

టిటిడి అన్నప్రసాదం కార్యకలాపాలకు ప్రపంచవ్యాప్తంగా భక్తుల నుండి దాని నాణ్యత మరియు రుచికి అద్భుతమైన స్పందన వస్తోందని, ఇది 2024-25లో ఇప్పటివరకు అన్నదానం కోసం వస్తున్న నిధులపై అద్భుతమైన పెరుగుదలను ప్రభావితం చేసిందని టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ఎంటీవీఏసీని ఈఓ పరిశీలించారు. తనిఖీలో భాగంగా ఆయన భక్తులతో సంభాషించి దర్శన సమయాలు, టోకెన్ వ్యవస్థ, క్యూ లైన్లలో సౌకర్యాలు, అన్నప్రసాదం రుచి, తిరుమలలోని అనేక ప్రదేశాలలో అన్నప్రసాదం వడ్డించడం వంటి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. వంటగది, స్టోర్ రూమ్, జీడిపప్పు పెట్టెల్లోని అన్ని రుచికరమైన పదార్థాల రుచిని కూడా ఆయన పరిశీలించారు మరియు సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. క్యాంటీన్ కార్మికులు, శ్రీవారి సేవకులతో కూడా ఆయన సంభాషించారు. తరువాత మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, అన్నదానం 1985 లో ప్రారంభించబడి 1994 లో అన్నప్రసాదం ట్రస్ట్ గా మారిందని అన్నారు. 2020 వరకు, టిటిడి స్వయం సమృద్ధి సాధించే వరకు అన్నప్రసాద కార్యకలాపాలను నిర్వహించడానికి కొంత గ్రాంట్ ఇచ్చేది. ప్రతి సంవత్సరం కార్పస్‌తో పాటు దాని ప్రయోజనాలతో పాటు విరాళాలు పెరుగుతున్నాయి. 2023-24లో కార్పస్ 1854 కోట్లు కాగా, 2024-25-2127 కోట్లు మరియు 2025లో ఆగస్టు 2263 వరకు ఉంది. వడ్డీలు కూడా 2024లో 221 కోట్ల నుండి 2025లో 270 కోట్లకు పెరిగాయి మరియు దాని 150 కోట్ల వార్షిక వ్యయాన్ని తగినంతగా తీర్చాయి. 1 కోటి విరాళాలు కూడా పెరిగాయి. 2023-24లో ఒక కోటి దాతలు 14 మంది ఉండగా, 24-25లో అది 25 మందికి చేరుకుంది మరియు ఈ సంవత్సరం గత ఐదు నెలల్లో 14 మంది సభ్యులు ట్రస్ట్‌కు ఒక కోటి కంటే ఎక్కువ విరాళం ఇచ్చారు. గత నాలుగు దశాబ్దాలుగా అన్నప్రసాదం ట్రస్ట్ భక్తులకు అందిస్తున్న సేవలపై చాలా విశ్వసనీయతతో భక్తులు ముందుకు వస్తున్నారు. మేము ఇప్పుడు వార్షిక బ్రహ్మోత్సవాలపై దృష్టి సారించాము. మరియు భక్తులు ఈ-మెయిల్స్, డయల్ యువర్ ఈఓ, వాట్సాప్, సర్వే, ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాన్ని పొందడం ద్వారా అవసరమైన చోట వ్యవస్థను మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, టీటీడీ బోర్డు మరియు ఉద్యోగుల మద్దతుతో ఇది జరుగుతుందని ఆయన అన్నారు. అన్నప్రసాదం డిప్యూటీ ఈఓ రాజేంద్ర కుమార్, స్పెషల్ క్యాటరింగ్ ఆఫీసర్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో లింగేశ్వరనగర్, గాజులమండ్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

## - వైద్యాధికారులు డాక్టర్ ఉదయశ్రీ, డాక్టర్ చక్రపాణి





ప్రజాభూమిప్రతినిధి - తిరుపతినగరం

మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న స్వస్థ్ నారీ సశక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం తిరుపతి రూరల్ మండలం దామినేడు పిహెచ్సీ పరిధిలోని లింగేశ్వర నగర్, రేణిగుంట మండలం, గాజుల మండ్యంలోని శ్రీ సాయి గణేష్ విద్యాలయంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారులు డాక్టర్ ఉదయశ్రీ, డాక్టర్ చక్రపాణి తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సు ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. సెప్టెంబర్ 22న మంగళం, తారకరామానగర్ పింక్ బస్ క్యాంప్ జరగనుంది అని వైద్య అధికారులు తెలిపారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ చైతన్య భాను, పంచాయతీ కార్యదర్శి గిరిధర్, సర్పంచ్ రమేష్, ఎంపిహెచ్ఈఓలు శ్రీనివాసులు, నాగరాజు, సూపర్ వైజర్లు కృష్ణప్రియ, కృష్ణప్రసాద్, అనురాధ, కామరాజు, ఎమ్ఎల్ హెచ్ పి హేమలత, ఏఎన్ఎం సుభాషిణి, పీహెచ్సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం





ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి

తిరుపతి శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం నిర్వహించారు. ఆ తరువాత ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఈ సందర్భంగా గర్భాలయం, ధ్వజస్తంభం, ఉప ఆలయాలు, ఆలయ పరిసరాలను శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ కె.పి.చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

**శ్రీ కామాక్షి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు**

శ్రీ కపిలేశ్వరాలయంలో శ్రీకామాక్షి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు 22 నుండి అక్టోబరు 2వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా శ్రీ కామాక్షి అమ్మవారు ఒక్కో రోజు ఒక్కో అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇందుకోసం ఆలయంలో విస్తృతంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలకు సెప్టెంబరు 22న సాయంత్రం 6 నుండి రాత్రి 8 పురాణ ప్రవచనం, లలితసహస్రనామ పారాయణం కార్యక్రమాలు నిర్వహిస్తారు. గంటల వరకు గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, నవ కలశ స్థాపన, వాస్తుపూజ నిర్వహిస్తారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 23న శ్రీ కామాక్షి దేవి, సెప్టెంబరు 24న శ్రీ ఆదిపరాశక్తి, సెప్టెంబరు 25న మావడి సేవ అలంకారం, సెప్టెంబరు 26న శ్రీ గాయత్రి అలంకారం, సెప్టెంబరు 27న బాల త్రిపుర సుందరి, సెప్టెంబరు 28న శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు, సెప్టెంబరు 29న శ్రీఅన్నపూర్ణాదేవి, సెప్టెంబరు 30న శ్రీ మహిషాసురమర్ధిని, అక్టోబరు 1న శ్రీ సరస్వతి దేవి, అక్టోబరు 2న శ్రీ శివపార్వతుల అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. అక్టోబరు 2న చివరిరోజు శ్రీ అభయహస్త ఆంజనేయస్వామివారి ఆలయ ప్రాంగణంలో సాయంత్రం 6 గంటలకు పార్వేట ఉత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భక్తి సంగీతం, దేవి భాగవతంపై పారాయణం కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# స్విమ్స్ - కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతినగరం

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ఆధ్వర్యంలో క్యాంపస్ సెలక్షన్ కార్యక్రమాన్ని గురువారం పద్మావతి ఆడిటోరియం నందు నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ స్విమ్స్ నందు ఎంతో మంది ఫిజియోథెరపి, నర్సింగ్ మరియు అలైడ్ హెల్త్ సైన్సు లో విద్యాభ్యాసం పూర్తి చేసి విదేశాలలో వివిధ హాస్పిటల్స్ నందు పని చేస్తున్నారని, ముఖ్యంగా ఫిజియోథెరపి నేర్చుకొని తద్వారా శిక్షణ పొంది మంచి ఉపాధి అవకాశాలు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ మ్యాక్సిమస్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్, బెంగుళూరు వారు స్విమ్స్ కాలేజ్ ఆఫ్ ధిజియోథెరపి విద్యార్థులను ఎంపిక చేయడం చాలా సంతోషదాయకమని. ఎంపిక అయిన వారు వారి వృత్తిపట్ల అంకితభావంతో పని చేయాలని కోరారు. బెంగుళూరు మ్యాక్సిమన్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ డాక్టర్ సద్దాం హుసేన్ మాట్లాడుతూ ఫిజియోథెరపీ శిక్షణ ఉద్యోగ కల్పనలో భాగంగా మ్యాక్సిమస్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఉద్యోగాల కోసం మొట్టమొదటిసారిగా తిరుపతి స్విమ్స్ నందు 55 మందిని ఎంపిక చేసి వారిలో 5 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ ఆర్.వి. కుమార్ చేతుల అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిధులు ఫిజియోథెరపీ శిక్షణ పట్టు సాధించి వృత్తి పరమైన నైపుణ్యాలను పెంచుకొని కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కాలక్రమానుసార వయస్సు జీవసంబంధమైన వయస్సుతో సంబంధం లేదు అనే అంశంపై షార్ట్ ఫిలిమ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపి విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలు- కమిషనర్ ఎన్.మౌర్య



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతినగరం

నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పరిరక్షణ కొరకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను గురువారం ఉదయం కమిషనర్ ప్రారంభించారు. కార్మికులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సూచించిన మూడు థీమ్ లతో కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నిత్యం చెత్త పూడ్చడం, కాలువలు శుభ్రం చేయడం వంటి పనులు చేస్తుంటారని, వారికి ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వైద్య శిబిరాల్లో బి. పి, షుగర్, క్యాన్సర్, దంత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఏమైనా ఎక్కువగా మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు పంపుతామని తెలిపారు. పది రోజుల పాటు నిర్వహించే ఈ వైద్య శిబిరాల్లో కార్మికులు అందరూ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అందరి ఆరోగ్య పరిస్థితులను రికార్డు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొని పరిసరాల పరిశుభ్రతతో పాటు పచ్చదనం పెంచేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ వైద్య శిబిరాల్లో డి.ఎం.అండ్ హెచ్.ఓ. బాలకృష్ణ నాయక్, డి.పి.ఎం.ఓ. శ్రీనివాస్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మధు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ పళ్లికొండేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజలు



ప్రజా భూమి ప్రతినిధి - నాగలాపురం

నాగలాపురం మండలంలోని సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా భాసిల్లుతున్న శ్రీ సర్వ మంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు ప్రదోష పూజలు జరుగుతాయని ఆలయ కార్య నిర్వాహణాధికారి లత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు ప్రదోష మండపంనందు నందీశ్వరునికి, వాల్మీకీశ్వర స్వామికి, మరకదాంబిక అమ్మవారికి ఏక కాలంలో విశేష అభిషేకాలు, అలంకరణలు, మహాహారతి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రదోష అభిషేకపూజలో పాల్గొనదలచిన వారు రూ.500 చెల్లించి రసీదు పొంది పాల్గొన వలసినదిగా కోరారు .

# నయనానందకరం.. స్నపన తిరుమంజనం..!



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతిరూరల్

తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం లోని కల్యాణ మండపంలో గురువారం ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నయనానందకరంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసునికి సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. రంగురంగుల పుష్పాలతో చేసిన మాలలు, పచ్చని పవిత్రాలు, పగడపు మాలలతో పాటు స్నపన తిరుమంజనంలో ఏలకలు, వట్టివేరు, ద్రాక్ష, తులసి దండలతో స్వామి అమ్మవార్లకు అలంకరించారు. ఆలయంలో జరిగే పవిత్రోత్సవాల్లో మూడవ రోజున జరిగిన స్ననపన తిరుమంజనం సేవలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీతో పాటు చెవిరెడ్డి సోదరుడు రఘునాథరెడ్డి, మంజుల దంపతలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా రాత్రి 7గంటల నుంచి స్వామి, అమ్మవార్లు తిరుచ్చివాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

## 19న మహిళలకు పోషకాహారం పై వర్క్ షాప్
### వి సి ఆచార్య పి. ప్రసన్నశ్రీ



ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఈ నెల 19వ తేదీన వర్క్ షాప్ ఆన్ న్యూట్రీషన్ (కిచెన్ కెమిస్ట్రీ) ఫర్ లేడీస్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని, మహిళలు అంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. బుధవారం యూనివర్సిటీ లో దీనికి సంబంధించిన వివరాలు వీసీ తెలియజేశారు. రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ స్థానిక డెక్కన్ విభాగం ఆధ్వర్యంలో యూనివర్సిటీ ప్లేస్మెంట్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ సహకారంతో కెమిస్ట్రీ విభాగంలో మహిళలకు పోషకాహారంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం సహజ ఆహారం పోషక విలువలపై అవగాహన, మహిళల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళల ఆరోగ్యకరమైన వంటకాలపై పోటీ నిర్వహిస్తున్నామని, మహిళలు తమ ఇంటి వద్ద ఆహార పదార్థాలు సిద్ధం చేసి తీసుకురావాలని చెప్పారు. కృత్రిమ రంగులు లేకుండా, రుచిగా సుచిగా, శాఖాహారం మాత్రమే తీసుకురావాలని, మిల్లెట్ ఆధారిత ఆహార పదార్థాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. చదువుతో సంబంధం లేకుండా మహిళలు ఎవరైనా హాజరై రూ.50 తో స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఈ పోటీలలో పాల్గొవచ్చునని, పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారని చెప్పారు. అలాగే చాక్లెట్ తయారీపై వర్క్ షాప్ లో పి వి లక్ష్మి ఉపన్యసిస్తారని, కన్వీనర్లు గా రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ చైర్మన్ ప్రొఫెసర్ వి పీసపాటి, ఆచార్య బి జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తారని తెలియజేశారు. మరిన్ని వివరాలకు o91 9347153270 ఈ నెంబర్ను సంప్రదించాలన్నారు.

## ఐతపూడిలో స్వస్థ్ నారీ సశక్త్ పరివారంతో అభియాన్

ప్రజాభూమి ,కాజులూరు.



గొల్లపాలెం పిహెచ్ సి పరిధిలోని అయితపూడి గ్రామ సచివాలయం నందు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరలు నిర్వహించారు ఈ శిబిరం ను గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి చంద్రరావు ప్రారంభించగా పిహెచ్ సి వైద్యాధికారణి డాక్టర్ సివిఎల్ శ్రేయ , ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్.సింధు భారతి లు వైద్య సేవలు అందించారు .ఈ శిభిరం లొ 152 మంది వైద్య సేవలు పొందారు .ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు పెనుమళ్ళ సొసైటీ అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరావు , చౌదాల వీరన్న ,పెద్దిరెడ్డి శ్రీనివాస్ , మొగులూరి శ్రీనుబాబు ,రాయపురెడ్డి రామకృష్ణ ,పెద్దిరెడ్డి గంగాధర్ ,ఆనాల శ్రీరామకృష్ణ,పెద్దిరెడ్డి గంగరాజు, మొగులూరి రామకృష్ణ, పెద్దిరెడ్డి వీరభద్రం, రాయుడు సూరిబాబు, పంచాయతీ కార్యదర్శి ఎస్ మోహన్ ,సచివాలయం సిబంది అంగన్వాడీ సిబ్బంది ఉపాధ్యాయులు సూపెర్వైసరలు సూర్యారావు ,సామ్యూల్ , హెల్త్ అసిస్టెంట్ లు ,పారామెడికల్ సిబ్బంది ,104 సిబ్బంది ,ఎ ఎన్ ఎఎమ్ ,ఆసాలు తదితరులు పాల్గున్నారు ఈ వైద్య శిబిరం లలో ఎన్ సిడి స్క్రీనింగ్ , కేన్సర్ స్క్రీనింగ్ ,ఎంసి హెచ్ సేవలు ఇమ్యూనిజషన్అనేమియా స్క్రీనింగ్ మరియు మెన్స్టువల్ హైగ్రీయన్స్రక్తదానం అవగాహనా కార్యక్రమాలు నిర్వహిచారు.

## కందులపాలెంలో రెండవరోజు సేవా పక్వాడ్




ప్రజాభూమి రామచంద్రపురం.

ప్రధాని మోదీ పుట్టినరోజు పురస్కరించుకొని సేవా పక్వాడ కార్యక్రమాలలో భాగంగా రెండోరోజు రామచంద్రపురం మండలం కందులపాలెం గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, మండల బిజెపి సేవా పక్వాడ కన్వీనర్ హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకటరావు, మండల బిజెపి ఓ.బి.సి మోర్చా అధ్యక్షుడు ఇంధన సత్యనారాయణ తదితర బిజెపి నాయకుల ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కందులపాలెం పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు వైట్ల శ్రీనివాసరావు (రాజబాబు) తదితర కూటమి నాయకులచే సామాన్యులకు అందుబాటులో ఉండేల జి.ఎస్.టి తగ్గించిన సందర్భంగా ప్రధాని మోదీ, దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు కృత్తతలు తెలియజేస్తూ వారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. గురువారం కందులుపాలెంలో జరిగిన "స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్" ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి, ఆ గ్రామంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట డివిజన్ అధికారులను కలిసిన రవిచంద్ర

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

ఆత్రేయపురం – కొత్తపేట డివిజన్ విజిలెన్స్ & మోనిటరింగ్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన పాలింగి రవిచంద్ర, మొదటిసారి డివిజనల్ స్థాయి అధికారులు ఆర్డీఓ శ్రీకర్, డిఎస్పీ సుంకర మురళీకృష్ణ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీకర్ మాట్లాడుతూ కమిటీ సభ్యునిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపి, డివిజన్ పరిధిలో అమలయ్యే సంక్షేమ పథకాలు అమలు చేసే తీరును నిరంతరం పర్యవేక్షించాలని, ఏదైనా లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అదే విధంగా డిఎస్పీ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉండే న్యాయ పరమైన కేసులు విషయంలో బాధితులకు న్యాయం అందుతుందో లేదో, ఏవైనా సమస్యలు ఉన్నా, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్ట పరిహారం అందుతుందో లేదో పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులను పుష్పగుచ్చాలు, దుస్సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు కోణాల అంబేద్కర్, పొనుగుపాటి విద్యాసాగర్, కాకి రవికుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.




## గత ప్రభుత్వంలో మీరెందుకు రోడ్డు ఎక్కలేదు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యమే ఈరోడ్డుకి ఈపరిస్థితి

**ఉనికిని కాపాడుకోవడానికే ఆందోళనలు.**
**మంత్రి సుభాష్ ని విమర్శించే అర్హత మీకు లేదు.**
**కాజులూరు మండలం జనసేన యువత అధ్యక్షులు: కూనపరెడ్డి.**





ప్రజాభూమి,కాజులూరు.

గత ప్రభుత్వం హయాంలో ప్రారంభించిన కుయ్యేరు-గొల్లపాలెం రోడ్డు ఈ దుస్థితి రావడానికి ప్రధానంగా వైసిపి ప్రభుత్వం ప్రజాప్రతినిధులే నని అలాంటి వైసిపి నాయకులు తమ ఉనికిని కాపాడు కోవడానికి వంటా వార్పు అని కార్యక్రమం చేపట్టి జేఏసీ చేసింది అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ పేర్కొన్నారు.ఈమేరకు గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మీరు పదవుల్లో ఉండి కూడా రోడ్డుని ఎక్కడ కక్కడే తవ్వేసి గోతులు పెట్టి వదిలేస్తే మీరేం చేశారని ధ్వజమెత్తారు. ఆనాడు మీరు ఎందుకు నిల తీయలేదు అప్పుడు రోడ్డు వేయాలని మీకు అధికారం ఉన్నప్పుడు అనిపించలేదా ?

గత ప్రభుత్వం పని చేయలేదు కనుకే ప్రజలు మా కూటమి ప్రభుత్వానికి ఓట్లేసి భారీ మెజార్టీతో నెగ్గించడం జరిగింది. వాళ్ల నమ్మకాన్ని మేము వమ్ము చేయకుండా త్వరలోనే రోడ్డు పూర్తి చేసి నిలబెట్టుకుంటాము. ఇప్పటికే కాజులూరు మండలానికి సంబంధించిన లింకు గ్రామాలైనటువంటి కొన్ని గ్రామాలకి ఎప్పటినుంచో సంవత్సరాలు తరబడి గత పాలకులు పట్టించుకోని రోడ్లను కూడా ఈరోజు తారు రోడ్లుగా కూటమి ప్రభుత్వం వేయడం జరుగుతుందని మీకు తెలియదా ? అవి మీ కంటికి కనిపించడం లేదా ? మంత్రి వాసంశెట్టి సుభాష్ నికూటమి ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి మీకు లేదు ఏది ఏమైనా గత ప్రభుత్వంలో పాలకులు చేసిన తప్పిదాలే ఈ రోడ్డుకి ఈ పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. ఇప్పటికే స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర వాసంశెట్టి సుభాష్ ఈ రోడ్డు విషయంలో ఒక కమిట్మెంట్తో పనిచేస్తున్నారని అందులో భాగంగానే మంత్రి సుభాష్ ఆ రోజు అయితపూడిలో డేట్ తో సహా చెప్పడం జరిగిందని దాన్నే మీరు పదే పదే లేవనెత్తడం కరెక్టా? భారీ ప్రాజెక్టుతో కూడిన ఈ రోడ్డు పనులు మరొకరికి మార్చడానికి వీలుండదని మీకు తెలుసా? పాత కాంట్రాక్టరే చేయాలన్న నిబంధనలో ఉన్న కారణంగానే ఈ పనులు ఏ విధంగా చేయించి పూర్తి చేయాలో అన్న ఆలోచన సంకల్పంతో మంత్రి సుభాష్ పట్టదలాలతోనే ఉన్నారని శివకృష్ణ పేర్కొన్నారు.అది మీలాంటి వ్యక్తులకు తెలియక పోవడం విడ్డూరమని సమస్యను సామరస్యంగా పరిష్కరించు కోకపోగా మీ ఉనికిని కాపాడుకోవడానికి ఇలాంటి పనులు చేస్తున్నారని నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు . గత ప్రభుత్వంలో రోడ్డు పనులు ప్రారంభించి సుమారు మూడు సంవత్సరాలు కాలయాపన చేసి ఇలా రోడ్డు ఎక్కడం ఎంతవరకు కరెక్ట్ అని మీవిజ్ఞతకే వదిలేస్తున్నాని , ఆరోజే మీరు ఇలాంటి కార్యక్రమం చేసినట్లయితే ఎప్పుడో ఈ రోడ్డు పూర్తయ్యేది అలా చేయకుండా ఈరోజు ఇలా చేయడం ఎంతవరకు సబబు అని శివకృష్ణ ప్రశ్నించారు. ఆరోజు కచ్చితంగా మంచి నిర్ణయంతోరోడ్డు పనులు చేయించి ఉంటే ఇలాంటి పరిస్థితి నేడు కాజులూరు ప్రజలకు వచ్చి ఉండేది కాదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు..ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతైనా ఉంది కానీ మా కూటమి ప్రభుత్వం చెప్పింది చెప్పంది కూడా చేయటానికి ఈ రోజు సిద్ధంగా ఉందని కల్లబొల్లి మాటలు అయితే చెప్పి ప్రజలను మాత్రం ఎట్టి పరిస్థితుల్లోని మోసం చేయడం తెలియని మా జనసేన అధినేత , రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయసాధనలో ఒక కమిట్మెంట్తో మేము ముందుకు వెళ్తున్నామని మరొక్కసారి చెప్పడానికి మేము గర్వపడుతున్నామని శివకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో కాజులూరు ఎంపిటిసి సభ్యులు షేక్ బాబ్జి షాహెబ్,గరగ కొండలరావు,వాసిరెడ్డి శ్రీను,పంపన కోదండపాణి, గుంటముక్కల మహేంద్ర కుమార్,కోటిపల్లి లక్ష్మణ్వాసిరెడ్డి గంగరాజు,పడాల కామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలంకలో నిర్బంధం మత్స్యకారుల కుటుంబాలకు భరోసా
### బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ.



ప్రజాభూమి, రామచంద్రపురం.

శ్రీలంకలో నిర్బంధంలో ఉన్న మత్స్యకార కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు భరోసా ఇవ్వడంతో పాటు నిత్యవసర సరుకులను అందజేసి ధైర్యం చెప్పిన టిడిపి నాయకులు చింతపల్లి అర్జున్, తోపాటు పలువురు కూటమి చెందిన నేతలు రామచంద్రపురం నియోజకవర్గం కే .గంగవరం మండలం మసకపల్లిలో జరిగింది. ఈ మేరకు గురువారం శ్రీలంకలో నిర్బంధంలో ఉన్న కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులలో రెండు కుటుంబాలు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయాన్ని సంప్రదించి, తమ కుటుంబ సభ్యుల క్షేమం గురించి ఆందోళన వ్యక్తం చేశాయి.ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీ సతీష్ బాబు ఢిల్లీ లో ఉన్న సంబంధిత అధికారులతో మాట్లాడి వారి తాజా క్షేమ సమాచారం కుటుంబ సభ్యులకి తెలియజేశారు. సెప్టెంబర్ 12వ తేదీన జాఫ్నా కాయ్ట్స్ కోర్టు, ఈ నలుగురు మత్స్యకారులను వారి పడవతో సహా విడుదల చేయాలని, భారత దేశ సముద్ర జలాల సరిహద్దు వరకు విడిచిపెట్టేలా శ్రీలంక నౌకదళానికి ఆదేశాలు జారీ చేస్తూ ఈనెల 26వ తేదీ లోపు అమలు జరిగేలా చూడాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియను శ్రీలంక రక్షణ మంత్రిత్వశాఖ ద్వారా పర్యవేక్షణ చేస్తూ, మత్స్యకారులు వీలైనంత త్వరగా సురక్షితంగా తిరిగి రావడానికి ఆయన చర్యలు చేపట్టి నట్లు టిడిపి నేత అర్జున్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారంజరిగిన విషయాలను మసకపల్లి గ్రామస్తులు కే. నూకరాజు, సావిత్రి నగర్ కు చెందిన చింతా నాగేశ్వరావు కుటుంబాలకు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయ సిబ్బంది తెలియజేసి, నిత్యవసర వస్తువులను అందజేసి వారికీ మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్ట మొదట అరెస్ట్ చేసినప్పుడు ధైర్యం చెప్పింది అదేవిధంగా నేడు సహాయం చేసి సమాచారాన్ని అందజేసింది రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు సిబ్బందే అని ఈసందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు చింతపల్లి అర్జున్, పి ఎ గౌరీ శంకర్, సలాది రమేష్, గెద్దం శ్రీనివాస్ రావు, రవ్వా భూషణం, సంగాడి లోవరాజు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చేదువాడాలో రెండవరోజు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్

ప్రజాభూమి ,కాజులూరు.



భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపుమేరకు, సేవా పక్షోత్సవాలు కార్యక్రమం ప్రారంభోత్సవం 2వ రోజు నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని కాజులూరు మండలం చేదువాడలోస్వస్థ్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి దుగ్గుదూరు పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్లు వై సుప్రియ,జి. స్వాతి ,చిన్న పిల్లల వైద్య నిపుణులు విహెచ్. సౌమ్య, సి హెచ్ ఓ బి. సూర్య కుమారి, హెచ్ ఎస్ డి సుబ్బారావు పిహెచ్ సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలకు క్యాన్సర్ స్కానింగ్, మధుమేహం, రక్తపోటు, స్త్రీలకు సంబంధించిన వివిధ రకాలైన పరీక్షలు నిర్వహించారు. చిన్నపిల్లల వైద్యనిపుణులు పాఠశాల విద్యార్థులకు మరియు గ్రామంలోని వివిధ రకాల అనారోగ్య సమస్యలు కలవారిని పరీక్షించి తగిన సలహాలు సూచించారు మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాజులూరు మండల పరిషత్ అధికారి జి. రాంబాబు పాల్గొని కార్యక్రమం యొక్క వివరాలను తెలియజేశారు బిజెపి మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ వైద్యాధికారులతో మాట్లాడి ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందనే సద్భావంతో నరేంద్ర మోడీ కార్యక్రమం బుధవారం ప్రారంభించి, మీ ఆరోగ్యం కోసం కార్యక్రమం ఏర్పాటు చేశామని అందరూ సహకరించి పరీక్షలు చేయించుకోవాలని, మహిళ దగ్గర మాట తీసుకున్నారని, కావున కాజులూరు మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లోనూ మహిళలందరికీ తెలిసేలా వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంజా దేవి సూరిబాబు , సేవా పక్వాడ్ మండల కన్వీనర్ పోలిశెట్టి శ్రీనివాస్, కో కన్వీనర్ జక్క శ్రీనివాస్ ,మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ, నిమ్మన రాజేష్, దేవు పట్టాభి, తలాటం అమ్మాజీ, కూటమి నాయకులు రెడ్డి శేషారావు, గుబ్బల నాగేంద్ర, పెంకె నరేంద్ర కుమార్, ఇందుర్తి శ్రీనివాసు, పాలిక సుబ్రహ్మణ్యం, వాసంశెట్టి చిన్నబాబు, గంజా మోహన్, పులగల హరీష్ తదితర నాయకులు పాల్గొన్నారు

## పదోన్నతులు కోసం కలెక్టర్ కు వినతి పత్రం

ప్రజాభూమి,కాజులూరు.




గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు అధ్యక్షతన ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా గ్రేడ్1 , గ్రేడ్2 గ్రామ రెవెన్యూ అధికారులకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ జిల్లా కలెక్టర్ ఎస్ షాన్మోహన్ , డి ఆర్ ఒ జె .వెంకటేశ్వరరావు ని,ఏఓ ఎస్ రామ్మోహన్ రావు ని కలిసి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఖాళీగా ఉన్న సీనియర్ అసిస్టెంట్ పోస్టులను గ్రేడ్-1 గ్రామ రెవెన్యూ అధికారులతో భర్తీ చేయాలని మరియు గ్రేడ్ 2 విఆర్ఓ లకు గ్రేడ్1 పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు ఇచ్చి వెంటనే పదోన్నతులకు సంబంధించిన ఫైల్ పెట్టాలని ఆదేశించడం జరిగినదని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రరాజు , రాష్ట్ర సహాయక కార్యదర్శి అనిశెట్టి రామకృష్ణ , రాష్ట్ర ఉపాధ్యక్షులు వాడ్రేవు పద్మ ,కాకినాడ డివిజన్ అధ్యక్షులు మెడిశెట్టి కిషోర్ , కోనసీమ జిల్లా అధ్యక్షులు సాధనాల యల్లేశ్వరరావు , కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి మల్లేష్ , తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసు, రాష్ట్ర కమిటీ సభ్యులు అప్పలనాయుడు , తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు ఎం డి.రాజా , ఉమ్మడి జిల్లాలో ని అన్ని డివిజన్, మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు తోపాటు ఉమ్మడి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయానికి క్యాష్ కౌంటింగ్ మిషన్ విరాళం




ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

ఆత్రేయపురం – కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ లక్ష్మీ పోలవరం శాఖ తరపున క్యాష్ కౌంటింగ్ మిషన్ ను విరాళంగా అందించారు. ఈ మేరకు క్యాష్ కౌంటింగ్ మిషన్ ను గురువారం ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావుకు బ్యాంక్ అధికారులు అందజేశారు. కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ముదునూరి వెంకటరాజు, కాయల జగన్నాథం, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ జి శ్రీనివాసరావు, ప్లానింగ్ హెడ్ ఎమ్ కె ఎస్ శంకర్, లక్ష్మీ పోలవరం శాఖ మేనేజర్ డి రాజేష్, సిబ్బంది డి సూర్యగోపాల్, హేమలత పాల్గొన్నారు.

## సహాయ సంచాలకుడిగా రామచంద్రరావు బాధ్యతలు స్వీకరణ
### ఏలూరు జిల్లా పీఆర్వో ఆర్.వి.ఎస్. రామచంద్రరావుకు పదోన్నతి

ప్రజా భూమి రాజమహేంద్రవరం ప్రతినిధి



ఏలూరు జిల్లా పౌర సంబంధాల అధికారిగా పనిచేస్తున్న ఆర్.వి.ఎస్. రామచంద్రరావు పదోన్నతి పొంది రాజమహేంద్రవరం రాష్ట్ర సమాచార కేంద్రం సహాయ సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించిన ఎం.లక్ష్మణా చార్యులు నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి సహాయ సంచాలకులు లక్ష్మణాచార్యులు రామచంద్రరావు కి స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.లక్ష్మీ నారాయణ అభినందనలు తెలుపుతూ, సమన్వయంతో కలిసి పని చేద్దామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వర్మ, ఆనంద్ , సురేష్ పలువురు పాత్రికేయ మిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## శాంతి భద్రతలతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యం ఇద్దాం
### కలెక్టర్ కీర్తి చేకూరి,ఎస్పీ డి నరసింహ కిషోర్



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ను గురువారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయ ఛాంబర్లో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి. నరసింహ కిషోర్ మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణ, చట్టసవ్యస్థల సమర్థవంతమైన అమలు వంటి విభిన్న అంశాలపై ఇరువురు అధికారుల మధ్య విశదీకరణ జరిగింది. జిల్లా శాంతి భద్రతలు కాపాడటమే కాకుండా, పరిపాలనలో పారదర్శకత, శీఘ్ర స్పందన, ప్రజలతో నేరుగా మమేకమయ్యే విధానాలపై దృష్టి సారించేందుకు , జిల్లా అభివృద్ధి, ప్రాధాన్యత అంశాలపై పరస్పరం ఆలోచనలు పంచుకున్నారు.

## మర్యాద పూర్వకంగా నూతన కలెక్టర్ ని కలిసిన రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరేంటెన్డెంట్ ఎస్ రాహుల్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ని గురువారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయ ఛాంబర్లో రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ ఎస్ రాహుల్ మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI NO:APTEL/25/A1219 Phone No. Cell : 9502116677